Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక : 253 పేజీలు 8 వెల : 5 ఫిబ్రవరి 15 శనివారం 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్న విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

టారీఫ్

బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/-
ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/-
ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/-

బ్లాక్ & వైట్ పేజి
బ్యాక్ పేజి : 20,000/-
ఇన్నర్ పేజి : 20,000/-
ఫ్రంట్ పేజి : 30,000/-

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

## ఏపీఎండీసీలో పెద్దిరెడ్డి
# ఇష్టారాజ్యం



అమరావతి: గత ప్రభుత్వంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన కుమారుడైన రాజంపేటఎంపీ మిథున్‌రెడ్డి, కడప ఎంపీ అవినాష్‌రెడ్డి సిఫార్సు ఉంటే చాలు.. ఏపీ ఖనిజాభివృద్ధి సంస్థలో ఉద్యోగం వచ్చేసినట్లే. ఇంటర్మీడియట్ చదివినవారికీ అసిస్టెంట్ మేనేజర్ ఉద్యోగమిప్పించారంటే.. ఆ దందా ఏ స్థాయిలో సాగిందో అర్థం చేసుకోవచ్చు. పార్టీ కార్యకర్తలకు, సామాజిక మాధ్యమంలో ప్రచారం చేసేవారికి, పెద్దిరెడ్డి ఆఫీసులో పనిచేసేవారికి కూడా ఏపీఎండీసీయే కొలువుల కామధేనువుగా మారింది. వైకాపా ప్రభుత్వ హయాంలో ఏపీఎండీసీలో కాంట్రాక్ట్ విధానంలో 270 మంది, పొరుగుసేవల కింద 100 మందిని తీసుకున్నారు. మొత్తం 370 మందిలో కేవలం 13 మంది మాత్రమే నోటిఫికేషన్ ద్వారా కాంట్రాక్ట్ విధానంలో ఎంపికైనవారు కావడం గమనార్హం.

**పెద్దిరెడ్డి చెబితే ఉద్యోగమే..**

గత సర్కారులో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన కుమారుడు మిథున్‌రెడ్డి.. గనులశాఖను, ఏపీఎండీసీని శాసించారు. వీరు చెప్పినవారందరికీ ఏపీఎండీసీలో ఉద్యోగాలిచ్చారు.

రామచంద్రారెడ్డి సిఫార్సులతో ఏకంగా 95 మందికి, ఎంపీ మిథున్‌రెడ్డి సిఫార్సుతో 45 మంది, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి చెప్పారని 60 మందికి కొలువులిచ్చారు.

రైల్వేకోడూరు ఎమ్మెల్యేగా ఉన్న కొరముట్ల శ్రీనివాసులు సిఫార్సుతో 25 మందికి ఉద్యోగాలిచ్చారు.

గత సీఎం కార్యదర్శులు, ఓఎస్డీ, తదితరుల సిఫార్సులతో 25 మందిని తీసుకున్నారు.

అదానీ సంస్థ పీఆర్వోగా ఉంటూ, గత సీఎంవోలో తిష్ట వేసుకొని ఉండే పి.అంజిరెడ్డి సిఫార్సుతో ఇద్దరికి ఉద్యోగాలివ్వడం దీనికి పరాకాష్ఠ.

**విధులకు రాకున్నా జీతాలు**

మధ్యప్రదేశ్‌లోని సులియారీ బొగ్గు ప్రాజెక్ట్ మినహా గత ప్రభుత్వంలో ఏపీఎండీసీ కొత్తగా చేపట్టిన ప్రాజెక్టుల్లేవు. సులియారీలో ఉత్తరాదికి చెందినవారిని నియమించుకున్నారు. అయినా సరే ఇక్కడి ఏపీఎండీసీకి అవసరమంటూ ఏకంగా 370 మంది ఉద్యోగులను నియమించుకొని అయిదేళ్లూ పోషించారు.

వీరిలో 70 మంది వరకు చీమకుర్తి గ్రానైట్ ప్రాజెక్ట్‌లో, మిగిలిన 300 మంది ఏపీఎండీసీ ప్రధాన కార్యాలయంలో ఉన్నట్లు చూపారు.

చిత్తూరు జిల్లా వైకాపా అప్పటి యువజన విభాగం అధ్యక్షుడైన పి.హేమంత్‌కుమార్‌రెడ్డిని ఏపీఎండీసీ అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేస్తున్నట్లు చూపించి నెలకు రూ.70 వేలు జీతం ఇచ్చేవారు.

ఎన్నికల సమయంలో హేమంత్‌రెడ్డి నేరుగా వైకాపా అభ్యర్థులతో కలిసి ప్రచారం చేస్తుండటం, యారా ప్రశాంత్ సోషల్ మీడియా పోస్టులపై 'ఈనాడు'లో కథనం రావడంతో.. ఆ ఇద్దరినీ తప్పనిసరి పరిస్థితిలో తొలగించారు.

తిరుపతిలోని పెద్దిరెడ్డి, మిథున్‌రెడ్డిల కార్యాలయంలో పనిచేసే బీఆర్ తేజేష్‌రెడ్డిని ఏపీఎండీసీలో మేనేజర్ కేడర్ ఉద్యోగిగా చూపించి రూ.70 వేలు జీతమిచ్చేవారు.

నేతల సిఫార్సులతో తీసుకున్న ఉద్యోగులకు నెలకు దాదాపు రూ.కోటిన్నర చొప్పున ఏటా రూ.18 కోట్ల మేర ఏపీఎండీసీ నిధులు వృథా అయ్యాయి. అయిదేళ్లలో రూ.90 కోట్లు వీరికి ధారపోశారు.

సోషల్ మీడియాలో వైకాపా కోసం ప్రచారం చేస్తున్న యారా సాయిప్రశాంత్‌కి ఏపీఎండీసీలో అసిస్టెంట్ మేనేజర్‌గా ఉద్యోగం ఇచ్చారు. ఇంటర్ వరకే చదువుకున్న అతడికి రూ.70 వేలు జీతమివ్వడం దోపిడీ ఏ స్థాయిలో సాగిందో చెబుతోంది.

## రాజకీయ ముసుగులో
# నేరస్థుల రాక



అమరావతి: నేరస్థులు రాజకీయ ముసుగులో ఉంటే ప్రజాస్వామ్యానికి పెనుముప్పు అని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో గత ఐదేళ్లు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన వారు ఇప్పుడు కొత్త దారులు వెతుక్కుంటున్నారన్నారని జగన్‌ను, వైకాపాను ఉద్దేశించి అన్నారు. ఒక అబద్ధాన్ని పదే పదే చెప్పి నిజమని నమ్మించాలన్నది వారి తాపత్రయమని మండిపడ్డారు. స్వార్థ ప్రయోజనాల కోసం ఎంతటివారినైనా ముంచేందుకు వారు వెనుకాడరని స్పష్టం చేశారు. నా దళితులు.. నా దళితులు అంటూనే వారిని నట్టేట ముంచే రకాలని వెల్లడించారు. ఆటవిక రాజ్యంలోనే దాడులు, ఊచకోతలు, విధ్వంసాలు, హత్యలు జరుగుతాయని.. మనది ప్రజాస్వామ్యం, ఇక్కడంతా చట్టపరంగానే పరిపాలన సమర్థంగా నడుస్తుందని పేర్కొన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో అందుబాటులో ఉన్న నేతలతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికలు, కార్యకర్తల సంక్షేమంపై ప్రధానంగా చర్చించారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎవరికి మద్దతు ఇవ్వాలనే అంశంపై త్రిసభ్య కమిటీ ఏర్పాటుకు సమావేశంలో చంద్రబాబు నిర్ణయించారు. ఎంపీ భరత్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, ఏఎస్ రామకృష్ణలతో కమిటీ ఏర్పాటు చేయనున్నారు.

ఉమ్మడి ఉభయగోదావరి, కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను సీరియస్‌గా తీసుకుని పనిచేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు. భారీ మెజారిటీతో ఆలపాటి రాజా, పేరాబత్తుల రాజశేఖర్‌లను గెలిపించాలని తెలిపారు. ఈ భేటీలో నిమ్మల రామానాయుడు, పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ అశోక్ బాబు, చింతమనేని ప్రభాకర్, జవహర్ తదితరులు పాల్గొన్నారు.

**ఎంత ప్రమాదమో గత ఐదేళ్లలో చూశాం**

**పార్టీ నేతలతో చంద్రబాబు కీలక వ్యాఖ్యలు**

# వంశీ ఫోన్‌లో కీలక ఆధారాలు?



అమరావతి: తెదేపా కేంద్ర కార్యాలయంలో పనిచేసిన సత్యవర్ధన్‌ను అపహరించి దాడి చేసిన కేసులో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా వైకాపా నేత వల్లభనేని వంశీ ఫోన్‌పై పోలీసులు దృష్టి సారించారు. దీనిని స్వాధీనం చేసుకుంటే కేసుకు సంబంధించి కీలకమైన ఆధారాలు లభించే అవకాశం ఉందని భావిస్తున్నారు. హైదరాబాద్‌లో అరెస్టు చేసే సమయంలో ఆయన సెల్‌ఫోన్ దొరకలేదు. వ్యక్తిగత సహాయకుడి ఫోన్‌ను గురువారం స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. దీనిని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు. తాజాగా.. వంశీ సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకునేందుకు కోర్టు అనుమతి కోరుతూ విజయవాడలోని ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టులో పిటిషన్ వేశారు. ఫోన్ తమ చేతికి వస్తే గుట్టు వీడే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. న్యాయస్థానం నుంచి అనుమతి వచ్చిన తర్వాత హైదరాబాద్, విజయవాడలోని వంశీ ఇళ్లల్లో సోదాలు నిర్వహించే అవకాశం ఉంది. పోలీసుల దృష్టి నుంచి తప్పించుకునేందుకు వంశీ రెగ్యులర్ కాల్స్ కాకుండా వాట్సప్‌లో మాట్లాడుతుంటారని తెలిసింది. ఈ నేపథ్యంలో ఫోన్‌కు సంబంధించి ఐపీడీఆర్ వివరాలు రాబట్టే పనిలో పోలీసులు ఉన్నారు. ఆయన ఎవరెవరితో టచ్‌లో ఉన్నారన్నది తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. అనుకున్న సమయం కంటే ముందే తరలింపు...ఎత్తులు వేయడంలో ఆరితేరిన వల్లభనేని వంశీ.. పోలీసు అదుపులో ఉన్న సమయంలోనూ ఇలాగే వ్యవహరించినట్లు తెలిసింది. హైదరాబాద్‌లో అరెస్టు అనంతరం ఆయనను విజయవాడ తీసుకువచ్చిన తర్వాత వంశీ అల్పాహారం కానీ భోజనం కానీ చేయలేదని తెలిసింది.



# కులగణన పేరుతో కాంగ్రెస్ కుటిల రాజకీయాలు

**కెసిఆర్‌ను బహిష్కరించాలన్న వ్యాఖ్యలు దుర్మార్గం**

**రేవంత్ నిష్క్రమణకు సమయం దగ్గర పడిందన్న హరీష్**

హైదరాబాద్: కులగణన పేరుతో కాంగ్రెస్ నేతలు కుటిల రాజకీయాలు చేస్తున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కులగణన సర్వేలో పాల్గొనని వారిని సమాజం నుంచి బహిష్కరించాలని సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను హరీశ్‌రావు తిప్పి కొట్టారు. ఈమేరకు 'ఎక్స్' వేదికగా విమర్శలు సంధించారు. 'కేసీఆర్‌కు సమాజంలో జీవించే హక్కు లేదని రేవంత్ అంటున్నారు. తెలంగాణను ఆవిష్కరించిన కేసీఆర్‌ను బహిష్కరిస్తారా? సమాజంలో జీవించే హక్కు ఎవరికి లేదో ప్రజలను అడుగుదామా? కొడంగల్ లేదా కొండారెడ్డిపల్లిలో అడుగుదామా? రాహుల్ గాంధీ మీద కోపాన్ని కేసీఆర్ మీద చూపిస్తే ఎట్లా? తెలంగాణ గతిని మార్చిన కేసీఆర్ స్థానం ప్రజల గుండెల్లో పదిలం. రేవంత్ ఇలాగే మాట్లాడితే సమాజంలో ఉండటానికి అర్హుడు కాదు. మా బహిష్కరణ కాదు.. రేవంత్ నిష్క్రమణకు సమయం వస్తోంది.

# వేలకోట్లు ఎగవేస్తున్న వారి నుంచి రికవరీ చేశారా



**రైతులు రుణాలు చెల్లించకుంటే తలుపులు ఎత్తుకెల్తారా**


**నాబార్డ్ సమావేశంలో బ్యాంకుల తీరుపై మండిపడ్డ మంత్రి తుమ్మల**

హైదరాబాద్: తీసుకున్న రుణం చెల్లించలేదనే ఒకే ఒక్క కారణంగా సామాన్య రైతుల పట్ల బ్యాంకర్లు వ్యవహరిస్తున్న తీరు దారుణమని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కోడకండ మండలం రైతు ఇంటిగేటు తీసుకెళ్లిన బ్యాంకర్ల తీరును మంత్రి తీవ్రంగా తప్పు పట్టారు.

వేలకోట్లు ఎగవేసిన వారి నుంచి రికవరీ ఎలా చేస్తున్నారో చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. శుక్రవారం హైదారబాద్‌లో నాబార్డ్ స్టేట్ క్రెడిట్ సెమినార్ జరిగింది. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతోపాటు తుమ్మల నాగేశ్వరావు హాజరయ్యారు.

# ప్రధాని మోడీ అసలు బిసియే కాదు

**హైదరాబాద్:** ప్రధాని మోడీ బీసీ కాదని.. ఆయన లీగల్లీ కన్వర్టెడ్ బీసీ అని ప్రధాని మోడీపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మోడీ పుట్టుకతో బీసీ కాదని.. ఆయన సీఎం అయ్యాక మోడీ కులాన్ని బీసీలో కలిపారని వ్యాఖ్యలు చేశారు. మోడీ కులం గురించి ఆషామాషీగా చెప్పడం లేదని.. అన్ని తెలుసుకునే ఆయన కులం గురించి మాట్లాడుతున్నానని అన్నారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో నిర్వహించిన కులగణన, ఎస్సీ వర్గీకరణపై పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కుల గణన నివేదికను తప్పు అంటూ మోడీ, కేడీ బీసీలను మోసం చేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ఇకపోతే నేను ఆఖరి రెడ్డి సీఎంను అయినా.. ఫర్వాలేదు. మా నాయకుడు ఇచ్చిన మాట నిలబెట్టేందుకు క్రమక్షశిణ కలిగిన ముఖ్యమంత్రిగా బాధ్యత తీసుకున్నానని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇది నా నిబద్ధత. కులగణన.. నా కోసం, నా పదవి కోసం చేయలేదు. త్యాగానికి సిద్ధపడే.. కులాల లెక్కలు పక్కాగా తేల్చాం అని స్పష్టం చేశారు. మా నాయకుడి ఆదర్శం నిలబెట్టేందుకు నేను కార్యకర్తగా మిగిలేందుకు సిద్ధమని సీఎం రేవంత్‌రెడ్డి



ఉద్వేగంగా అన్నారు.కొందరు ఆరోపిస్తున్నట్టు కులగణన సర్వేలో ఎలాంటి పొరపాట్లు జరగలేదన్నారు. ఇప్పుడు కులగణన సర్వేను తప్పు పడితే బీసీలు శాశ్వతంగా నష్టపోతారు. దేశం మొత్తం కూడా కులగణన సర్వే జరగాలని పార్లమెంట్‌లో మోదీని రాహుల్‌గాంధీ నిలదీశారని గుర్తు చేశారు. ఈ సర్వే జరగకూడదని మోదీ, కేసీఆర్ కలిసి కుట్ర చేస్తున్నారు. నరేంద్రమోదీ పుట్టుకతో బీసీ కులస్థుడు కాదు. గుజరాత్ సీఎం అయ్యాక ఆయన కులాన్ని బీసీ జాబితాలో చేర్చుకున్నారు. సర్టిఫికెట్ ప్రకారం మాత్రమే మోదీ బీసీ వ్యక్తి.. ఆయన వ్యక్తిత్వం మాత్రం అగ్ర కులం. కులగణన జరిగితే చట్ట ప్రకారం రిజర్వేషన్లు సాధించుకోవచ్చు. అధికారిక లెక్కలు ఉంటే బీసీల రిజర్వేషన్లు పెంచాలని సుప్రీంకోర్టు కూడా చెప్పొచ్చున్నారు. కులగణన సర్వే రెండో విడత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఇంటి ముందు మేలుకొలుపు డప్పు కొట్టాలని బీసీ సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నా. సర్వేలో పాల్గొనకపోతే సామాజిక బహిష్కరణే శిక్ష‘ అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కుల గణనకు సంబంధించిన

వివరాలను

ఆయన వెల్లడించారు. కేంద్రం జన గణనతో పాటు కులగణన చెయ్యాలి. అప్పుడు కేంద్ర లెక్కలు, మా ప్రభుత్వ లెక్కలను సరిపోల్చి చూద్దామని సవాల్ విసిరారు. కులగణన సర్వేలో పాల్గొనని కేసీఆర్, కేటీఆర్, హరీష్‌లను బహిష్కరణ చెయ్యాలి.. బహిష్కరణ కోసం మీ సమక్షంలో తీర్మానం చేస్తున్నానని అన్నారు. ప్రభుత్వ సర్వే తప్పుల తడక అని బీఆర్ఎస్ చెప్పే ప్రయత్నం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మనం కుల గణన విజయవంతంగా నిర్వహించడంతో ప్రధాని మోడీపై ఒత్తిడి వస్తుందనే భయంతో మన సర్వేను తప్పుడు సర్వే అని బీజేపీ వాళ్లు అంటున్నారని ఫైర్ అయ్యారు. సర్వేలో ఎక్కడ తప్పు ఉందో చెప్పాలని బీఆర్ఎస్, బీజేపీ నాయకులను బీసీలు నిలదీయాలని సూచించారు. బీఆర్ఎస్, బీజేపీ నేతల మాటలు వింటే బీసీలకు తీరని నష్టం జరుగుతోందన్నారు.

## టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖర్‌కు అరుదైన గౌరవం

**ముంబై:** టాటా గ్రూప్ సంస్థల చైర్మన్ నటరాజన్ చంద్రశేఖర్‌కు అరుదైన గౌరవం దక్కింది. బ్రిటీష్ ప్రభుత్వం ఆయనకు ప్రతిష్టాత్మక నైట్‌హుడ్ పురస్కారాన్ని ప్రకటించింది.బ్రిటన్, భారత్ మధ్య వ్యాపార సంబంధాల కోసం ఆయన చేసిన కృషిని గుర్తించాలని బ్రిటీష్ ప్రభుత్వం నిర్ణయించుకుంది. ఆయనకు 'మోస్ట్ ఎక్సలెంట్ ఆర్డర్ ఆఫ్ ది బ్రిటిష్ ఎంపైర్‘ అవార్డును ప్రదానం చేయనుంది. ఈ మేరకు బ్రిటిష్ ప్రభుత్వం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రతిష్టాత్మక పురస్కారం లభించడాన్ని ఎంతో గౌరవంగా భావిస్తున్నట్టు చంద్రశేఖర్ పేర్కొన్నారు. టెక్నాలజీ, హాస్పిటాలిటీ, ఉక్కు, రసాయనాలు, ఆటోమోటివ్ రంగాల్లో యూకేతో పటిష్టమైన, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కొనసాగించడం టాటా గ్రూప్‌నకు గర్వకారణం. జాగ్వార్ ల్యాండ్ రోవర్, టెట్లీ లాంటి మా ఐకానిక్ బ్రిటీష్ బ్రాండ్లు మాకెంతో గర్వకారణమైనవి. యూకేలోని మా సంస్థల్లో 70, 000 మందికి పైగా ఉద్యోగులు ఉన్నార‘ని చంద్రశేఖరన్ ట్వీట్ చేశారు. లండన్‌లోని ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, వార్విక్ విశ్వవిద్యాలయం, స్వాన్సీ విశ్వవిద్యాలయంతో సహా బ్రిటన్‌లో ఉన్న గొప్ప సంస్థలతో తాము విద్యా భాగస్వామ్యాలను ఆస్వాదిస్తున్నామన్నారు. తనకు గౌరవనీయ అవార్డు ప్రకటించినందుకు బ్రిటిష్ ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. చంద్రశేఖరన్ అక్టోబర్2017, జనవరిలో టాటా గ్రూప్ చైర్మన్‌గా నియమితులయ్యారు.

## బిజెపిలో ఇమడలేక పోతున్నా

**హైదరాబాద్:** బిజెపిలో ఇమడలేక పోతున్నానని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీకి రాజీనామా చేసేందుకు రెడీగా ఉన్నట్లు కూడా ప్రకటించారు. పార్టీలో వేధింపులు తట్టుకోలేక పోతున్నానని, అవసరం లేదని క్లారిటీ ఇస్తే ప్రాథమిక సభ్యత్వాన్నీ వదులు కునేందుకు సిద్ధమని వ్యాఖ్యానించారు. గోల్కొండ,గోషామహల్ జిల్లా బీజేపీ అధ్యక్ష పదవిని తాను సూచించిన బీసీ నాయకుడికి కాకుండా ఎంఐఎం లీడర్ల వెంట తిరిగే వ్యక్తికి ఇచ్చారంటూ మండిపడ్డారు.

’2014లో భారతీయ జనతా పార్టీలో నేను చేరినప్పటి నుంచి వేధింపులు భరిస్తున్నా.. ఇక నా వల్ల కావడం లేదు.. పార్టీకి నా అవసరం లేదు.. వెళ్లిపో అని అంటే ఇప్పటికిప్పుడే వెళ్లిపోవడానికి సిద్ధం.. గోల్కొండ జిల్లా అధ్యక్ష పదవి ఎస్సీ లేదా బీసీకి ఇవ్వాలని నేను సూచించాను.. కానీ, ఎంఐఎంతో సంబంధాలు కొనసాగించే వ్యక్తిని నియమించారు. ఇదేంటని పార్టీకి చెందిన కీలక నేతకు ఫోన్ చేసి అడిగితే ఆ విషయం తనకు తెలియదని సమాధానం చెప్పారు.. ఆ జవాబుతో నా వెనుక జరుగుతున్న కుట్ర కోణం బయట పడింది. నేను ఇప్పటి వరకు బీఆర్ఎస్, ఎంఐఎం, కాంగ్రెస్‌లతోనే పోరాటం చేస్తూ వచ్చాను. కానీ, సొంత పార్టీలోనూ యుద్ధం చేయాల్సిన పరిస్థితి ఎదుర్కోవడం దురదృష్టకరం.. జిల్లా అధ్యక్ష పదవి అనేది పార్టీ ఎమ్మెల్యే, ఎంపీ సూచించిన వ్యక్తికి ఇవ్వడం ప్రతిచోటా జరుగుతుంది. కానీ, ఇక్కడ నా సూచన ఎందుకు పక్కన పెట్టాల్సి వచ్చింది. దీనిపై సంజాయిషీ ఇవ్వాలి. వెంటనే అధ్యక్షుడిని మార్చాలి. జీవితంలో నేను ధర్మ ప్రచారం, ధర్మ యుద్ధం నేర్చుకున్నా. ప్రస్తుతం పార్టీలో కొందరిలా బ్రోకరిజం నేను నేర్చుకోలేదు. వాళ్ల కారణంగా ఈ రోజు పార్టీ వెనుకబడింది. రాష్ట్రంలో ఎప్పుడో బీజేపీ ప్రభుత్వం రావాలి. కానీ ఇలాంటి రిటైరైన వ్యక్తులు ఉంటే బీజేపీ ఎప్పటికీ అధికారంలోకి రాదు’ అంటూ వ్యాఖ్యానించారు. రాజాసింగ్ కామెంట్స్ బీజేపీలో హాట్ టాపిక్ గా మారాయి. బీజేపీ ఇటీవలే 19 జిల్లాలకు అధ్యక్షులను ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా మరో నాలుగు జిల్లాలకు ప్రెసిడెంట్లను ప్రకటించింది. గోల్కొండ గోషామహల్ జిల్లా అధ్యక్షుడిగా ఉమా మహేంద్ర, సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలిగా సీ గోదావరి, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడిగా ఊటుకూరు అశోక్ గౌడ్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా వల్లభు వెంకటేశ్వర్లు పేర్లను కేటాయించింది. గోల్కొండ జిల్లా అధ్యక్షుడిగా ఉమామహేంద్రను నియమించడంపై రాజాసింగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే అధ్యక్షుడిని మార్చాలని డిమాండ్ చేస్తున్నారు.

## రైతులకు కేంద్రం శుభవార్త

న్యూఢిల్లీ: రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 19వ విడత పీఎం కిసాన్ నిధుల విడుదల తేదీని ఖరారు చేసింది. ఫిబ్రవరి 24వ తేదీన రైతుల ఖాతాల్లో పీఎం కిసాన్ నిధులు జమ చేస్తామని వెల్లడించింది. ఫిబ్రవరి 24వ తేదీన ప్రధాని మోడీ బీహార్‌లోని భాగల్పూర్‌లో పర్యటిస్తారని.. ఈ సందర్భంగా ప్రత్యక్ష నగదు బదిలీ పద్ధతిలో పీఎం కిసాన్ నిధులు విడుదల చేస్తారని కేంద్ర ప్రభుత్వ తెలిపింది. అలాగే.. బీహార్‌లోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రధాని మోడీ ప్రారంభిస్తారని చెప్పారు. అనంతరం భాగల్పూర్‌లో ఏర్పాటు చేసే సభలో పాల్గొని మోడీ ప్రసంగిస్తారు. పీఎం కిసాన్ నిధుల కోసం ఎదురు చూస్తోన్న రైతులకు ఇది ఒక శుభవార్త అనే చెప్పాలి. కాగా, దేశంలో చిన్న, సన్నకారు రైతులకు ఆర్థిక సహాయం చేయడం కోసం 2019లో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని ప్రారంభించింది. ఈ స్కీమ్ కింద అర్హులైన ప్రతి రైతుకు రూ.2 వేల చొప్పున మొత్తం మూడు విడతల్లో ఏడాదికి రూ.6 ఆర్థిక సహాయం అందజేస్తోంది. ప్రత్యక్ష నగదు బదిలీ పద్ధతిలో రైతులకు ఖాతాల్లో కేంద్రం నిధులు జమ చేస్తోంది. ఇందులో భాగంగానే.. 2024, అక్టోబర్ 5న 18వ విడత పీఎం కిసాన్ నిధులను రైతుల అకౌంట్లో జమ చేసిన విషయం తెలిసిందే. ఈ నెల 24న 19 విడత నిధులను రైతుల అకౌంట్లలో వేయనుంది.

## అప్పులు లేనిదే కదలలేని స్థితిలో ప్రభుత్వం

**సంగారెడ్డి:** తెలంగాణలో అప్పులతో ప్రభుత్వం నడుస్తోందని, అప్పులు లేనిదే కదలలేని స్థితికి చేరిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. మార్పు రావాలని కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే ఇచ్చిన 420 హామీలు అమలు చేయకుండా పూర్తిగా వైఫల్యం అయిందని విమర్శించారు. పదేళ్ళలో బీఆర్ఎస్ పై వ్యతిరేకత వస్తే కాంగ్రెస్ పార్టీపై పది నెలల్లోనే వ్యతిరేకత పెరిగిందన్నారు.

తెలంగాణ మొత్తం కల్వకుంట్ల కుటుంబం చుట్టూ తిరిగేలా పదేళ్లు పరిపాలన చేశారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని మండిపడ్డారు. 'రాష్ట్రంలో మార్పు రాలేదు... మారింది సీఎం, పార్టీ జెండా మాత్రమే.. పరిపాలన మాత్రం అలానే ఉందని అన్నారు. బీజేపీ మాత్రమే మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేస్తుందని తెలిపారు. బీజేపీ అభ్యర్థులు గెలిస్తే ప్రశ్నించే గొంతుకగా శాసనమండలిలో ఉంటారన్నారు. బీఆర్ఎస్ పార్టీ శాసనమండలిని నిర్వీర్యం చేసిందని వ్యాఖ్యలు చేశారు. అసలు శాసనమండలి ఉందా లేదా అన్న అనుమానం కలిగేటట్టు బీఆర్ఎస్ వ్యవహరించిందన్నారు. హైదరాబాద్‌లో నిరుద్యోగుల వద్దకు వచ్చి రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కేంద్రం పీఆర్సీ ప్రకటించినా రాష్టంలో మాత్రం ఇప్పటి వరకు ప్రకటించలేదన్నారు. రాబోయే రోజుల్లో కొత్త ఇంటర్నేషనల్ స్కూల్ మాట దేవుడేరుగు ఉన్న స్కూళ్లకు రంగులు వేయలేని పరిస్థితి తెలంగాణలో ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కాంగ్రెస్, బీఆర్ఎస్ దెబ్బతీశాయని దుయ్యబట్టారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, వరంగల్ మెగా టెక్స్ టైల్ పార్క్, కరీంనగర్ యూరియా ఫ్యాక్టరీ, ఎన్టీపీసీలో విద్యుత్ ఉత్పత్తి అంతా బీజేపీ హయాం

లోనే జరిగిందని తెలిపారు. రైతులకు సబ్సిడీతో ఎరువులు అందిస్తున్నది మోడీ ప్రభుత్వమని స్పష్టం చేశారు. ల్గ÷తులకు గిట్టుబాటు ధర కల్పించింది మోడీ అని అన్నారు. 2014లో మోడీ ప్రధాని కాక ముందు 3 వేల కోట్లతో ధాన్యం కొనుగోలు చేస్తే ఇప్పుడు 26 వేల కోట్లతో తెలంగాణ రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్నామన్నారు. 'కేంద్రం ఏం చేసింది అంటూ మాట్లాడుతున్నారు. కేసీఆర్, రేవంత్ కలిసి వస్తే రండి. పదేళ్ళలో మోడీ ప్రభుత్వం ఏం చేసిందో చూపిస్తాం. గ్రామ పంచాయితీలకు రాష్టం నుంచి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. హరీష్ రావు, కేటీఆర్ కేంద్రం ఇచ్చిన నిధులపై చర్చకు సిద్ధమా‘ అంటూ సవాల్ విసిరారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీకి ప్రధాని మోడీ వస్తే కేసీఆర్ ఫామ్ హౌస్‌లో పడుకున్నారని మండిపడ్డారు. రాబోవు అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుండు సున్నా మాత్రమే వస్తుందన్నారు. కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్‌లో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీ ఓటమి ఖాయమన్నారు. తెలంగాణలో అధికారంలో వచ్చేది డబుల్ ఇంజన్ సర్కార్ మాత్రమే అంటూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో పట్టభద్రుల ఎన్నికల నేపథ్యంలో స్థానిక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను మీడియాకి వివరించారు. ఉమ్మడి నాలుగు జిల్లాల్లో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీజేపీ అభ్యర్థిని గెలిపిస్తే కాంగ్రెస్ అరాచకాలను మండలిలో ప్రస్తావించి ఎండగడతాం అన్నారు. సమస్యల పరిష్కారం కోసం పాటు పడతారని అన్నారు. మీడియా సమావేశంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు గారు, ఓఆఅ అభ్యర్థులు చిన్నమైల్ అంజిరెడ్డి, మల్కా కొమురయ్య, జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, రాజేశ్వర్ రావు దేశ్ పాండే, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. తెలంగాణలో గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగనున్న విషయం తెలిసిందే. కాగా ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన కీలక ఘట్టం నిన్నటితో ముగిసింది. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం ముగిసింది. ఈ నెల 27న పోలింగ్ జరుగనన్నది. మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించనున్నారు. ఇక ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్, బీజీపీలు వ్యూహాలు రచిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.

## మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు ఊరట

హైదరాబాద్: సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ డీఎస్పీ ప్రణీత్ రావుకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది నాంపల్లి సెషన్స్ కోర్టు. లక్ష రూపాలతో పాటు రెండు పూచికత్తులు సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. అలాగే పోలీసుల విచారణకు సహకరించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. అలాగే ఈ కేసులో సాక్షులను ప్రభావితం చేయవద్దని ఆదేశించింది. ఈ కేసులో ఇప్పటికే ఏఎస్పీలు తిరుపతన్న, భుజంగరావు, టాస్క్‌ఫోర్స్ మాజీ డీజీపీ రాధాకిషన్ రావు బెయిల్‌పై విడుదలైన విషయం తెలిసిందే. ఈ కేసులో అరెస్ట్ అయిన ప్రణీత్ రావు దాదాపు 11 నెలల పాటు రిమాండ్ ఖైదీగా ఉన్నారు. బెయిల్ మంజూరు చేయాల్సిందిగా నాంపల్లి కోర్టును ఆశ్రయించారు ఏ2 నిందితుడు ప్రణీత్‌రావు. ఈ పిటిషన్‌పై పలు మార్లు విచారణ జరిపిన న్యాయస్థానం ఎట్టకేలకు ఆయనకు బెయిల్ మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈనెల 11న ప్రణీత్ రావు తరపున న్యాయవాది ఉమామహేశ్వరరావు 1వ అదనపు జిల్లా కోర్టులో వాదనలు పూర్తి చేశారు. అయితే ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాంబశివారెడ్డి గైర్హాజరు కావడంతో పీపీ వాదనల కోసం విచారణను ఈరోజుకు

వాయిదా వేస్తూ జడ్జీ రమాకాంత్ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే గత విచారణలో భాగంగా ఈ కేసులో అరెస్ట్ అయిన వారందరూ బెయిల్‌పై విడుదలయ్యారని.. ప్రణీత్ రావు ఒక్కరే జైలులో ఉన్నట్లు కోర్టుకు తెలిపారు. ఇదే కేసులో ఉన్న భుజంగరావు, మాజీ డీసీపీ ప్రభాకర్ రావుకు జగన్ 31న మధ్యంతర బెయిల్ మంజూరు చేసిందని చెప్పారు. అలాగే ఏఎస్పీ తిరుపతన్నకు కూడా సుప్రీంకోర్టు ధర్మాసనం బెయిల్ మంజూరు చేసిన విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు న్యాయవాది. కేసులో వాదనలు విన్న న్యాయమూర్తి.. ప్రణీత్ రావుకు షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేస్తూ తీర్పు ఇచ్చారు. దీంతో ఈరోజు సాయంత్రం లేదా రేపు ఉదయం ప్రణీత్ రావు బెయిల్‌పై జైలు నుంచి బయటకు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## మస్తాన్ సాయి విచారణలో విస్తుపోయే నిజాలు

హైదరాబాద్:జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న మస్తాన్ సాయిని నార్సింగి పోలీసులు రెండో రోజు శుక్రవారం విచారించారు. నగ్న వీడియోల కేసులో మస్తాన్ సాయిపై లావణ్య ఫిర్యాదు మేరకు పోలీసులు మస్తాన్ సాయిపై సైబర్ నేరం, లైంగిక దాడి, బ్లాక్ మెయిలింగ్ కేసులు పెట్టారు. నగ్న వీడియోలకు సంబంధించిన హార్డ్ డిస్క్‌ను లావణ్య నార్సింగి పోలీసులకు ఇచ్చింది. ఆ హార్డ్ డిస్క్‌లో 300లకు పైగా నగ్న వీడియోలు ఉన్నాయనీ లావణ్య పిర్యాదు చేసింది. ఈ క్రమంలో హార్డ్ డిస్క్, నగ్న వీడియోలపై మస్తాన్ సాయిని నార్సింగి పోలీసులు విచారించనున్నారు. మరో వైపు మస్తాన్ సాయి ఇంట్లో డ్రగ్స్ పార్టీలు జరిగిన నేపథ్యంలో ఆ డ్రగ్స్ ఎక్కడ నుండి వచ్చాయి.. ఎవరు సప్లై చేశారు.. తదితర అంశాలపై పోలీసులు ఫోకస్ పెట్టి దర్యాప్తు చేస్తున్నారు. కాగా శనివారంతో మస్తాన్ సాయి పోలీస్ కస్టడీ ముగియనుంది. కాగా మస్తాన్ సాయిని నార్సింగి పోలీసులు గురువారం కస్టడీకి తీసుకున్నారు. సైబర్ క్రైం, లైంగిక దాడి, బ్లాక్‌మెయిలింగ్ వంటి కేసులో మస్తాన్ సాయిని పోలీసులు ఈనెల 3న అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. పోలీసులు మస్తాన్ సాయికి చెందిన హార్డ్ డిస్క్‌ను ఓపెన్ చేసి, అందులో వివరాలు సేకరించనున్నారు. హార్డ్ డిస్క్‌లో ఏముంది. లావణ్య చెప్పినట్లు అశ్లీల రికార్డింగులు ఉన్నాయా.. మొత్తం ఎన్ని వీడియోలు ఉన్నాయి.. అన్న విషయంపై పోలీసులు ఆరా తీయనున్నారు. అయితే మస్తాన్ సాయి పోలీసులతో సానుకూలంగానే ఉన్నట్లు, అన్ని వివరాలను వెల్లడించేందుకు సంసిద్ధత వ్యక్తం చేసినట్లు సమాచారం. విచారణ అనం తరం నివేదికను కోర్టుకు సమర్పిస్తామని నార్సింగ్ పోలీసులు తెలిపారు. పోలీసులు మస్తాన్ సాయిని కస్టడీలోకి తీసుకున్న తర్వాత లావణ్య కోకాపేట్‌లోని తన నివాసంలో కొంత మంది మీడియా ప్రతినిధులతో మీడియా సమావేశం నిర్వహించారు. పోలీసుల విచారణలో చాలా విషయాలు వెలుగు చూస్తాయన్నారు. ఆ తర్వాత ఆయా విషయాలపై తాను కోర్టుకు వెళ్లి తేల్చుకుంటానని చెప్పారు. రాజ్ తరుణ్ కుటుంబానికి ఆమె ఈ సందర్భంగా క్షమాపణ తెలిపారు. తాను ఇంకోసారి. మీడియా ముందుకు రానని. ఏ విషయమైనా కోర్టులో తేల్చుకుంటానని చెప్పారు. సెప్టెంబర్‌లో డీఐతో ఓ కేసు విషయం మాట్లాడాలని.. అయితే, ఈ డీఐ అంశంలో తన అనుమతిలేకుండా చాలామంది వీడియోలు, వాయిస్ రికార్డులు ప్రచారం చేస్తున్నారని ఆమె అన్నారు.

## సీమాంతర ఉగ్రవాదంపై ఏకపక్ష నిర్ణయం

విరుద్ధం. పాక్ త్యాగాలను లెక్కలోకి తీసుకోకుండానే దీనిలో చేర్చారు. ఇలాంటివి భారత ప్రాయోజిత సీమాంతర ఉగ్రవాదాన్ని ఏమాత్రం కప్పిపెట్టలేవు. ‘ అని పాక్ ప్రతినిధి ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే సమయంలో రక్షణ పరంగా భారత్‌కు టెక్నాలజీ , ఆయుధాల సరఫరాపై కూడా ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు ప్రాంతీయ సమతుల్యతను దెబ్బతీస్తాయని పేర్కొన్నారు.న భారత్‌కు ఎఫ్ 35 విమానాలు సహా పలు ఆయుధాలు విక్రయించేందుకు ట్రంప్ ఆసక్తిని ప్రకటించిన సంగతి తెలిసిందే.

## కులగణన పేరుతో కాంగ్రెస్ కుటిల రాజకీయాలు

స్థానం ప్రజల గుండెల్లో పదిలం. రేవంత్ ఇలాగే మాట్లాడితే సమాజంలో ఉండటానికి అర్హుడు కాదు. మా బహిష్కరణ కాదు.. రేవంత్ నిష్క్రమణకు సమయం వస్తోంది. బహిష్కరించాల్సి వస్తే ప్రజలను మోసం చేసిన సీఎంను చేయాలి. ముఖ్యమంత్రిగా ఎవ్వరూ గుర్తించడం లేదని ఉనికి చాటుకోవడానికి కేసీఆర్‌పై ప్రేలాపనలా? కేసీఆర్‌ను తిడితే ఒక్క రోజు హెడ్ లైన్స్‌లో ఉంటావేమో.. కానీ తెలంగాణ చరిత్ర గతిని మార్చిన కేసీఆర్ స్థానమే ప్రజల హృదయాల్లో పదిలం‘ అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## వేలకోట్లు ఎగవేస్తున్న వారి నుంచి రికవరీ చేశారా



నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమం వేదికగా నాబార్డ్ స్టేట్ ఫోకస్ పేపర్‌ను మంత్రులు ఆవిష్కరించారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. సామాన్యుల పట్ల వ్యవహరిస్తున్న తీరు కారణంగా ప్రజల్లో ఆగ్రహం రాగలదన్నారు. ఇలాంటి చర్యలు సరికావని బ్యాంకర్లకు ఆయన చురకలంటించారు. రుణం తీర్చలేదని రైతు ఇంటి గేటును బ్యాంకర్లు తీసుకెళ్లినట్లు పేపర్లో చూశానని ఆయన పేర్కొన్నారు. అయితే మరి వేలకోట్లు రూపాయిలు బ్యాంకుల్లో అప్పుగా తీసుకొని.. ఆ రుణాన్ని చెల్లించని వారిని ఏం చేస్తున్నారని ప్రజలు తమను నిలదీస్తున్నారని తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. అలాంటి వారి వద్ద నుంచి నగదును ఎందుకు రికవరీ చేయలేక పోతున్నారని ఈ వేదిక మీద నుంచి బ్యాంకర్లను సూటిగా తుమ్మల ప్రశ్నించారు. బ్యాంకింగ్ రంగం.. వ్యవసాయంపై దృష్టి సారించాలని సూచించారు. అలాగే బ్యాంకులకు వచ్చే రైతులను గౌరవించాలని బ్యాంకర్లను ఆయన కోరారు.రైతలంటే అడుక్కునే వారు.. బ్యాంకులంటే ఇచ్చే వారు అనే భావనతో ఉండ వద్దని బ్యాంకర్లకు ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు. రైతులంటే ఈ వ్యవస్థను రక్షించేవారని మంత్రి తుమ్మల అభివర్ణించారు. అయినా రైతులకు బ్యాంకులు ఇచ్చిన లోన్ ఎంత.. అందులో వారు ఎగ్గొట్టింది ఎంత శాతమని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. బ్యాంకులు ఇచ్చిన వ్యవసాయేతర రుణం ఎంత వాళ్లు ఎగ్గొట్టింది ఎంత ఒక్కసారి పరిశీలన చేసుకోవాలని బ్యాంకర్లకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని వ్యవసాయ రంగ అభివృద్ధికి బ్యాంకం

# చేసిన తప్పులకు శిక్ష అనుభవిచాల్సిందే

**అమరావతి:** చట్టం తనపని తాను చేసుకుపోతుందంటూ వైసీపీ మాజీ ఎమ్మెల్యే వంశీ అరెస్ట్‌పై మంత్రి సవిత,హోంమంత్రి అనితలు స్పందించారు. ఎవరు చేసిన తప్పులకు వారు శిక్ష అనుభవించాల్సిందేనని అన్నారు. టీడీపీ పార్టీ ఆఫీసుపై దాడి చేయడం, కేసుపెట్టిన వారిని బెదిరించడం వంటి చర్యలు దారుణం అని మండిపడ్డారు. దేవాలయం లాంటి అసెంబ్లీలో నందమూరి తారక రామారావు కూతురు, అప్పటి మాజీ ముఖ్యమంత్రి భార్యను ఘోరంగా అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ట్రస్టు ద్వారా ఎంతో మందికి విద్యాదానం చేస్తూ, ఉపాధి చూపుతూ, వైద్యం అందిస్తున్న భవనమ్మను నానా మాటలు అన్నారని ఫైర్ అయ్యారు. ఎక్కడయినా కరవు వస్తే చాలు ముందుండి ఆదుకునే భవనమ్మను అసెంబ్లీ సాక్షిగా అసభ్యకరంగా మాట్లాడారని, రాజకీయ భవిష్యత్తు ఇచ్చారనే కనీస కృతజ్ఞత లేకుండా, అలాంటి వారి కుటుంభంలోని మహిళలను వంశీ ఎంతో అవమానించారని, టీవీ చూస్తుంటే వారి అరాచకాలు ఇప్పుడు ఒక్కోక్కటిగా బయటకు వస్తున్నాయని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని విషయాలు కూడా బయటపడతాయన్నారు. అసెంబ్లీలో నాటి సీఎం పైసాచిక ఆనందం పొందారని, మహిళలను అవమానించిన రాజ్యాలు కూలిపోయాయని.. దీనికి మన పురాణాలే సాక్ష్యం అని చెప్పుకొచ్చారు. చెల్లిని, తల్లిని ఎన్నికల్లో వాడుకొని వదిలేసాడు, బాబాయికి గొడ్డలి వేటు వేశారని కామెంట్స్ చేశారు. అమరావతి మహళలకు సైతం నాడు అన్యాయం చేశారన్నారు. వంశీ అరెస్ట్ విషయంలో కర్మ సిద్ధాంతం కనిపిస్తోందన్నారు హోం మంత్రి వంగలపూడి అనిత. వంశీ అరెస్ట్ అక్రమం అంటూ వైసీపీ నేతలు ఆందోళన చేస్తున్నారని, అయితే వంశీ అరెస్ట్ సక్రమమేని కామెంట్స్ చేశారు. అందుకు అన్ని ఆధారాలు ఉన్నాయని వివరించారు. అన్ని ఆధారాలు ఉన్నాకే కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్నట్లు తెలిపారు. కాగా, మంత్రి గుమ్మడి సంధ్యారాణి పీఎస్‌ఓ బ్యాగ్ మిస్ అవ్వడం దురదృష్టకరమని, నిర్లక్ష్యం వల్లనే బ్యాగ్ పోయిందని అన్నారు. అయినప్పటికీ ఈ అంశంపై ఎంక్వయిరీ

జరుగుతుందని స్పష్టం

చేశారు. బ్జడెట్‌కు సంబంధించి

కేటాయింపు లపై ఆర్థిక శాఖకు నివేదికను ఇచ్చామని, పోలీస్ శాఖలో వివిధ కేటాయింపు లపై ఆర్థిక మంత్రితో చర్చ జరిగిందని, ఇలాంటి మీటింగ్ లు గత ప్రభుత్వంలో ఎప్పుడూ జరగలేదని పేర్కొన్నారు.

Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018
ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

# సంపాదకీయం

## జనాభాకు తగ్గట్లుగా వస్తూత్పత్తి ఏదీ ?!

ద్రవ్యోల్బణం అరికట్టడానికి...దిగుమతులపై సుంకాలు తగ్గేలా చేయడానికి ముందుగా మన విదేశాంగ విధానం సమీక్షించుకోవాలి. దేశంలో వస్తూత్పత్తి పెరిగేలా చేఉకోవడంలో మనం చైనా నుంచి నేర్చుకోవాలి. వియత్నాం,క్యూబా, కొరియా లాంటి దేశాలు కూడా ప్రపంచంతో పోటీపడగలిగేలా వస్తూత్పత్తిలో ముందుకు సాగుతున్నాయి. ఇప్పటికీ మనం ఎలక్ట్రానిక్ గూడ్స్ విషయంలో ప్రపంచ దేశాలపైనే ఆధారపడి ఉన్నాం. గూగుల్ సిఇవో, మైక్రోసాఫ్ట్ సిఇవోలు మనవారే ఉన్నా..ఈ రంగంలో మనం అంతగా రాణించడం లేదు. దేశీయంగా మన ఉత్పత్తులను పెంచుకుని మనం సుంకాలు విధించే స్థితిలో ఉంటే..అవి ప్రపంచ దేశాలకు అవసరమైతే మన డిమాండ్ పెరుగుతుంది. మేకిన్ ఇండియా, ఓకల్ ఫర్ లోకల్ వంటి నినాదాలు క్షేత్రస్థాయికి వెళ్లడం లేదు. దేశంలో మానవనరులు విపరీతంగా ఉన్నాయి. జనాభా 140 కోట్లు దాటి చైనాను మించి పోయాం. చైనా లాగా వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో మనం ముందుకు పోవాలి. అందుకు అనుగుణంగా నిర్ణయాలు, ప్రోత్సాహకాలు అసవరం. మనదగ్గర పండే పంటలకు గిట్టుబాటు ధరలతో పాటు, ఎగుమతులు చేసుకునేలా సరళీకరణ విధానాలు రావాలి. అప్పుడే బియ్యం, మిర్చి, పత్తి వంటివి ఎగుమతి కాగలవు. అలా మన వస్తువులకు సుంకాలను మనమే విధించగలం. ఇప్పుడు అమెరికా సుంకాలపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మనకు అవసరమున్న వస్తువులనే దిగుమతి చేసుకుంటే సుంకాల బాధతో పాటు, విదేశీమారకం బాధ తప్పుతుంది. కానీ దేశంలో ఇన్నేళ్లయినా ఈ విషయంలో మనం స్పష్టతతో లేమా అన్న అనుమానం కలుగుతోంది. అందుకే విదేశాలు ముఖ్యంగా అమెరికా లాంటి దేశాలు తీసుకునే నిర్ణయాలతో మన ఆర్థిక వ్యవస్థ, మార్కెట్లు ఒడిదుడుకులకు గురవుతున్నాం. చైనాలో అలాంటి పరిస్థితి మాత్రం కానరావడం లేదు. అందుకే అమెరికా అధ్యక్షుడిగా గెలిచిన డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలతో మన దేశంలోని సామాన్యులందరిపై ప్రభావం పడుతున్నది. సుంకాలు పెంచుతామని హెచ్చరించారు. ఇటీవల ట్రంప్ తీసుకున్న పలు నిర్ణయాలతో డాలర్ క్రమంగాబలపడుతున్నది.అదే క్రమంలో మన రూపాయి మరింత బలహీన పడుతోంది. విదేశీ ఇన్వెస్టర్లు ఇండియా నుంచి వేల కోట్లను యూఎస్‌కు తరలించుకుపోతుండడంతో మన స్టాక్‌మార్కెట్లు కుదేలవుతున్నాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ క్రమంగా పతనమై.. మనం విదేశాల నుంచి దిగుమతి చేసుకునే వస్తువుల రేట్లు పెరుగు తున్నాయి. దీంతో విదేశీ మరకాల నిల్వలు క్రమంగా తగ్గిపోతున్నాయి. ముఖ్యంగా చమురు ధరలు పెరగడం వల్ల నిత్యావసరాల రేట్లు పైకి ఎగబాకుతున్నాయి. ఇలాంటి గందరగోళ పరిస్థితుల్లో ఇన్వెస్టర్లు గోల్డ్ వైపు చూస్తుండడంతో వాటి రేట్లు సైతం అనూహ్యంగా అందనంతగా పెరుగుతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే త్వరలోనే డాలర్‌తో రూపాయి మారకం విలువ రూ.100కు, గోల్డ్‌రేట్‌రూ.లక్షకు చేరుతుందని.. దీని వల్ల మనదేశంలోని సామాన్యులపై మరింత భారం తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే బంగారం ధరలు చుక్కలు చూపుతున్నాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ రోజురోజుకూ పతన మవుతున్నది. ఇటీవలి కాలంలో వేగంగా పడిపోతున్న రూపాయి మారకం విలువ ఫిబ్రవరి 5న 87.38 ఆల్ టైమ్ కనిష్టానికి చేరింది. గతేడాది నవంబర్6న అమెరికా ఎన్నికల్లో ట్రంప్‌విజయం సాధించడంతో డాలర్ బలపడ్తూ వస్తున్నది. ఇది రూపాయి విలువపై ప్రభావం చూపుతున్నది. నవంబర్ 5న డాలర్‌తో పోలిస్తే రూ.84.16 గా ఉన్న రూపాయి విలువ క్రమంగా తగ్గుతూ డిసెంబర్19న 85 మార్క్ చేరింది. ట్రంప్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు స్వీకరించాక దూకుడుగా తీసుకుంటున్న పలు నిర్ణయాలతో కేవలం నెలన్నర వ్యవధిలో డాలర్‌విలువ 2 రూపాయల మేర పెరిగింది. ఇటీవల ట్రంప్.. కెనడా, మెక్సికో దేశాల వస్తువులపై
25 శాతం, చైనా వస్తువులపై 10 శాతం దిగుమతి సుంకం విధించారు. దీంతో అంతర్జాతీయంగా సంక్షోభ పరిస్థితులు నెలకొని డాలర్ బలపడుతుండగా, డాలర్‌పైనే ఎక్కువగా ఆధారపడి ఉన్న ఆసియా కరెన్సీలు పతనం అవుతున్నట్లు నిపుణులు చెబుతున్నారు. మరీ ముఖ్యంగా అమెరికా ఆర్థిక వ్యవస్థ రాణిస్తుండడం, అక్కడ బాండ్లపై మంచి రిటర్న్స్ వస్తుండటంతో మన దగ్గర విదేశీ పెట్టుబడులు వెనక్కి వెళ్తున్నాయి. మన స్టాక్ మార్కెట్లో విదేశీ ఇన్వెస్టర్లు జనవరి నుంచి ఇప్పటివరకు రూ.68,441 కోట్లకు పైగా వెనక్కి పట్టుకు పోయారు. దీని వల్ల స్టాక్ మార్కెట్లు కుదేలవుతూ లక్షల కోట్ల మేర ఇన్వెస్టర్ల సంపద ఆవిరైపోతోంది. డాలర్లకు డిమాండ్ పెరిగి, రూపాయి బలహీనపడుతోంది. ఫలితంగా అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరలు దారుణంగా పెరిగిపోతున్నాయి. దీంతో దిగుమతులు ఖరీదవుతున్నాయి. మరోపక్క ద్రవ్యోల్బణం పెరగడంతో కార్పొరేట్ సంస్థల ఆదాయాలు, లాభాలు తగ్గుతున్నాయి. ఆర్థిక కార్యకలాపాలు మందగించి, ఉద్యోగాల్లో కోత, సరకుల సరఫరా తగ్గడం వంటి సవాళ్లు ఎదురవుతున్నాయి. అటు విదేశాల్లో చదువుతున్న విద్యార్థులకు ఫీజులు, ఖర్చుల మొత్తం పెరిగి తల్లిదండ్రులు తల పట్టుకుంటున్నారు. ద్రవ్యోల్బణం పెరగడం, ప్రజల కొనుగోలు శక్తి క్షీణించడంతో ముమ్మందు నిత్యావసరాల ధరలు మరింత పెరుగుతాయనే భయాందోళన వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో దేశీయంగా మానవవనులలను ఉపయోగించుకోవాలి. ఏదో ఒకపనిద్వారా ప్రపంచానికి అవసరమైన వస్తువుల ఉత్పత్తిపై దృష్టి సారించాలి. దీంతో నిరుద్యోగం నిర్మూలించడంతో పాటు, వస్తూత్పత్తి పెరిగి, అంతర్జాతీయ మార్కెట్‌లో నిలదొక్కుకోగలం.



## జేఈఈ మెయిన్స్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నందికొట్కూరు విద్యార్థి.

**ఏ అభినందించిన విజ్ఞాన్ కళాశాల ప్రిన్సిపల్ సిబ్బంది.**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఫిబ్రవరి 14**

: నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణానికి చెందిన విద్యార్థి ఈనెల 12వ తేదీన విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని శ్రీ విజ్ఞాన్ కళాశాల ప్రిన్సిపల్ ప్రసాద్ శుక్రవారం తెలిపారు. నందికొట్కూరు పట్టణానికి చెందిన విద్యార్థి సుద్దుల మోహన్ హాల్ టికెట్ నెంబర్ (25 0 31 079 84 0) 98.33% తో ఉత్తమ ఫలితాలు సాధించారు. జేఈఈమెయిన్స్ లో ప్రతిభ కనబరిచిన కళాశాలవిద్యార్థి తల్లిదండ్రులను, కళాశాల సిబ్బందిని ప్రిన్సిపల్ మురహరి ప్రసాద్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ గాంధీ నాయుడు ,డైరెక్టర్ పరమేష్ మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# కటికపేటలో రోడ్ల నిర్మాణం వెంటనే చేపట్టాలి.సిపిఎం

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు ఫిబ్రవరి 14 శుక్రవారం
మున్సిపాలిటీ పదో వార్డు నందు కటిక పేట, చంద్రయ్య కొట్టాల రోడ్లు వెంటనే నిర్మించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రోడ్డులో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి గోవిందు, సిపిఎం టౌన్ కమిటీ సభ్యులు సురేష్, చర్మకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఆంథోనీ మాట్లాడుతూ మున్సిపాలిటీ వారు వీధులలో రోడ్లు వేసే సందర్భంగా కనీసం తనిఖీ లేకుండా రోడ్లు నిర్మించడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందుల ఫాలో అవుతున్నారని విమర్శించారు. రోడ్ల నిర్మాణ సందర్భంగా మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు పనులు జరిగే చోట ఉండటం లేదని ఆరోపించారు. దీనివల్ల పనులలో నాణ్యత లోపించడమే కాకుండా ఎగుడుదిగుడు రోడ్లను నిర్మిస్తున్నారని ఆరోపించారు. పదో వార్డు నందు ఇటీవల నిర్మించిన రోడ్డు, డ్రైనేజీ దానికి అనుసంధానంగా డ్రైనేజీ నిర్మించకుండా గాలికి వదిలేసారని అన్నారు. కటిక పేటలో, చంద్రయ్య




కొట్టాలు రోడ్లు నిర్మించడానికి గతంలో గుంతలు తవ్వి వాటిని అలాగే వదిలి వేయడం వల్ల స్థానిక ప్రజలు ప్రమాదాలకు గురై ఆసుపత్రిపాలై అవుతున్న అధికారులు కాంట్రాక్టర్లు పట్టించుకోవడంలేదని తీవ్రంగా విమర్శించారు. రోడ్డు నిర్మించిన వెంటనే డ్రైనేజీ సౌకర్యం కూడా కల్పించాలని కోరారు. గతంలో ఎమ్మిగనూరు పట్నం నందు అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి కోటానుకోట్ల రూపాయలు ఖర్చుచేసిన వాటిని నేటికీ ఉపయోగించుకోకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు ఈ బడ్జెట్ లో నిధులు కేటాయింప చేసుకుని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సౌకర్యాన్ని ఎమ్మిగనూరు పట్టణ ప్రజలందరూ ఉపయోగించుకునేటట్టు చేయాలని కోరారు. మార్చి నుంచి మేలోగా రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని అధికారులను ప్రజాప్రతినిధులను డిమాండ్ చేశారు.మెయిన్ రోడ్లనే కాకుండా చివరి ప్రాంతాల్లో ఉన్నటువంటి స్లమ్ ఏరియా రోడ్లు, డ్రైనేజీ, త్రాగునీటి సౌకర్యాన్ని పూర్తి చేయడానికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ఎమ్మిగనూరు పట్టణంలో వీధుల్లోని రోడ్ల నిర్మాణంలో నిర్లక్ష్యం వహిస్తే ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమిస్తారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యకర్తలు సుభాన్ అబ్దుల్ భాష, బజారి, పరమేష్, ఈరన్న, లక్ష్మి, పులిరాజు, నాగరాజు మరియు స్థానిక మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

# దామోదర్ సంజీవయ్య జయంతిని జరుపుకోవడం ఎంతో గర్వంగా ఉంది

**నందికొట్కూరు లో సంజీవయ్య విగ్రహ ఏర్పాటుకు సహకరిస్తా**

**ఎమ్మెల్యే గిత్త జయసూర్య**

**నందికొట్కూరు ఫిబ్రవరి 14 ఉత్తేజిత ప్రతినిధి**

భారతదేశ రాజకీయ చరిత్రలో నీతి నిజాయితీగా పని చేసి నిస్వార్ధంగా ప్రజాసేవకే అంకితమైన వ్యక్తి దామోదరం సంజీవయ్య అని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో దామోదరం సంజీవయ్య 104 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే తో పాటు అధికారులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో తొలి దళిత ముఖ్యమంత్రిగా చరిత్ర సృష్టించారని, అఖిలభారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారని నీతి నిజాయితీగా పని చేసినందు వల్లే ఆయనకు గౌరవం దక్కిందన్నారు. దళిత బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి దామోదరం సంజీవయ్య రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేంద్ర మంత్రిగా ప్రజలకు విశేష సేవలు అందించారని పెద్దలను




గౌరవించాలి వారి సేవలను గుర్తుండిపోయే విధంగా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సంజీవయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. బీసీల అభ్యున్నతికి పాటుపడిన ఏకైక వ్యక్తి సంజీవయ్య అన్నారు. 2017-2018 లో నందికొట్కూరు పర్యటనకు వచ్చిన అప్పటి ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి రాజకీయంగా దామోదరం సంజీవయ్య ఆశీస్సులతోనే పైకి వచ్చామని ఓ సందర్భంగా ఆయన చెప్పారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. పేరు ప్రఖ్యాతలు సంపాదించి ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడుగా నిలిచారని అంతేకాక దామోదరం సంజీవయ్య విగ్రహ ఏర్పాటుకు
సహకరిస్తామని ఆయనే తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో సుబ్రహ్మణ్య శర్మ, మున్సిపల్ కమిషనర్ ఎస్ .బేబీ, ఎంఈఓ సుభాన్, వ్యవసాయ అధికారి షేక్షావలి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు టిడిపి నాయకులు మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి, కౌన్సిలర్లు గుంజుపల్లె భాస్కర్ ,రెడ్డి జాకీర్ హుస్సేన్, బిజినవేముల సర్పంచ్ రవి యాదవ్, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత బహుజన బాంధవుడు దామోదరం.,... తాళ్లపల్లి రవి.

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఫిబ్రవరి 14**

దళిత బహుజన బాంధవుడు దామోదరం సంజీవయ్య అని జాతీయ మాల సంఘాల ఉమ్మడి రాష్ట్రాల అధ్యక్షుడు తాళ్లపల్లి రవి అన్నారు . భారతదేశంలోనే మొట్టమొదటి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 104 వ జయంతి ని నందికొట్కూరు పట్టణంలో మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సభ ప్రారంభానికి ముందు నందికొట్కూరు పట్టణంలోని మిడుతూరు రోడ్డు సర్కిల్ లో గల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జేఏసీ నాయకులు ఘన నివాళు లు అర్పించారు. అనంతరం అక్కడ పట్టణంలోని సీఎస్ఐ చర్చ్ మీదుగా పారడైజ్ ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో జాతీయ మాల సంఘాల ఉమ్మడి రాష్ట్రాల అధ్యక్షుడు అధ్యక్షులు తాళ్లపల్లి రవి మాట్లాడుతూ భారతదేశానికి దిశా నిర్దేశం చేస్తూ భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లేకపోతే దళితుల పరిస్థితి నేటికీ అధ్వానంగా ఉండేది ఆ మహానుభావుడు రాజ్యాంగంలో దళితుల అభ్యున్నతికి చేసిన చట్టాల వలన నేడు రాజ్యాంగ పదవులతో పాటు విద్య ఉద్యోగాలలో దళితులు రాణిస్తున్నారని ఆయన అన్నారు. అయితే నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశం మొత్తాన్ని కాషాయీ కరణ చేసేందుకు భారత రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి తూట్లు పొడిస్తే దళితులు ఏకమై గద్దె దించుతారన్నారు. నందికొట్కూర్ సీనియర్ దళిత నాయకులు రిటైర్డ్ అసిస్టెంట్ వ్యవసాయ అధికారి





**విలువలకు ప్రతిరూపం సంజీవయ్య.... చెరుకూరి అశోక రత్నం.**

**పదవులు సంజీవయ్యను వెతుక్కుంటూ వచ్చాయి... ఏనాడు పదవులకై ప్రాకులాడిన వ్యక్తి కాదు. ... డాక్టర్ రాజు.**

**దామోదరం సంజీవయ్య నిజాయితీకి మారుపేరు.... తహసిల్దార్.**

**104వ జయంతి సభలో వక్తల ప్రసంగం.**

చెరుకూరి అశోక రత్నం మాట్లాడుతూ కర్నూలు జిల్లా పెద్దపాడు గ్రామానికి చెందిన సుంకులమ్మ , మునయ్య దంపతులకు ఐదవ సంతానమైన దామోదరం సంజీవయ్య విద్యాభ్యాసం కర్నూల్ నగరంలోని ప్రాథమిక విద్య మున్సిపల్ హైస్కూల్లో జరిగిందన్నారు. ప్రతిరోజు పెద్దపాడు నుండి కర్నూలుకు కాలినడకన 9 కిలోమీటర్లు నడిచి సంజీవయ్య చదువుకునే వారని తెలిపారు. అనంతరం విద్య అనంతపురం తదితర ప్రాంతాలలో జరిగింది. డిగ్రీ పూర్తి చేసిన వెంటనే దామోదరం సంజీవయ్య సివిల్ సప్లై కార్పొరేషన్ లో చిరుద్యోగిగా చేరడం అనంతరంమద్రాస్ రాష్ట్రంలో లా పట్టా పొందిన ఆయన తిరిగి సివిల్ సప్లై లోని ఇన్స్పెక్టర్ స్థాయి ఉద్యోగంలో చేరాడు. సంజీవయ్య లో ఉన్న చురుకుదనాన్ని గమనించిన కాంగ్రెస్ పార్టీ 1952వ సంవత్సరంలో కర్నూలు అసెంబ్లీ స్థానం నుండి ఎమ్మెల్యేగా టికెట్ ఇచ్చి గెలిపించిందన్నారు. రెండు పర్యాయాలు రాష్ట్రమంత్రిగారెండు పర్యాయాలు ,కేంద్ర మంత్రిగా రెండు పర్యాయాలు పదవులు అందుకున్న దామోదరం సంజీవయ్య ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం
జరిగిందన్నారు. రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా భూసంస్కరణలో అమలుచేసి ఆరు లక్షల ఎకరాల భూములను పేదలకు పంచారన్నారు. మొట్టమొదటిసారిగా వృద్ధుల పెన్షన్ పథకం ప్రవేశపెట్టి ఘనత దామోదరందేనన్నారు. కార్మికులకు బోనస్ సౌకర్యం కల్పించి బోనస్ సంజీవయ్యగా పేరు గాంచారని ఆయన అన్నారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా ఏఐసిసి అధ్యక్షునిగా దళితుడు రెండు పర్యాయాలు పనిచేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. మాల మహానాడు సీనియర్ నాయకులు డాక్టర్ రాజు మాట్లాడుతూ నీతికి ఆలయంగా నిజాయితీకి మారుపేరు దామోదరం సంజీవయ్య అన్నారు. దామోదరం సంజీవయ్య పదవుల కోసం ఎన్నడు ప్రాకులాడలేదని ఆయన తెలిపారు. దామోదరం సంజీవయ్య చేసిన సేవలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు
గుండెలలో నిలిచిపోయాయని నందికొట్కూర్ తహసిల్దార్ శ్రీనివాసులు అన్నారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు పట్టణ రూరల్ సిఐలు ప్రవీణ్ కుమార్, సుబ్రహ్మణ్యం ,ఎక్సైజ్ మరియు ప్రోహిబిషన్ సీఐ రామాంజనేయ నాయక్, తెలంగాణ మాల జేఏ సీ నాయకులు
మునెమ్మ, లను నిర్వాహకులు దుశ్శాలువులతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జేఏసీ నాయకులు ష కిల్ అహ్మద్, సౌదీ చాంద్, సలాం ఖాన్ ,ఎనుముల రాజకుమార్ ,పాములపాడు అబ్రహం, వేల్పుల జ్యోతి, మాధవరం వనజమ్మ ,డాక్టర్ వనజ, కౌన్సిలర్ లాలూ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



ఉత్తేజిత దినపత్రిక

# శ్రీ దామోదరం సంజీవయ్య గారి 104 వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి సత్యవేడు శాసన సభ్యులు కోనేటి ఆదిమూలంతో కలసి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్





**బడుగు బలహీన వర్గాల వారి అభ్యున్నతికి పాటు పడిన ఆదర్శప్రాయుడు శ్రీ దామోదరం సంజీవయ్య: జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్**

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య సేవలు చిరస్మరణీయం:ఎంఎల్ఏ కోనేటి ఆదిమూలం**

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, ఫిబ్రవరి 14**

బడుగు బలహీన వర్గాల వారి అభ్యున్నతికి పాటు పడిన ఆదర్శప్రాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య అని, వారి సేవలు చిరస్మరణీయం అని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ మరియు సత్యవేడు ఎంఎల్ఏ కోనేటి ఆదిమూలం సంయుక్తంగా పేర్కొన్నారు.శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర పండుగగా అధికారికంగా నిర్వహించిన ఆం.ప్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య గారి 104వ జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి సత్యవేడు శాసన సభ్యులుతో కలసి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ పూలమాలలు వేసి ఘనంగా పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతిని ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఆ మేరకు సాంఘిక సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రప్రధమ దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జాతికి చేసిన సేవలను కొనియాడారు. యాభై సంవత్సరాల లోపు ఉన్నపుడే పలు కీలక ఉన్నత పదవులు అలంకరించారు అని అన్నారు. ఆయన కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు దేశంలో కార్మికశాఖ, విద్యాశాఖలో పలు సంస్కరణలు చేసి, రూపొదించిన చట్టాలు వివిధ వర్గాలకు ఎనలేని మేలు చేశాయని చెప్పారు. చిన్న వయసులోనే పేద ప్రజల జీవితాలపై అవగాహన కలిగి వారి ఉన్నతికి కృషి చేశారని తెలిపారు. నిరుపేద దళిత కుటుంబంలో పుట్టిన సంజీవయ్య తన అసమాన ప్రతిభతో ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగారని చెప్పారు. అయినప్పటికీ నీతికి, నిజాయితీకి, నిరాడంబర జీవితానికి మారుపేరుగా మారి ఆదర్శప్రాయులుగా నిలిచారని పేర్కొన్నారు. రాజకీయ రంగంలోనే కాకుండా, సామాజిక సంస్కరణలు, సాంస్కృతిక రచన రంగంలో మంచి ప్రతిభ పాటవాలు కలిగినవారని తెలిపారు. సంక్షేమం మరియు అభివృద్ధి సమ పాళ్లలో అమలు కావాలని ఆ కాలంలోనే ఆయన నమ్మేవారని, అందుకే వారు చేపట్టిన మంత్రిత్వ శాఖలలో పరిశ్రమలు, కార్మిక రంగ అభివృద్ధికి కృషి చేశారు అని కొనియాడారు. మంచి విజన్ కలిగిన గొప్ప నాయకుడు ఆదర్శనీయుడు అని పేర్కొన్నారు.సత్యవేడు శాసనసభ్యులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించి అంచలంచెలుగా ఎదిగిన మహా నాయకుడు అత్యున్నత వ్యక్తిత్వం, ఉన్నత విలువలు కలిగిన నాయకుడు దామోదరం సంజీవయ్య అని అందరికి ఆదర్శప్రాయులని కొనియాడారు. జెసి శుభం బన్సల్ మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య గారు చిరస్మరణీయులు మరియు ఆదర్శనీయులు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రవి మనోహరాచారి, సాంఘిక సంక్షేమ మరియు సాధికార అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి, డివిఎంసి సభ్యులు, సమాచార పౌర సంబంధాల అధికారి బాల కొండయ్య, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మార్చి 6 నుండి 9వ తేదీ వరకు ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వారి ఆలయంలో మహా సంప్రోక్షణ మరియు కుంభాభిషేకం

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, ఫిబ్రవరి 14.**



ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో మార్చి 6 నుండి 9వ తేదీ వరకు మహా సంప్రోక్షణ మరియు కుంభాభిషేకం నిర్వహించనున్నారు. ఇందుకోసం ఆలయంలో మార్చి 5వ తేదీ సాయంత్రం 5.30 గంటలకు విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, వాస్తు హోమం, అంకురార్పణం జరుగనుంది.మార్చి 6వ తేదీ ఉదయం 7.30 గంటలకు భగవత్పుణ్యాహము, అగ్ని మధనము, యాగశాలలో వైధిక కార్యక్రమాలు, మహా కుంభ, ఉపకుంభ, చక్రబ్జ మండల, పరివారకుంభారాధనలు, ప్రధాన మూర్తి హోమములు, శ్రీ మద్రామాయణ హవన ప్రారంభం, మన్యోహన శాంతి హోమం, పూర్ణాహుతి అర్చన నిర్వహిస్తారు. సాయంత్రం 5.30 గంటలకు చతుస్థానార్చనము, సహస్ర కలశాదివాసం, వేదాది పారాయణం, మూర్తి హోమం, పరివార హోమములు, పూర్ణాహుతి శాత్తుమొర జరగనుంది. మార్చి 7వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటలకు సహస్ర కలశావాహన, రామ తారక హోమం, శ్రీమద్రామాయణ హోమం, పవమాన పంచసూక్త హోమములు, విమాన గోపురం ఛాయా స్నపనము, పరివార హోమములు, పూర్ణాహుతి నిర్వహించనున్నారు. సాయంత్రం 5.30 గంటలకు సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం, చతు:స్థానార్చనము, మూర్తి హోమం జరుగనుంది.మార్చి 8న శనివారం ఉదయం 6 గంటలకు చతు:స్థానార్చనము, శ్రీమద్రామాయణ యజ్ఞం, మూర్తి హోమం, సహస్రకలశాది దేవత హోమం, సహస్ర కలశాభిషేకం, పూర్ణాహుతి జరుగునుంది. సాయంత్రం 6 గంటలకు కళాపకర్షణ, శయ్యాదివాసం, ప్రధాన మూర్తి హోమం, తత్వన్యాస హోమములు, వేదాది పారాయణం, అష్టబంధన సమర్పణ, శాంతి హోమం, పూర్ణాహుతి, మహా శాంతి అభిషేకం నిర్వహించనున్నారు. మార్చి 9 శనివారం భగవత్పుణ్యాహం, మూర్తి హోమం, శ్రీమద్రామాయణ హోమం, పంచసూక్త - పవమాన హోమములు నిర్వహిస్తారు. అనంతరం ఉదయం 9:30 గంటలకు మహా పూర్ణాహుతి, ఉదయం 10 15 నుండి 11:30 గంటల వరకు వృషభ లగ్నంలో మహా సంప్రోక్షణ మరియు మహా కుంభాభిషేకము, స్వర్ణ పుష్పార్చన శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. అనంతరం భక్తులను స్వామివారి దర్శనానికి అనుమతిస్తారు. శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో గత ఏడాది సెప్టెంబర్ 6 నుండి 8వ తేదీ వరకు బాలాలయం నిర్వహించిన విషయం విధితమే. సాధారణంగా గర్భాలయంలో జీర్ణోద్ధరణ కోసం "బాలాలయం" చేపడతారు. ఇందుకోసం ఆలయంలోని మండపంలో నమూనా ఆలయం ఏర్పాటుచేసి గర్భాలయంలోని మూలవర్ల చిత్రపటాలను ఏర్పాటు చేశారు.

# రుయా హాస్పిటల్ ను ఆకస్మిక తనిఖీ చేసి వైద్యాధికారులకు పలు ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్

**రుయా ఆసుపత్రిలోని పలు విభాగాలను ఓపికగా తనిఖీ చేసి చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీసిన కలెక్టర్**

**మరింత మెరుగైన వైద్య సేవలు పేద ప్రజలకు అందించేలా రుయా ఆస్పత్రిలోని పలు విభాగాలు పనిచేయాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్**

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,ఫిబ్రవరి14:**




రుయా ఆసుపత్రిలోని పలు విభాగాలను ఆకస్మిక తనిఖీ చేసి చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీసి, మరింత మెరుగైన వైద్య సేవలు పేద ప్రజలకు అందించేలా రుయా ఆస్పత్రిలోని పలు విభాగాలు పనిచేయాలని వైద్యాధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ ఆదేశించారు.శుక్రవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఓపికగా రుయా ఆసుపత్రి నందలి పలు వార్డులను, విభాగాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి, అడ్మిట్ అయిన రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై, ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలపై, ఫ్యాన్లు, ఎ.సి లు, మరుగుదొడ్లు, పారిశుధ్య అంశాలు, వైద్య సిబ్బంది అందుబాటు తదితర అంశాలను పరిశీలించి అక్కడిక్కడే అధికారులకు విధి విధానాలపై సూచనలు, ఆదేశాలిచ్చారు. మెరుగైన వైద్యం కొరకు వచ్చే పేద రోగులకు వారి సంతృప్తి మేరకు ఉత్తమ వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులకు కలెక్టర్ సూచించారు.ముందుగా క్యాజువాలిటీ ఎమర్జెన్సీ వార్డులో ఐసీయూ బెడ్లు అవసరం మేరకు లేవని గమనించిన కలెక్టర్ వైద్యాధికారులను అడిగి 40 బెడ్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి రోజూ పారిశుధ్య కార్మికులు 220 మంది ఉండాల్సి ఉండగా అందులో ఉదయం 120 మందికి గాను 89 మాత్రమే ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాజువాలిటీ,ఎమర్జెన్సీ మెడికల్ వార్డులలో మరుగుదొడ్ల మరమ్మతులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని, డోర్స్, మెష్ తదితరాలు సక్రమంగా ఏర్పాటు ఉండాలని సూచించారు. అవసరమైన అల్మారాలు 4, క్రష్ ట్రైలర్స్ రెండు కొనుగోలు చేయాలని సూచించారు. ఎమర్జెన్సీ వార్డ్ నందు పేషంట్లు ఉండే బెడ్ నకు నాలుగు వైపులా క్లోజ్ చేసేలా తెరలు ఉండాలని ఆదేశించారు. వైద్యాధికారులు సిబ్బంది కూర్చునే సీటింగ్, కప్ బోర్డులు ఏర్పాటు పేషంట్లకు ఎక్కువ బెడ్లు సర్దుబాటు అయ్యేలా ఉండాలని సూచించారు. వినియోగంలో లేని పనికిరాని సామాగ్రిని నిబంధనల మేరకు డిస్పోజ్ చేయాలని ఆదేశించారు. అక్యూట్ మెడికల్ కేర్ నందు అవసరమయ్యే మందులను ఫార్మసీ సిబ్బంది, అడ్మినిస్ట్రేటర్ ముందస్తుగా గుర్తించి తదనుగుణంగా మందుల కొరత లేకుండా ఏపీఎంఎస్ఐడిసి వారి వద్ద నుండి సరఫరా లేని మందులను స్థానికంగా కొనుగోలు చేసి వైద్య సేవలకు వచ్చే పేద రోగులకు ఇవ్వాలని, ఇప్పుడు అందుబాటులో లేని మందులను జాబితా తయారు చేసి 24 గంటలలోపు మందుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలక్ట్రోలైట్ పరీక్షలు రోగులకు ఎందుకు చేయడం లేదని ప్రశ్నించగా ఆటో అనలైజర్ మిషన్ సమస్య అని అధికారులు తెలుపగా ఆటో ఎనలైజర్ తొందరగా ఇన్స్టాల్ చేసి సోమవారం నాటికి అందుబాటులో వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, మరమ్మతులకు గురైన 3 సీరం ఎలక్ట్రోలైట్ టెస్టింగ్ మిషన్లను సత్వరమే అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత ఏజెన్సీని ఆదేశించారు. అలాగే ఓపి విభాగాలు, వాటి మార్గాలు, సంబంధిత సంఖ్య వివరాలు ప్రస్ఫుటంగా కనపడేలా గ్లో సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఓపి విభాగం, ఎమర్జెన్సీ విభాగాలు తదితర ప్రాంతాలలో సరైన వెలుతురు లేదని లైటింగ్ ఏర్పాటు పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని వారంలోపు పూర్తి చేయాలని ఆదేశించారు. వైట్ వాష్ చేయించాలని, ఎక్కడపడితే అక్కడ ఉన్న స్టిక్కర్లను పోస్టర్లను తొలగించాలని ఆదేశించారు. గేరియాట్రిక్ వార్డును జనరల్ మెడిసిన్ నందు షిఫ్టింగ్ చేయడం ద్వారా ఓపి బ్లాక్ సంఖ్య పెంచాలని సూచించారు. ల్యాబ్ ఇన్ఫర్మేషన్ సిస్టం %వ%- హాస్పిటల్ విధానం ఏర్పాటు నెలలోపు జరగాలని, ల్యాబ్ రిపోర్టులు అందులోనే జరగాలని అవసరమైతే డేటా ఎంట్రీ ఆపరేటర్ లు టెక్నీషియన్లను వినియోగించుకోవాలని ఆదేశించారు. ఎంఆర్ఐ సిటీ స్కాన్ రిపోర్టులు పరీక్షలు నిర్వహించిన అదే రోజు పేషెంట్లకు అందించాలని సూచించారు. చికిత్స కొరకు వచ్చే పేషంట్ల సహాయకులు ఉండడానికి నిర్మాణంలో ఉన్న భవనాన్ని కలెక్టర్ పరిశీలించి అధికారులను ప్రశ్నించగా దాత నిధుల ద్వారా నిర్మాణం చేపట్టామని నిధుల కొరత వలన ఆగి ఉందని తెలుపగా పెండింగ్ పనులు పూర్తి చేయుటకు అవసరమైన నిధులను కలెక్టర్ సమకూరుస్తామని నెలలోపు భవనాన్ని పూర్తి చేయాలని ఏపీఎంఎస్ఐడిసి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. 28 కోట్ల రూపాయల నిధులతో నిర్మించిన సెంట్రల్ డ్రగ్ స్టోర్ ను మరియు న్యూ సిటీ డయాగ్నస్టిక్ సెంటర్ ను పరిశీలించి మార్చి 15 నాటికి పెండింగ్ పనులు పూర్తి చేసి ప్రారంభించడానికి సిద్ధంగా ఉండాలని, సైన్ బోర్డ్ లు ఏర్పాటు ఉండాలని అధికారులను ఆదేశించారు. రుయా నుండి ఫార్మసీ స్టోర్ సిడిఎస్ బిల్డింగ్ లోనికి ఫిబ్రవరి నెల ఆఖరి నాటికి పూర్తిస్థాయిలో షిఫ్ట్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రుయా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవి ప్రభు, డి ఎం హెచ్ ఓ బాలాజీ నాయక్, ఎస్వీ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ చంద్రశేఖరన్, సి ఎస్ ఆర్ ఎమ్ ఓ సుబ్బలక్ష్మమ్మ, ఎ సి ఆర్ ఎమ్ ఓ హరికృష్ణ, ఏపీఎంఎస్ఐడిసి ఈఈ శివరామి రెడ్డి, హెచ్ డి ఎస్ సభ్యులు సందీప్, షేక్ ఖాజా మొహినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ రాష్ట్ర ప్రథమ మహాసభను జయప్రదం చేయండి: ఏఐటీయూసీ

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



మీటర్ రీడర్స్ కు విద్యుత్ రంగంలోనే ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించి ఆ కార్మికులను ఆదుకోవాలని ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి,డివిజన్ అధ్యక్షులు కే.వీరేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్ రీడర్స్ విజయవాడలో ఫిబ్రవరి 20న జరగబోయే రాష్ట్ర ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ గోడ పత్రికలను ఎమ్మిగనూరు సిపిఐ కార్యాలయం ముందు విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీటర్ రీడర్స్ ఎన్నో సంవత్సరాలుగా విద్యుత్ రంగంలో చాలీచాలని జీతాలతో పనిచేస్తూ, కాంట్రాక్టర్ల దోపిడీకి గురవుతున్నారన్నారు,విద్యుత్ రంగంలో వచ్చిన స్మాట్ మీటర్స్ విధానంతో రీడర్స్ రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందన్నారు,మీటర్ రీడర్స్ కు విద్యుత్ రంగంలోనే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు,మీటర్ రీడర్స్ సమస్యలపై దశలవారీగా ఆందోళన నిర్వహించడానికి ఫిబ్రవరి 20 న జరుగు మహాసభల్లో చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు డివిజన్ కార్యదర్శి వీరశేఖరు %ూ×ఖజ% తాలూకా ప్రధాన కార్యదర్శి తిమ్మ గురుడు అధ్యక్షులు వీరేషు, %ూ×ఖజ% పట్టణ కార్యదర్శి విజయేంద్ర ,మీటర్ రీడర్స్ నాయకులు కోసిగి సెక్షన్ భీమేష్, కనికె.చంద్రశేఖర్,ఉప్పర ఉరుకుందు,ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు

# మీ త్యాగం వృధా కాదు - మీ ఆశయం ఆగిపోదు :- ఏబీవీపీ

**పుల్వమా ఉగ్రవాదుల దాడిలో భరతమాత సేవలో అమరులైన వీర జవాన్ లకు ఘన నివాళి**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు ఫిబ్రవరి 14 శుక్రవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఎమ్మిగనూరు శాఖ ఆధ్వర్యంలో స్థానిక బి.సి హాస్టల్ నందు పుల్వమా ఉగ్రవాదుల దాడిలో అమరులైన వీరులను స్మరించుకున్నారు ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు మారుతి మాట్లాడుతూ 2019, ఫిబ్రవరి 14న పేలుడు పదార్థాలతో నిండిన కారు, సీఆర్పీఎఫ్ జవాన్లు ప్రయాణిస్తున్న బస్సుని ఢీకొట్టిందని ఈ దాడిలో 40 మంది సైనికులు అమరులయ్యారని జైషే మహ్మద్ ఉగ్రసంస్థ ఈ దాడికి పాల్పడిందన్నారు జమ్మూ కాశ్మీర్ జాతీయ రహదారి గుండా, దాదాపుగా 2500 మంది సైనికులతో 78 బస్సులు వెళ్తున్న సమయంలో దాడి జరిగిందని 2019 ఫిబ్రవరి 14న జమ్ము శ్రీనగర్ జాతీయ రహదారిలో భారతీయ సైనికులను తీసుకువెళ్తున్న వాహనాల కాన్వాయ్ మీద లేథిపురా (అవంతిపురా సమీపంలో) కారుతో ఆత్మాహుతి బాంబు దాడి జరిగిందని, ఈ దాడి కారణంగా 40 మంది సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్) సైనికులు, ఒక ఉగ్రవాది మరణించారని పాకిస్తాన్ లో నెలకొని కార్యకలాపాలు సాగిస్తున్న ఇస్లామిక్ ఉగ్రవాద సంస్థ జైష్-ఎ-మహమ్మద్ ఈ దాడికి బాధ్యత ఉన్నట్టుగా ప్రకటించుకుందని తెలిపారు. కావున ఈ దేశం కోసం నిరంతరం కష్ట పడుతూ, వారి కుటుంబాలకు దూరంగా ఉంటూ దేశ సరిహద్దులలో తమ ప్రాణాల సైతం లెక్క చేయకుండా ఉగ్రవాదులు నుండి దేశాన్ని కాపాడుతున్నారని మనమందరం కూడా ఈ దేశ సైనికులకి రుణపడి ఉండాలని కోరారు. విద్యార్థులు విదేశీ విష సంస్కృతి అయిన లవర్స్ డే ను బహిష్కరణ చేసి ఈ దేశ ఆర్మీ ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు చిన్నబాబు, వంశీ, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరు పట్టణంలో 17వ వార్డులో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహణ

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు ఫిబ్రవరి 14 శుక్రవారం పట్టణంలోని 17వ వార్డులో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారి ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షులు కామార్తి నాగేశప్ప గారి ఆధ్వర్యంలో 17వ వార్డు కౌన్సిలర్ సంధ్యారాణి అధ్యక్షతన జరిగింది.కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కామార్తి నాగేశప్ప,చేనేత జిల్లా అధ్యక్షులు ఎం.కె. శివ ప్రసాద్ , 17వ వార్డు కౌన్సిలర్ సంధ్యారాణి మాట్లాడుతూ 17వ వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, కార్యకర్తల సూచనలు, పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. పార్టీ ఆదేశాల మేరకు కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లి, బుట్టా రేణుక గారి విజయాన్ని సాధించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారుకార్యకర్తలలో కొత్త ఉత్సాహాన్ని నింపిన ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ పట్టణ అధ్యక్షులు కామార్తి నాగేశప్ప కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జి. సత్యనారాయణ, మెకానిక్ బీరప్ప,బి. సత్యనారాయణ, బి.పకీరప్ప,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం,శిల్పా ఎస్టేట్,ఎమ్మిగనూరు.

# దేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రి సంజీవయ్య

**- ద.ర.సం ఆధ్వర్యంలో సంజీవయ్యకు ఘన నివాళి**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**






ఎమ్మిగనూరు ఫిబ్రవరి 14 శుక్రవారం దేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచిపోయిన దామోదరం సంజీవయ్య బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి అహర్నిశలు శ్రమించారని దళిత రచయితల సంఘం (ద. ర.సం) పేర్కొంది. శుక్రవారం ఎమ్మిగనూరు పట్టణంలో.. ద. ర.సం. ప్రధాన కార్యదర్శి ఉపాధ్యాయులు పి. మాదన్న గారి అధ్యక్షతన జరిగిన దామోదరం సంజీవయ్య గారి 104 వ జయంతి కార్యక్రమంలో.. ద.ర.సం. గౌరవాధ్యక్షులు కదిరికోట ఆదెన్న, ద.ర.సం. వ్యవస్థాపక అధ్యక్షులు,ఉపాధ్యాయులు ఆరెకంటి భాస్కర్ లు పాల్గొని సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సంజీవయ్య గారికి సాహిత్యం, సాంస్కృతిక కార్యక్రమాల పట్ల ఎనలేని ఆసక్తి ఉండేదన్నారు. ఆయన స్వతహాగా కవిగా పేరు తెచ్చుకున్నారని, ఎన్నో పౌరాణిక నాటకాలలో నటించిన గొప్ప వ్యక్తి సంజీవయ్య అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో.. తెలుగు విజ్ఞాన సర్వస్వం ఆవిష్కరణ చేయడమే కాకుండా తెలుగును అధికారభాషగా గుర్తించి పది రోజుల్లోనే అమలు కోసం ఉత్తర్వులు జారీ చేశారని గుర్తు చేశారు. అద్భుత వాక్పటిమ, తెలుగు, ఇంగ్లీషు,రాజకీయ, సాంస్కృతి ఉపన్యాసాలలో దిట్ట అయిన సంజీవయ్య "లేబర్ ప్రాబ్లమ్స్ అండ్ ఇండస్ట్రియల్ డెవలప్ మెంట్ ఇన్ ఇండియా గ్రంధ రచనతోపాటు.. కృష్ణ లీలలు వీధి నాటకం, భీష్మ జీవన నాటకం, గయోపాఖ్యానం, శశిరేఖ పరిణయం నాటకాల్లో సంభాషణ చేర్పులు చేశారని, ప్రముఖ దళిత రచయిత, కవి బోయి భీమన్నకు ప్రోత్సాహం అందించి రచయితలను, కవులను ఆదుకున్న మానవతవాదని పేర్కొన్నారు. సంజీవయ్య ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కె. తిమ్మాపురం మల్లేష్, జగతాప్ జయపాల్, మార్కు, దళిత చర్మకారులు జె.బాబు, మారెప్ప తదితరులు పాల్గొన్నారు.

# వాలంటైన్స్ డే వేళ ప్రేమికులకు బజరంగ్ దళ్ స్వీట్ వార్నింగ్..!

వాలంటైన్స్ డే అంటే.. ప్రేమికులు, వారి ప్రేమ కార్యకలాపాలు మాత్రమే కాదు.. వారిని బయపెట్టే బజరంగ్ దళ్, విశ్వ హిందూ పరిషత్ వార్నింగులు కూడా గుర్తొస్తుంటాయి. ఈ క్రమంలోనే.. ఫిబ్రవరి 14 వేళ ప్రేమికులకు బజరంగ్ దళ్, విశ్వ హిందూ పరిషత్ కార్యకర్తలు స్వీట్ వార్నింగ్ ఇచ్చారు. నిజమైన ప్రేమకు తాము ఎంతమాత్రం వ్యతిరేకం కాదని.. తామేమి పెళ్లిళ్లు చేసే పని పెట్టుకోలేదని చెప్తూనే.. ప్రేమికుల రోజులు పేరుతో బహిరంగంగా వికృత చేష్టలకు పాల్పడితే మాత్రం వదిలిపెట్టేది లేదంటూ స్వీట్ వార్నింగ్ ఇచ్చారు.

ఫిబ్రవరి 14 వచ్చిందంటే చాలు.. ప్రేమికులకు అదొక పండుగ రోజు. వాలంటైన్స్ డే వేళ.. ఎంతో మంది కొత్త ప్రేమికులు కలిసిపోతుంటారు. మరెన్నో ప్రేమ జంటలు తమ ప్రేమను సెలెబ్రేట్ చేసుకుంటాయి. తమ ప్రేమను జీవితాంతం గుర్తుండిపోయేలా రకరకాల ప్రొగ్రామ్స్ ప్లాన్ చేస్తుంటారు. అయితే.. ప్రపంచాన్ని మర్చిపోయి ప్రేమించుకునే ప్రేమికుల దినోత్సవం రోజు.. లవర్స్‌ని మరో భయం వెంటాడుతూనే ఉంటుంది. అదే బజరంగ్ దళ్. ఫిబ్రవరి 14 రోజు బయట ప్రేమజంటలు కనిపిస్తే.. చాలు తాళి చేతికిచ్చి బలవంతంగా కట్టించి పెళ్లి చేయించేస్తారన్న వాదన సమాజంలో బలంగా నాటుకుపోయింది. దీంతో.. వాలండైన్స్ డే ఎప్పుడూ వార్తల్లో నిలుస్తూనే



ఉంటుంది. ఈ నేపథ్యంలో.. మరోసారి బజరంగ్ దళ్ కార్యకర్తలు ప్రేమికులకు స్వీట్ వార్నింగ్ ఇచ్చారు.

తామేమి పెళ్లిళ్లు చేసే కార్యక్రమాలు పెట్టుకోలేదని బజరంగ్ దళ్ కార్యకర్తలు చెప్పుకొచ్చారు. ఫిబ్రవరి 14 అంటే పుల్వామా ఘటనలో అమరులైన వీర జవాన్లను స్మరించుకుని వీర జవాన్ దివస్‌గా నిర్వహించడమే తమ లక్ష్యమని బజరంగ్ దళ్ నేతలు స్పష్టం చేశారు. ప్రేమికుల రోజున బ్యాన్ వాలెంటెన్స్ డే - ప్రమోట్ వీర జవాన్ దివస్ అంటూ నినాదాన్ని వీహెచ్‌పీ, బజరంగ్ దళ్ నేతలు ఇస్తున్నారు. నిజమైన ప్రేమకు తాము వ్యతిరేకులం కాదని.. కానీ ప్రేమికుల రోజు పేరుతో వికృత చేష్టలు చేసే విష సంస్కృతికి మాత్రమే వ్యతిరేకమని బజరంగ్ దళ్ కన్వీనర్ శివరాములు చెప్పుకొచ్చారు. పార్కుల్లో, పబ్బుల్లో ఏదైనా క్లబ్బుల్లో ఇతర ప్రైవేటు వాలెంటైన్స్ డే కార్యక్రమాలు పెడితే తప్పకుండా అడ్డుకుంటామని బజరంగ్ దళ్ నేతలు స్వీట్ వార్నింగ్ ఇచ్చారు. యువతీ యువకులంతా అమరులైన వీర జవాన్లను స్మరించుకుని వీర జవాన్ దివస్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. దేశ రక్షణలో రాజీలేని పోరాటం చేస్తూ.. వీరమరణం పొందిన అమరులను స్మరించే రోజుగా ఫిబ్రవరి 14న నిర్వహించుకోవాలని విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ సంయుక్తంగా యువతకు విజ్ఞప్తి చేసింది. ప్రేమ ముసుగులో విశృంఖల చేష్టలకు పాల్పడుతున్న యువత కళ్లు తెరిచి.. బుద్ధితో వ్యవహరించాలని సూచించారు. 2019 ఫిబ్రవరి 14వ తేదీన కశ్మీర్ రాష్ట్రంలోని పుల్వామా దగ్గర వీరమరణం పొందిన జవాన్ల ఆత్మకు శాంతి చేకూరేలా క్యాండిల్ ర్యాలీలు నిర్వహిస్తూ.. ఫిబ్రవరి 14న అమరవీరుల సంస్మరణంగా నిర్వహించుకోవాలని బజరంగ్ దళ్ కార్యకర్తలు విజ్ఞప్తి చేశారు.



## టెన్త్‌లో 10 జీపీఏ సాధిస్తే విమానం ఎక్కిస్తా..



పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్నాయి. ఇప్పటికే పాఠశాలల్లో సిలబస్‌లు ఎప్పుడో కంప్లీట్ చేసి.. విద్యార్థులకు ప్రిపరేషన్ మొదలుపెట్టేశారు. అయితే.. పదో తరగతి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలన్న ఉద్దేశంతో జిల్లాల కలెక్టర్లు కూడా ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతుండటం గమనార్హం.

"ఎగ్జామ్స్‌లో ఫస్ట్ ర్యాంక్ వస్తే సైకిల్ కొనిస్తా..", "పరీక్షల్లో మంచి మార్కులు వస్తే నీకు ఇష్టమైన ప్లే స్టేషన్ ఇప్పిస్తా.." పరీక్షల సమయంలో పిల్లలకు పేరేంట్స్ ఇలాంటి రకరకాల ఆఫర్లు ఇస్తూ ఉంటారు. ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులకు, ఎంసెట్ రాసే అభ్యర్థులకు తల్లిదండ్రులు ఇలాంటివి చాలానే చెప్తుంటారు. అయితే.. పిల్లలు శ్రద్ధగా చదువుకుని పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకోవాలనే వాళ్ల తాపత్రయం అంతా. కేవలం పేరేంట్సే కాదు.. స్కూల్‌లోనూ మంచి మార్కులు తెచ్చుకున్నవారికి బహుమతులు ఇస్తూ వారిని ఎంకరేజ్ చేస్తుంటారు. కొన్ని స్వచ్ఛంద సంస్థలు, ప్రజా ప్రతినిధులు కూడా పదో తరగతి విద్యార్థులకు బహుమతుల రూపంలోనో, నగదు రూపంలోనో రకరకాల ప్రోత్సాహకాలు ఇస్తుంటారు. ఆ ప్రోత్సాహకాలు అందుకునేందుకైనా.. పిల్లలు పోటీ పడి చదువుకుంటారని, పిల్లల్లో పోటీతత్వం పెరుగుతుందనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు.

ఈ క్రమంలో.. నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కూడా పదో తరగతి విద్యార్థుల్లో.. పోటీ పెంచి మంచి ఫలితాలు సాధించాలన్న ఉత్సాహాన్ని పెంచేందుకు అదిరిపోయే ఆఫర్ ఇచ్చారు. పదో తరగతి ఫలితాల్లో పదికి పది జీపీఏ సాధిస్తే విమానం ఎక్కిస్తానంటూ బంపర్ ఆఫర్ ఇచ్చారు. బుధవారం (ఫిబ్రవరి 12) రోజున రాత్రి.. నల్గొండ జిల్లాలోని కనగల్ కస్తూర్బా గాంధీ బాలికల హాస్టల్‌ను కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటగది, హాస్టల్ రూంలను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం విద్యార్థినులతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన ఇలా త్రిపాఠి.. పబ్లిక్ పరీక్షలకు బాగా చదువుకోవాలని సూచించారు. మంచి మార్కులు తెచ్చుకుంటే విమానం ఎక్కే అవకాశం కల్పిస్తానని విద్యార్థులకు హామీ ఇచ్చారు. తర్వాత విద్యార్థినులతో కలిసి సెల్ఫీ దిగారు. కలెక్టర్‌తో పాటు ఎంఈవో వసుమలత, కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపల్ తదితరులు ఉన్నారు. వేకప్ కాల్‌తో యాదాద్రి కలెక్టర్.. పదో తరగతి విద్యార్థుల కోసం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు కూడా సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో వేకప్ కాల్ అనే కార్యక్రమంతో.. ఆయా గ్రామాల్లో నిరుపేదలు గా ఉన్న మెరుగైన విద్యార్థులకు ప్రోత్సాహకా లు అందిస్తున్నారు. ఇందుకోసం వేకువజా మునే 5 గంటలకు విద్యార్థుల ఇండ్లకు స్వయంగా వెళ్లి తలుపుతట్టి లేపి మరీ.. బాగా చదువుకోవాలని ప్రోత్సహిస్తు న్నారు. తన సొంత డబ్బులను ప్రోత్సాహకంగా ఇస్తూ.. స్టడీ ఛైర్, పుస్తకాలు, ఎగ్జామ్ ప్యాడ్స్ లాంటివి అందిస్తూ.. విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతూ.. పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు హనుమంతరావు.

# రంగరాజన్‌పై దాడికి కారణం ఇదేనా?

**చిలుకూరు ఆలయ ప్రధాన అర్చకులు రంగారాజన్‌పై దాడి ఘటన తెలుగు రాష్ట్రాల ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ఘటనపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సహా పలువురు ప్రముఖులు ఈ దాడిని ఖండించారు. ఏపీకి చెందిన వీర రాఘవరెడ్డి.. అర్చకులు రంగరాజన్‌పై దాడి చేయడానికి కారణం ఏంటి? ఈ వాదన నిజమేనా..?**



చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు సీఎస్ రంగరాజన్‌పై దాడి ఘటన సంచలనంగా మారింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహా బీఆర్ఎస్, బీజేపీ నేతలు ఈ దాడిని ఖండించారు. మంత్రులు శ్రీధర్ బాబు, కొండా సురేఖ, మాజీ మంత్రులు కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి.. రంగరాజన్ నివాసానికి వెళ్లి ఆయణ్ని పరామర్శించారు. 'రామరాజ్యం' పేరుతో సంస్థను నిర్వహిస్తున్న కొవ్వూరి వీర రాఘవ రెడ్డి తన ప్రైవేట్ సైన్యంతో రంగరాజన్ నివాసానికి వెళ్లి దాడికి పాల్పడ్డాడు. ఈ దాడిని ఖండిస్తూ సోషల్ మీడియాలోనూ పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో రంగరాజన్‌పై దాడికి కారణం ఇదే అంటూ ఓ యూజర్ చేసిన పోస్టు చర్చనీయాంశంగా మారింది. 'చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు రంగరాజన్ గారి మీద రామ రాజ్యం అనే సంఘానికి కోపం ఎందుకంటే.. రంగరాజన్ గారు తన భుజాల మీద ఆదిత్య పరశ్రీ అనే దళిత సోదరున్ని ఆలయంలోకి తీసుకొని వెళ్లారు. దీన్ని ఒక పండగలా చేశారు. కానీ, నరనరాన్న అగ్ర కుల అహంకారాన్ని నింపుకున్న కొన్ని హిందూ సంఘాలకు ఇది రుచించలేదు. పైగా రంగరాజన్ గారు తన మతాన్ని ఎంతలా ప్రేమిస్తారో పరమత సహనాన్ని అంతే పాటిస్తారు. ఇది ఆది నుండి కొన్ని సంఘాలకు జీర్ణం కాక... ఆయనను కొందరు బహిరంగంగానే విమర్శలు చేస్తూ తమ పైత్యాన్ని సమయం వచ్చినప్పుడల్లా ఇలా దాడులకు తెగబడి తమ ద్వేషాన్ని బయటపెట్టుకున్నారు' అని రఘువీర్ రాథోడ్ పోస్టు చేశారు. రంగరాజన్ తన భుజాలపై దళిత సోదరుణ్ని ఎత్తుకున్న ఫోటోను జత చేశారు.

చిలుకూరు ఆలయ అర్చకులు రంగరాజన్‌పై దాడికి గల కారణాలను తెలుసుకునే క్రమంలో మేం (సజగ్ బృందం) ప్రధాన దినపత్రికల్లో వార్తా కథనాలను, కొన్ని వెబ్‌సైట్లలో నివేదికలను పరిశీలించాం. దీంతో పాటు, రంగరాజన్ తండ్రి సౌందరరాజన్.. మీడియాకు విడుదల చేసిన ప్రకటనను చదివాం. వీటి ప్రకారం.. దాడిక గల కారణాలు ఇలా ఉన్నాయి..

**వీర రాఘవరెడ్డి అనే వ్యక్తి సుమారు 10 మంది అను చరులతో కలిసి ఫిబ్రవరి 7న చిలుకూరు అర్చకులు రంగరాజన్ నివాసానికి వెళ్లాడు. తాము ఏర్పాటు చేయబోయే రామరాజ్యంతో కలిసి పనిచేయాలని, చిలుకూరు ఆలయానికి వచ్చే భక్తులను తన ఆర్మీలో చేర్పించాలని ఒత్తిడి చేశాడు. రంగరాజన్ అందుకు నిరాకరించడంతో దాడి చేశాడు. ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి జిల్లా అనపర్తి మండలం కొప్పవరం గ్రామానికి చెందిన వీర రాఘవ రెడ్డి 2022లో 'రామరాజ్యం' పేరుతో ఒక సంస్థను ప్రారంభించాడు. హైదరాబాద్‌లోని మణికొండ కేంద్రంగా తన కార్యకలాపాలను సాగిస్తున్నాడు. హిందూ ధర్మ రక్షణ కోసం రామరాజ్యం ఆర్మీలో చేరాలంటూ ప్రజలను ప్రేరేపిస్తున్నాడు. శ్లోకాలను చదువుతూ సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నాడు. నెలకు రూ. 20 వేలు ఇస్తానంటూ కొంత మందిని రిక్రూట్ చేసుకున్నాడు.**

గోత్రం ప్రవర అనే అంశాల కేంద్రంగా తమది రాముని వంశం అయిన ఇక్ష్వాకు వంశం అని రాఘవ రెడ్డి చెప్పుకుంటున్నాడు. కలియుగంలో తానే స్వయంగా రామరాజ్యం స్థాపిస్తున్నట్టు ప్రకటించి 'రామరాజ్యం' పేరుతో ఒక వెబ్‌సైట్, ఒక యూట్యూబ్ చానల్ నిర్వహిస్తున్నాడు. భారత రాజ్యాంగం, పోలీసు వ్యవస్థ, న్యాయ వ్యవస్థ గురించి తరచూ మాట్లాడుతూ ఉద్రేకపూరిత వీడియోలు చేస్తున్నాడు. 27800 గ్రామాల్లోని అర్చక, పురోహితులు ధర్మ స్థాపన కోసం పనిచేయాలని పిలుపునిస్తూ వీర రాఘవరెడ్డి ఒక వీడియో చేశాడు. ఈ క్రమంలో అర్చకులు రంగరాజన్ నివాసానికి వెళ్లి ఆయనతో వాదించారు, దాడి చేశారు. 'కొంత మంది తాము ఇక్ష్వాక వంశస్తులం అని చెప్పుకుంటూ, రామరాజ్యం ఏర్పాటు చేస్తామంటూ ప్రైవేటు సైన్యాన్ని ఏర్పాటు చేసుకున్నారు. వారి అజెండాను అంగీకరించకపోతే ఈ ప్రైవేట్ సైన్యంతో శిక్షిస్తారు. వారు ప్రతిపాదించిన రామరాజ్యం వ్యవస్థను నా కుమారుడు అంగీకరించలేదు. అది రాజ్యాంగవిరుద్ధమని చెప్పే ప్రయత్నం చేసి, వారితో కలవడానికి తిరస్కరించాడు. దీంతో నా కుమారుడు రంగరాజన్‌ను కొట్టారు. పిడిగుద్దులు కురిపించారు. దీనిపై మా కుమారుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనికి కారకులను, దాని వెనుక ఉన్న వారిని వెంటనే అరెస్టు చేయాలని కోరుతున్నాను. శ్రీ చిలుకూరు బాలాజీ దయతో నా కుమారుడు భద్రంగా ఉన్నాడు. దేవుని సేవ కొనసాగిస్తాడు' అంటూ సౌందర రాజన్ ప్రకటన విడుదల చేశారు. ఘటన జరిగిన 2 రోజుల తర్వాత ఈ ప్రకటన ఇచ్చారు. ఈ ఘటనలో వీర రాఘవరెడ్డి సహా ఆరుగురు నిందితులను అరెస్టు చేశామని రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్.. ఫిబ్రవరి 10న తెలిపారు.

ఉన్నత చదువులు చదివి, ఉన్నత ఉద్యోగం వచ్చినా వదులుకొని చిలుకూరు ఆలయ అర్చకులుగా రంగరాజన్ పనిచేస్తున్నారు. ధర్మ పరిరక్షణ కోసం కృషి చేస్తున్నారు. దేశంలో ఎక్కడ, ఎలాంటి అన్యాయాలు జరిగినా.. బాధితుల కోసం ఆలయంలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు.

తిరుమల, శ్రీశైలం, యాదాద్రి క్షేత్రాల తరహాలో దేవస్థానం బోర్డుకు కోట్ల రూపాయల ఆదాయం వచ్చి ఉండేదని పలువురు అభిప్రాయపడుతుంటారు. కానీ, చిలుకూరు ఆలయంలో ఎలాంటి దర్శన టికెట్లు లేకుండా, హుండీ లేకుండా, ఎలాంటి లాభాపేక్ష లేకుండా రంగరాజన్, ఆయన తండ్రి సౌందర రాజ్ పనిచేస్తున్నారు. సాధారణ జీవితం గడుపుతూ నిత్యం భగవంతుడి సేవలో తరిస్తున్నారు.

చిలుకూరు ప్రధాన అర్చకులు రంగరాజన్ ఒక దళిత సోదరుణ్ని తన భుజాలపై ఎక్కించుకొని

**మనుషులంతా ఒక్కటేనని, వర్ణ వివక్ష తగదని రంగరాజన్ చెబుతారు. అణగారిన వర్గాల వారిని చిన్నచూపు చూడటం, వారిపై దాడులకు తెగబడటం అన్యాయమని పిలుపునిస్తూ.. 2018 ఏప్రిల్‌లో ఆదిత్య పరశ్రీ అనే దళిత సోదరుణ్ని తన భుజాలపైకి ఎక్కించుకొని.. జియాగూడలోని శ్రీరంగనాథ స్వామి ఆలయంలోకి ప్రవేశించారు.**

ఆలయ ప్రవేశం చేయించడం వల్ల కోపంతో ఆయనపై దాడి చేశారనే వాదన వాస్తవం కాదు. వీర రాఘవరెడ్డి అనే వ్యక్తి తాను స్థాపించిన రామరాజ్యం కోసం పనిచేయాలని ఒత్తిడి చేయగా, అర్చకులు అందుకు నిరాకరించడంతో తన అనుచరులతో దాడి చేశాడు.

# ఫామ్‌హౌస్‌లో కోడి పందేల వివాదంలో బిగ్ ట్విస్ట్..

హైదరాబాద్ శివారులోని మొయినాబాద్ పరిధిలో ఉన్న ఓ ఫామ్ హౌస్‌లో టెంట్లు వేసి మరీ.. భారీ ఎత్తున కోడి పందేలు నిర్వహించిన ఘటన ఒక్కసారిగా సంచలనం సృష్టించింది. అయితే.. కోడి పందేలు నిర్వహించిన ఫామ్ హౌస్ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డిదే కావటంతో.. పోలీసులు ఆయననే నిందితునిగా చేర్చుతూ, నోటీసులు జారీ చేశారు. నాలుగు రోజుల్లో విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. కాగా.. నోటీసులపై పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు.



హైదారాబాద్ నగర శివారు మొయినాబాద్ పరిధిలోని తొల్కట్టలో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి చెందిన ఫామ్‌హౌస్‌లో పెద్ద ఎత్తున కోడి పందేలు నిర్వహిస్తుండటం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఈ కోడిపందేల గురించి సమాచారం అందగా.. దాడులు నిర్వహించిన పోలీసులు.. మొత్తం 64 మందిని అదుపులోకి తీసుకున్నారు. కాగా.. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన మొయినాబాద్ పోలీసులు.. ఈరోజు (ఫిబ్రవరి 13న) ఉదయం ఫామ్‌హౌజ్ యజమాని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి నోటీసులు జారీ చేశారు. ఈ క్రమంలో.. కోడి పందేలు, నోటీసులపై ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి స్పందించారు.

కోడి పందేలు నిర్వహించిన ఫామ్‌హౌజ్ తనదేనని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. అయితే.. కోడి పందేలతో మాత్రం తనకు ఎటువంటి సంబంధం లేదని చెప్పుకొచ్చారు. రమేష్ అనే వ్యక్తికి ఫామ్‌హౌజ్‌ను లీజుకు ఇచ్చినట్టు తెలిపారు. కానీ.. రమేష్ ఇంకో వ్యక్తికి లీజుకు ఇచ్చాడని.. ఆ విషయం తనకు తెలియదని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆ ఫామ్‌హౌజ్‌కు వెళ్లి సుమారు ఎనిమిదేళ్లకు పైగానే అయ్యిందని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. లీజుకు సంబంధించిన డాక్యుమెంట్లను కూడా పోలీసులకు అందజేసినట్టు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

ఇదిలా ఉంటే.. ఆంధ్రప్రదేశ్‌లోని కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలానికి చెందిన వ్యాపారి భూపతిరాజు, శివకుమార్ వర్మ అలియాస్ గబ్బర్‌సింగ్ పందేలు నిర్వహించినట్లుగా పోలీసుల విచారణలో తేలింది అయితే.. తోల్కట్ట గ్రామంలోని సర్వే నెంబర్ 165/%ఖ% లో ఉన్న ఫామ్‌హౌస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి చెందినదే కావటంతో.. కోడి పందేల వివాదంలో పోలీసులు ఆయననే నిందితునిగా చేర్చారు. ఫామ్‌హౌస్‌పై దాడిలో మొత్తం 64 మందిని అదుపులోకి తీసుకోగా ఇందులో.. నిర్వాహకులు భూపతి రాజు, శివకుమార్‌ని కూడా అరెస్ట్ చేశారు.

ఫామ్‌హౌస్‌పై పోలీసులు చేసిన దాడిలో 30 లక్షల రూపాయల నగదు, 55 లగ్జరీ కార్లు, 86 పందెం కోళ్లు, బెట్టింగ్ కాయిన్స్, పేకాట కార్డ్స్, పందెం కోళ్ల కోసం వాడే 46 కోడి కత్తులను ఎస్ఓటీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ వారందరికీ పోలీసులు నోటీసులు ఇచ్చి పంపించేశారు. యూపీఐ ట్రాన్సక్షన్ల కోసం ఆర్గనైజర్లు స్కానర్లు వినియోగించినట్లు పోలీసులు తేల్చారు. యూపీఐ ద్వారా భారీగా లావాదేవీలు జరిగినట్టు గుర్తించారు.



## సెంటిమెంట్ వర్కవుటయ్యేనా..?

తెలంగాణలో రాజకీయాలు రోజు రోజుకు ఆసక్తికరంగా మారుతున్నాయి. ఎప్పుడు ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయన్నది ఊహించని పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో.. మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ కామెంట్స్ తర్వాత తెరపైకి కొత్త చర్చ తెరపైకి వచ్చింది. కవిత కూడా ఏపీ సీఎం చంద్రబాబు కుమారుడు, మంత్రి నారా లోకేష్‌ను ఫాలో అవుతుందంటూ సరికొత్త చర్చ నడుస్తోంది.

ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు కుమారుడు నారా లోకేష్ ప్రస్తుతం ఐటీ మంత్రి పదవిలో ఉన్నారు. ఇప్పుడంటే.. కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది కాబట్టి.. మంత్రిగా ఉన్నారు కాబట్టి.. నారా లోకేష్ మీద ఎలాంటి విమర్శలు, సెటైర్లు, మీమ్స్, ట్రోల్స్ రావట్లేదు కానీ.. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో మాత్రం అటు నేరుగా, ఇటు సోషల్ మీడియాలో చాలా ట్రోలింగ్ జరిగేది. ఆ ట్రోలింగ్‌ని అంతా తట్టుకుంటూనే.. "ఎంత కాలితే బంగారం అంత మెరుస్తుంది" అన్నట్టుగా.. దానికి గట్టిగా సమాధానం ఇవ్వాలన్న కసితో కష్టపడి పని చేసి, కార్యకర్తలను సమర్థవంతంగా నడిపించి.. ఇప్పుడు ఒక మంత్రి పదవిలో ఉన్నారు. అయితే.. ఇప్పుడు మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె.. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కూడా నారా లోకేష్‌ని ఫాలో అవుతున్నట్టు కొత్త చర్చ తెరపైకి వచ్చింది.

అయితే.. ఏపీలో టీడీపీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో.. అధికారపక్ష, విపక్ష నేతల మధ్య విమర్శలు, ప్రతివిమర్శలు హాట్ హాట్‌గా నడిచేవి. ఆ సమయంలో.. నారా లోకేష్ తన (యువ) గళాన్ని గట్టిగానే వినిపించారు. అయితే.. ప్రతిపక్ష నేతలపై ప్రభుత్వం దాడులు చేస్తోందని, అక్రమ అరెస్టులకు పాల్పడుతోందంటూ ఆరోపించిన నారా లోకేష్.. జగన్ ప్రభుత్వం చేసే అక్రమాలన్నింటినీ "రెడ్ బుక్"లో నోట్ చేస్తున్నామని, అందులో ప్రతి ఒక్కరి పేరు రాస్తున్నామని.. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత వడ్డీతో సహా చెల్లిస్తామంటూ కీలక వ్యాఖ్యలు చేయటం.. అప్పట్లో సర్వత్రా చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. కాగా.. ఇప్పుడు కవిత కూడా అచ్చంగా అలాంటే వ్యాఖ్యలే చేయటం ఇప్పుడు ఆసక్తికర చర్చకు తెరలేచింది.

ప్రస్తుతం బీఆర్ఎస్ కూడా ప్రతిపక్షంలోనే ఉండగా.. గులాబీ పార్టీపై, అందులోనూ కల్వకుంట్ల కుటుంబం మీద, ప్రధానంగా కవిత గురించి అధికార పక్ష నేతలు తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్న విషయం తెలిసిందే. కాగా.. వాటిని తిప్పికొట్టే ప్రయత్నంలో భాగంగా.. ప్రభుత్వంపై చిన్న విమర్శ చేసినా సరే.. తెల్లారే పోలీసులు వచ్చేస్తున్నారని, అక్రమ అరెస్టులతో వేధింపులకు పాల్పడుతున్నారంటూ బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్న నేపథ్యంలో.. కల్వకుంట్ల కవిత కూడా ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. జనగామలో మీడియాతో మాట్లాడిన కవిత.. కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. సోషల్ మీడియాలో చిన్న విమర్శ చేసినా సీఎం రేవంత్ రెడ్డి భయపడుతున్నారని.. పోస్టు చేసిన మరుసటి రోజే ఇంటికి పోలీసులు వచ్చి వేధింపులకు పాల్పడుతున్నారంటూ కవిత ఆరోపించారు.

ఈ క్రమంలోనే.. బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ సర్కార్ పెడుతున్న అక్రమ కేసులపై కూడా కవిత స్పందించారు. అన్ని "పింక్ బుక్"లో రాసుకుంటున్నామని.. అధికారంలోకి వచ్చాక ఇంతకింతా తిరిగి చెల్లిస్తామంటూ కవిత హెచ్చరించారు. లెక్కలు ఎలా రాయాలో తమకు తెలుసని.. అన్ని లెక్కలు తీస్తామంటూ కవిత విరుచుకుపడ్డారు. అయితే.. కవిత చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర చర్చకు తెరలేపాయి. అప్పుడు నారా లోకేష్ రెడ్ బుక్ అంటూ ప్రభుత్వాన్ని హెచ్చరించగా.. అదే పంథాలో కవిత కూడా ఇప్పుడు పింక్ బుక్ అంటూ హెచ్చరిస్తుండటం గమనార్హం. అయితే.. నారా లోకేష్ రెడ్ బుక్ సెంటిమెంట్ వర్కవుటయి ఏపీలో టీడీపీని అధికారంలోకి తీసుకొచ్చినట్టుగానే.. తెలంగాణలో కూడా పింక్ బుక్ సెంటిమెంట్ వర్కవుటయి బీఆర్ఎస్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకొస్తుందా అన్న చర్చ నడుస్తోంది.

## హైదరాబాద్ మెట్రోలో స్టార్ హీరో జర్నీ..

కన్నడ స్టార్ హీరో, ఈగ మూవీతో తెలుగువారికి దగ్గరైన కిచ్చా సుదీప్ హైదరాబాద్ మెట్రోలో సందడి చేశారు. సెలబ్రిటీ క్రికెట్ లీగ్ కోసం హైదరాబాద్ చేరుకున్న ఆయన.. తన టీమ్‌తో కలిసి బుధవారం సాయంత్రం హైదరాబాద్ మెట్రో ఉప్పల్ స్టేడియంకు జర్నీ చేశారు. తమ అభిమాన హీరో మెట్రోలో జర్నీ చేస్తూ సడెన్ సర్‌ప్రైజ్ ఇవ్వటంతో ఆయనతో ఫోటోలు దిగేందుకు అభిమానులు, మెట్రో సిబ్బంది పోటీ పడ్డారు. అందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. సామాన్యులతో కలిసి ఓ సామాన్యుడిగా ఆయన హైదరాబాద్ మెట్రోలో ప్రయాణించడంపై అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హీరో సుదీప్ సింప్లిసిటీని మెచ్చుకుంటూ పోస్టులు పెడుతున్నారు.

ఈ నేపథ్యంలో హైదరాబాద్ మెట్రో సంస్థ స్పెషల్ ట్వీట్ చేసింది. నగర మెట్రో ఓ ప్రత్యేక ప్రయాణికుడిని స్వాగతించిందని ట్వీట్‌లో వెల్లడించింది. 'సూపర్ స్టార్ కిచ్చా సుదీప్ హైదరాబాద్ మెట్రోలో ప్రయాణించారు. హైదరాబాద్ మెట్రో ఒక ప్రత్యేక ప్రయాణికుడిని స్వాగతించింది.

నగరానికి వచ్చిన సుదీప్ తనకు ఇష్టమైన రవాణా మార్గాన్ని ఎంచుకున్నారు. తెరపై బ్లాక్ బస్టర్ ప్రదర్శనల నుండి క్రికెట్ మైదానంలో శక్తివంతమైన కెప్టెన్ వరకు... సుదీప్ ఉనికి మెట్రోను వెలిగించింది. తోటి ప్రయాణికుల రైడ్‌ను మరింత ఉత్తేజపరిచింది. అవాంతరాలు లేని కనెక్టివిటీ, ఇబ్బంది లేని ప్రయాణ అనుభవంతో హైదరాబాద్ మెట్రో సెలబ్రిటీలు, పౌరులకు ఇష్టమైన ఎంపికగా కొనసాగుతో ంది.' అని హైదరాబాద్ మెట్రో ట్వీట్ చేసింది.

కాగా, ప్రస్తుతం సెలబ్రిటీ క్రికెట్ లీగ్ 11వ సీజన్ నడుస్తోంది. కిచ్చా సుదీప్ కర్ణాటక బుల్డోజర్స్ టీమ్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నారు. రేపు (ఫిబ్రవరి 14) ఉప్పల్ స్టేడియం వేదికగా చెన్నై రైనోస్ టీమ్‌తో కర్ణాటక బుల్డోజర్స్ తలపడనుంది. ఈ మ్యాచ్‌లకు కట్టుదిట్టమైన భద్రత కల్పిస్తున్నట్టు రాచకొండ సీపీ సుధీర్‌బాబు వెల్లడించారు. ఈనెల 14, 15 తేదీలలో మ్యాచ్‌లు జరుగుతుండగా.. 15న జరగనున్న మ్యాచ్‌లో తెలుగు వారియర్స్, చెన్నై రైనోస్ తలపడనున్నాయి.

# వేలంలో రూ.41 కోట్లు పలికిన ఒంగోలు గిత్త..

ఒంగోలు ఆవుకు భారీ ధర రావడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. ఇంటర్నేషనల్ మార్కెట్‌లో మన ఒంగోలు గిత్త రికార్డు ధర పలకడం పట్ల ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఒంగోలు ఆవుల జన్యువులు, బలానికి ప్రసిద్ధి చెందాయని పేర్కొన్నారు. ఒంగోలు జాతి ఆవులను పరిరక్షించేందుకు ఏపీ ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

ఇటీవల ధర విషయంలో ఒంగోలు ఆవు ప్రపంచ రికార్డులను తిరగరాసిన విషయం తెలిసిందే. ఆ ఒంగోలు గిత్తకు వేలం నిర్వహించగా.. గతంలో ఎన్నడూ లేని విధంగా ఏకంగా రూ.41 కోట్లకు అమ్ముడుపోయింది. బ్రెజిల్‌లో నిర్వహించిన ఈ వేలంలో ఒంగోలు గిత్తకు భారీ ధర పలకడంతో అందరూ ఆశ్చర్యపోయారు. ఈ క్రమంలోనే తాజాగా బ్రెజిల్‌లో ఒంగోలు ఆవు రూ.41 కోట్లు పలకడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. ప్రపంచ వేదికపై ఒంగోలు ఆవు సత్తా చాటిందని కొనియాడారు.

అంతర్జాతీయ మార్కెట్‌లో ఒంగోలు ఆవు రూ.41 కోట్లు పలకడం సాధారణ విషయం కాదని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ ఘటనతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పశుసంవర్ధక వారసత్వం.. ప్రపంచ దేశాలకు తెలిసిందని చంద్రబాబు తెలిపారు. ఒంగోలు గిత్తలు ఉన్నత జన్యువులు, బలానికి ఎంతో ప్రసిద్ధి చెందాయని ఈ సందర్భంగా సీఎం గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ ఒంగోలు జాతి ఆవులను రక్షిస్తూ పాడి రైతులను ఆదుకోవడానికి ఎల్లప్పుడూ కృషి చేస్తోందని వెల్లడించారు.

తెల్లటి శరీరం.. చలి, వేడిని తట్టుకునే తత్వం ఒంగోలు గిత్తల సొంతం. మూపురంతోనే చూపరులను ఆకట్టుకునే ఈ ఒంగోలు ఆవులు.. రంకెల్లో రాజసం కనిపిస్తూ ఉంటుంది. ఒంగోలు జాతి పశువుల పేరు చెప్పగానే జంతు ప్రేమికుల్లో తెలియని సంతోషం కనిపిస్తూ ఉంటుంది. ఈ ఒంగోలు గిత్తలకు పుట్టినిల్లు ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా కావడం గమనార్హం. ఈ నేపథ్యంలోనే ఒంగోలు గిత్త కారణంగా.. ఆంధ్రప్రదేశ్ పేరు ప్రపంచవ్యాప్తంగా మారుమోగిపోతోంది. బ్రెజిల్‌లో ఇటీవల నిర్వహించిన ఒక వేలంలో ఒంగోలు జాతికి చెందిన వియాటినా-19 అనే ఆవు ఏకంగా రూ.41 కోట్ల ధర పలికి.. ప్రపంచ రికార్డును సృష్టించింది.

ఈ ఒంగోలు ఆవులు చాలా పెద్దవిగాను, బలిష్టంగానూ ఉంటాయి. వీటికి చక్కగా మచ్చిక అయ్యే గుణం ఉంటుంగి. ఇక ఈ ఒంగోలు జాతి పశువులు మంచి ఎముక పుష్టిని కలిగి ఉండి.. ఏపుగా పెరుగుతాయి. ఆహారం, వాతావరణం, భూసారం అనుకూలించడంతో ఎలాంటి ప్రతికూల పరిస్థితులనైనా తట్టుకుని నిలబడగలిగే రోగ నిరోధక శక్తి ఈ ఒంగోలు జాతి ఆవుల సొంతం. బరువులు లాగడం, పాల ఉత్పత్తులకు ప్రపంచంలో ఈ ఒంగోలు జాతి పశువులకు పోటీ మరో జాతి లేదని చెబుతారు. వ్యవసాయం చేయడంలో ఒంగోలు జాతి గిత్తలు బాగా పనిచేస్తాయని పేరు సంపాదించాయి.

# డ్వాక్రా మహిళలు వరల్డ్ రికార్డ్ కోసం..



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డ్వాక్రా మహిళతో వినూత్న కార్యక్రమాన్ని ప్లాన్ చేసింది. మార్చి 8న మహిళాదినోత్సవం రోజున గిన్నీ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ నెలకొల్పేందుకు సిద్ధమయ్యారు. మార్చి 8వ తేదీన రాష్ట్రంలో డ్వాక్రా మహిళలందరూ కలిసి ఒకే రోజు కోటి రూపాయల విలువైన వస్తువులు అమ్మేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో డ్వాక్రా మహిళలు ప్రపంచ రికార్డు నెలకొల్పేందుకు సిద్ధమయ్యారు. వచ్చే నెల 8న (మార్చి 8న) మహిళా దినోత్సవం రోజు రూ.కోటి విలువైన పొదుపు సంఘాల వస్తువులను ఆన్‌లైన్‌లో అమ్మి రికార్డ్ సృష్టించాలని ప్రభుత్వం భావిస్తోంది. డ్వాక్రా మహిళల శక్తిని ఈ ప్రపంచానికి చాటి చెప్పడమే లక్ష్యంగా.. ఒకేరోజు రూ.కోటి విలువైన వస్తువుల్ని అమ్మితే రికార్డ్ ఖాయమని చెబుతున్నారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

డ్వాక్రా మహిళలు బుట్టలు, బొమ్మలు, గాజులు, అలంకరణ సామాగ్రి, గృహోపకరణాలు వంటి ఆకర్షణీయమైన వస్తువులను ఆన్‌లైన్‌లో విక్రయిస్తున్న సంగతి తెలిసిందే. పొదుపు సంఘాల మహిళలు తయారు చేసిన ఈ ఉత్పత్తులు నాణ్యంగా ఉండటంతో పాటుగా తక్కువ ధరకే వస్తుండటంతో ఆన్‌లైన్‌లో ఆదరణ పెరిగింది. రాష్ట్రంలో లక్షలాది మంది మహిళలు బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీకే రుణాలు తీసుకుని వివిధ వస్తువుల తయారీ యూనిట్లు ఏర్పాటు చేసుకున్నారు. ఆన్‌లైన్ ద్వారా వస్తువుల్ని అమ్మి ఆదాయాన్ని పొందుతున్నారు. ఈ కామర్స్ వేదికగా అమ్మకాలను ప్రభుత్వం కూడా ప్రోత్సహిస్తోంది.

ఇలా ఆన్‌లైన్ ద్వారా జరిగే ఈ లావాదేవీల్ని లెక్కించి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ సృష్టించాలని ప్రభుత్వం సిద్ధమైంది. ఇప్పటి వరకు ప్రపంచంలో ఎక్కడా స్వయం సహాయక బృందాల మహిళలు ఒకే రోజు రూ.కోటి విలువైన వస్తువులను అమ్మిన రికార్డ్ లేదు. ఆంధ్రప్రదేశ్ మెప్మా ఆధ్వర్యంలో ఆ రికార్డును నెలకొల్పాలని ప్లాన్ చేసింది. మార్చి 8న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో ఆన్‌లైన్ ద్వారా రూ.కోటి లావాదేవీలు జరిపి రికార్డు సృష్టించేలా ఏర్పాట్లు చేస్తున్నారు అధికారులు. మార్చి 8న గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ ప్రతినిధులు రాష్ట్రానికి వచ్చి స్వయంగా పరిశీలించేందుకు అంగీకరించినట్లు మెప్మా అధికారులు తెలిపారు. డ్వాక్రా మహిళలు తయారు చేసిన వస్తువులు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచితే ఉపయోగంగా ఉంటుందంటున్నారు. డ్వాక్రా సంఘాల మహిళలు వివిధ రకాల వస్తువులు తయారు చేస్తున్నారని.. వీటిని గతంలో ఎస్హెచ్జీ, మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించే మేళాలలో విక్రయించేవారంటున్నారు అధికారులు. అదే ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటే దేశంలో ఎక్కడైనా కొనుగోలు చేసే అవకాశం ఉంటుందంటున్నారు. దీని కోసం ఈ కామర్స్ సంస్థలైన రెండు యాప్లతో కనెక్ట్ అయ్యామన్నారు.



# పర్యాటకులకు గుడ్‌న్యూస్..

## చెన్నై-విశాఖ-పుదుచ్చేరిల మధ్య క్రూయిజ్ షిప్,

చెన్నై-విశాఖ-పుదుచ్చేరి మధ్య క్రూయిజ్ నౌక సర్వీసులు నడపనున్నారు. ఈ ఏడాది జూన్, జులై నెలల్లో పర్యాటకుల కోసం కార్డెలియా క్రూయిజ్ నౌక సర్వీసులు అందించనుంది. సముద్రయానం చేసే ప్రయాణికులకు ఒక కొత్త అనుభూతిని కల్పించేందుకు అధికారులు సిద్ధం అయ్యారు. తమిళనాడు రాజధాని చెన్నై నుంచి విశాఖ మీదుగా పుదుచ్చేరి వరకు క్రూయిజ్ నౌకను నడపనున్నారు. మొత్తం 3 విడతల్లో ఈ క్రూయిజ్ నౌక.. సముద్రంలో పర్యాటకులకు ప్రయాణం కల్పించనుంది. బుధవారం విశాఖలో నిర్వహించిన ట్రావెల్ ఏజెంట్ల సమావేశంలో నిర్వాహకులు ఈ విషయాలు వెల్లడించారు. ఇంతకీ ఈ క్రూయిజ్ నౌక షెడ్యూల్ ఏంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం.

మొత్తంగా మూడు సర్వీసులు అందుబాటులో ఉండనున్నట్లు కార్డెలియా క్రూయిజ్ నౌక నిర్వాహకులు తాజాగా వెల్లడించారు. ఎప్పుడెప్పుడు ఎక్కడి నుంచి ఈ కార్డెలియా క్రూయిజ్ నౌక బయల్దేరుతుంది.. ఎప్పుడెప్పుడు, ఎక్కడికి అది ప్రయాణం చేస్తుంది అనే విషయాలను తెలిపారు. జూన్ 30వ తేదీన ఈ కార్డెలియా క్రూయిజ్ నౌక తొలి సర్వీసు ప్రారంభం కానుండగా.. జులై 19వ తేదీతో మూడు సర్వీసులు పూర్తి చేసుకోనుంది. అయితే టికెట్ ధర ఎంత ఉంటుంది అనే విషయాలు మాత్రం నిర్వాహకులు ఇంకా వెల్లడించలేదు.

మొదటి సర్వీసు జూన్ 30వ తేదీన చెన్నైలో ప్రారంభం కానుంది. అక్కడి నుంచి జులై 2వ తేదీ వరకు కార్డెలియా క్రూయిజ్ షిప్ విశాఖకు చేరుకోనుంది. అనంతరం జులై 2వ తేదీన విశాఖలో బయలుదేరి జులై 4వ తేదీన పుదుచ్చేరికి చేరనుంది. తిరుగు ప్రయాణంలో జులై 4వ తేదీన పుదుచ్చేరిలో బయలుదేరి.. ఆ తర్వాతి రోజు అంటే జులై 5వ తేదీన చెన్నైకి చేరుకుంటుంది.

కార్డెలియా క్రూయిజ్ షిప్ రెండో సర్వీస్ జులై 7వ తేదీన చెన్నైలో బయలుదేరనుంది. జులై 9వ తేదీ విశాఖకు చేరుకుని.. అక్కడి నుంచి జులై 11వ తేదీన పుదుచ్చేరికి చేరనుంది. అక్కడి నుంచి తిరుగురు ప్రయాణంలో జులై 12వ తేదీన చెన్నైకి వెళ్తుంది. మూడో సర్వీసు జులై 14వ తేదీన చెన్నైలో ప్రారంభం కానుంది. అక్కడి నుంచి జులై 16వ తేదీన విశాఖకు చేరుకుని.. అక్కడి నుంచి జులై 18వ తేదీన పుదుచ్చేరికి చేరనుంది. తిరుగు ప్రయాణంలో భాగంగా జులై 19వ తేదీన చెన్నైకి చేరుకోనుంది. విశాఖలో బుధవారం ట్రావెల్ ఏజెంట్లు నిర్వహించిన సమావేశంలో నిర్వాహకులు ఈ వివరాలను వెల్లడించారు. సముద్ర ప్రయాణాన్ని ఎంజాయ్ చేయాలని భావించే పర్యాటకుల కోసం ఈ సర్వీసులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

ఇక అతిపెద్ద క్రూయిజ్ నౌక కార్డెలియాలో సముద్రంలో ప్రయాణం చేసేందుకు అనేక మంది పర్యాటకులు ఆసక్తి చూపుతున్నట్లు నిర్వాహకులు చెబుతున్నారు. గతంలో విశాఖ తీరానికి చేరుకున్న క్రూయిజ్ నౌకలను చూసేందుకు భారీగా పర్యాటకులు ఎగబడి వచ్చిన విషయం తెలిసిందే.

# కాకినాడలో కేరళ సీబీఐ అధికారులు..

కేరళకు చెందిన సీబీఐ అధికారులు కాకినాడకు వచ్చారు.. ఓ ఆర్మీ అధికారి మిస్సింగ్ మిస్టరీ కేసులో విచారణలో భాగంగా అక్కడికి వెళ్లారు. 2023లో ఆర్మీ ఆఫీసర్ కనిపించకుండా పోయారు.. అయితే ఆయన కనిపించకుండా పోయిన సమయంలోనే సామర్లకోట రైల్వే స్టేషన్ దగ్గర ఓ డెడ్‌బాడీ దొరికింది. అయితే ఆ మృతదేహం ఎవరనేది తెలియకపోవడంతో పోలీసులు శ్మశానంలో పూడ్చి పెట్టారు. ఇప్పుడు సీబీఐ అధికారులు ఆ మృతదేహాన్ని బయటకు తీసి డీఎన్ఏ టెస్ట్‌ల కోసం శాంపిల్స్ సేకరించారు.

కేరళ సీబీఐ అధికారులు కాకినాడ వచ్చారు.. రెండేళ్ల క్రితం పూడ్చి పెట్టిన ఓ మృతదేహాన్ని గుర్తించే పనిలో ఉన్నారు. అసలు ఏం జరిగిందని ఆరా తీస్తే అసలు సంగతి తెలిసింది. కేరళలోని పతనంతిట్ట జిల్లా కోడుమాన్‌కు చెందిన కె శశాంక్ మిలటరీలో ఎస్ఐ స్థాయి అధికారిగా ఉన్నారు.. అరుణాచల్‌ప్రదేశ్‌లో విధులు నిర్వహిస్తున్నారు. శశాంక్ 2023 ఆగస్టు 22న సెలవుపై ఇంటికి వెళ్లారు.. సెలవుల్ని మరో 37 రోజులు పొడిగించుకోవాలని భావించారు. అదే ఏడాది అక్టోబర్ 19న తిరిగి విధులకు హాజరయ్యేందుకు వెళ్లారు. మళ్లీ 2023 నవంబర్‌లో అసోంలో గౌహతి ఎక్స్‌ప్రెస్ ఇంటికి బయల్దేరారు.

ఇంతలో ఏం జరిగిందో ఏమో.. 2023 నవంబరు 27వ తేదీన చెన్నై రైల్వేస్టేషన్ నుంచి శశాంక్ భార్య కుమారికి ఫోన్ వెళ్లింది. చెన్నై రైల్వే స్టేషన్ సమీపంలో లగేజీ బ్యాగ్ కనిపించిందని చెప్పారు. నవంబర్ 25 రాత్రి కాకినాడ జిల్లా సామర్లకోట రైల్వేస్టేషన్‌లో రైలు నుంచి జారిపడి ఒకరు చనిపోయారు.. ఈ ప్రమాదంపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మృతదేహాన్ని మూడు రోజుల పాటు కాకినాడ జీజీహెచ్ మార్చురీలో ఉంచగా.. అతడి వివరాల కోసం ఆరా తీసినా ఎలాంటి సమాచారం దొరకలేదు. దీంతో కాకినాడలోని శ్మశానవాటికలో మృతదేహాన్ని పూడ్చిపెట్టారు.

ఇంతలో శశాంక్ కుమారుడు శ్రీజిత్ ఫిర్యాదుతో కేరళ హైకోర్టు స్పందించింది.. శంకరన్ అదృశ్యం వెనుక మిస్టరీని కనిపెట్టాలని ఈ కేసును సీబీఐకి అప్పగించింది. 2024 డిసెంబరు 5వ తేదీ నుంచి సీబీఐ చేపట్టింది.. అయితే కాకినాడలోని శ్మశానంలో పూడ్చి పెట్టింది శశాంక్ మృతదేహమనే అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ క్రమంలో సీబీఐ వివరాలను ఆరా తీసి.. నలుగురు అధికారుల టీమ్ కాకినాడ వచ్చింది. కాకినాడలోని శ్మశానంలో పూడ్చిపెట్టింది శంకరన్ మృతదేహమా కాదా అని గుర్తించేందుకు.. అర్బన్ ఎమ్మార్వో జితేంద్ర సమక్షంలో శశాంక్ డీఎన్ఏ కోసం తవ్వకాలు చేపట్టారు. అక్కడ శాంపిల్స్ సేకరించి డీఎన్ఏ పరీక్షల కోసం పంపించారు. ఆ రిపోర్టులు వస్తే కానీ శశాంక్ మిస్సింగ్ మిస్టరీ తేలేలా లేదు.

# శ్రీవారి సేవలో తండేల్ చిత్ర బృందం



శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని 'తండేల్' చిత్రబృందం దర్శించుకుంది.శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని 'తండేల్' చిత్రబృందం దర్శించుకుంది. గురువారం ఉదయం స్టార్ నటులు నాగచైతన్య, సాయిపల్లవి, దర్శకుడు చందూ మొండేటి, నిర్మాతలు అల్లు అరవింద్, బన్నీ వాసు తదితరులు శ్రీవారి సేవలో పాల్గొన్నారు. ఉదయం ఆలయానికి చేరుకున్న వీరికి తితిదే అధికారులు ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. 'తండేల్' చిత్రం విజయం సందర్భంగా తామంతా తిరుమలకు వచ్చినట్లు చందూ మొండేటి తెలిపారు. కాగా, టాలీవుడ్ మూవీ లవర్స్‌తో అక్కినేని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న తండేల్ ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైన విషయం తెలిసిందే. అక్కినేని నాగచైతన్య సాయిపల్లవి హీరోహీరోయిన్లుగా తెరకెక్కిన ఈ మూవీకి చందూ మొండేటి దర్శకత్వం వహించారు. 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా వచ్చిన తండేల్ చిత్రాన్ని గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మించారు. ఈ మూవీకి రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించారు.

# వైసీపీ నేత వల్లభనేని వంశీ అరెస్టు..



గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీని ఏపీ పోలీసులు అరెస్టు చేశారు. రాయదుర్గం పోలీసుల సహకారంతో హైదరాబాద్‌లో ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. వంశీని హైదరాబాద్ నుంచి విజయవాడకు పోలీసులు తరలిస్తున్నారు.

గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీని ఏపీ పోలీసులు అరెస్టు చేశారు. రాయదుర్గం పోలీసుల సహకారంతో హైదరాబాద్‌లో ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. వంశీని హైదరాబాద్ నుంచి విజయవాడకు పోలీసులు తరలిస్తున్నారు.

వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో గన్నవరంలోని టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి జరిగింది. వైసీపీకి చెందిన పలువురు నాయకులు టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి చేసి.. అక్కడి ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు. దీనిపై కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. టీడీపీ నాయకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేశారు. ఇందులో వల్లభనేని వంశీని కూడా అప్పట్లోనే నిందితుడిగా చేర్చారు. అయితే ఈ కేసులో తనను అరెస్టు చేయకుండా ఉండేదుకు ముందస్తు బెయిల్‌ను కూడా వంశీ తీసుకున్నారు.

ఈ నేపథ్యంలోనే ముందస్తు బెయిల్ ఉండగా తనను ఎలా అరెస్టు చేస్తారని ఏపీ పోలీసులను వల్లభనేని వంశీ ప్రశ్నించారు. అయితే టీడీపీ కేంద్ర కార్యాలయంపై జరిగిన కేసులో అరెస్టు చేయడం లేదని పోలీసులు తెలిపారు. మరో కేసులో అరెస్టు చేస్తున్నామని వివరించారు. కాగా, టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడిపై కంప్యూటర్ ఆపరేటర్ సత్యవర్ధన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అయితే తాజాగా సత్యవర్ధన్ కేసు వెనక్కి తీసుకున్నాడు. సత్యవర్ధన్‌ను వంశీ అనుచరులు బెదిరించడంతోనే కేసు వెనక్కి తీసుకున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే వంశీపై విజయవాడ పటమట పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలోనే వల్లభనేని వంశీ ఇంటికి పోలీసులు నోటీసులు అంటించారు. బీఎన్ఎస్ సెక్షన్ 140(1), 308, 351(3), రెడ్ విత్ 3(5) కింద కేసులు నమోదు చేశారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కింద కూడా కేసులు నమోదు చేశారు.

**టీడీపీ కేంద్ర కార్యాలయంపై జరిగిన కేసులో అరెస్టు చేయడం లేదని పోలీసులు తెలిపారు. మరో కేసులో అరెస్టు చేస్తున్నామని వివరించారు. కాగా, టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడిపై కంప్యూటర్ ఆపరేటర్ సత్యవర్ధన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అయితే తాజాగా సత్యవర్ధన్ కేసు వెనక్కి తీసుకున్నాడు. సత్యవర్ధన్‌ను వంశీ అనుచరులు బెదిరించడంతోనే కేసు వెనక్కి తీసుకున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే వంశీపై విజయవాడ పటమట పోలీసులు కేసు నమోదు చేశారు.**

# ఏపీలో మనుషులకు బర్డ్‌ఫ్లూ సోకిందని వార్తలు..



బర్డ్‌ఫ్లూపై ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న ప్రచారంపై మంత్రి అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బర్డ్‌ఫ్లూపై కొన్ని పత్రికలు, మీడియా, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వార్తలపై మండిపడ్డారు. ఏపీలో మనుషులకు బర్డ్‌ఫ్లూ సోకిందని వస్తున్న వార్తల్లో నిజం లేదని తేల్చి చెప్పారు. ఇలా ప్రజలు భయాందోళనలకు గురయ్యేలా వార్తలు రాస్తే కఠిన చర్యలు తప్పవని మంత్రి అచ్చెన్నాయుడు తీవ్ర హెచ్చరికలు చేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం బర్డ్‌ఫ్లూ ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురి చేస్తోంది. మరీ ముఖ్యంగా ఉమ్మడి తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల్లో బర్డ్ ఫ్లూతో లక్షల్లో కోళ్లు చనిపోయాయి. ఆ జిల్లాల్లో కోళ్లకు సంబంధించిన శాంపిల్స్ తీసి భోపాల్‌కు పంపించి.. అక్కడ ల్యాబ్‌లో పరీక్షలు చేయగా బర్డ్‌ఫ్లూ అని తేలింది. దీంతో ఆ జిల్లాల్లోని మిగిలిన కోళ్లు, కోడిగుడ్లను పూడ్చివేశారు. అయితే తాజాగా ఏలూరు జిల్లా ఉంగుటూరులో మనుషుల్లో బర్డ్‌ఫ్లూ గుర్తించారని వస్తున్న వార్తలపై ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. అవన్నీ తప్పుడు వార్తలు అని కొట్టిపారేశారు. బర్డ్‌ఫ్లూపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. చికెన్, గుడ్లు తినడానికి జనం భయపడుతున్నారన్న వార్తలపై మంత్రి స్పందించారు. బాగా ఉడికించిన చికెన్, గుడ్లను తింటే ఎలాంటి ప్రమాదం ఏమీ లేదని మంత్రి అచ్చెన్నాయుడు తేల్చి చెప్పారు. బర్డ్‌ఫ్లూపై నిత్యం సమీక్షలు జరుపుతున్నట్టు చెప్పారు. తాజాగా ఏపీ సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. కొన్ని పత్రికలు, మీడియా, సోషల్ మీడియా బర్డ్‌ఫ్లూ విషయంలో రాస్తున్న వార్తలు.. ప్రజల్లో తీవ్ర భయాందోళనలను గురి చేస్తున్నాయని పేర్కొన్నారు. బర్డ్‌ఫ్లూ విషయంలో ప్రజలను భయాందోళనకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నా యుడు హెచ్చరించారు. తాజాగా ఉంగుటూరులో ఒకరికి బర్డ్‌ఫ్లూ సోకిందని ఒక పత్రికలో వార్త రాశారని.. ఇలాంటి తప్పుడు వార్తల కారణంగా ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతారని మంత్రి తెలిపారు. బర్డ్‌ఫ్లూపై శాస్త్రవేత్తలు, కేంద్ర ప్రభుత్వంతో నారా చంద్రబాబు నాయుడు చర్చలు జరుపుతున్నారని వివరించారు. బర్డ్‌ఫ్లూపై కేంద్ర ప్రభుత్వం, శాస్త్రవేత్తలు ఇచ్చిన మార్గదర్శకాలను పాటిస్తున్నామనిని తెలిపారు.

# 2027లో జమిలి ఎన్నికలు



2027లో జమిలి ఎన్నికలు రాబోతున్నాయని కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ వెల్లడించారు. ఢిల్లీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఢిల్లీ వచ్చి కాసేపు అటూ ఇటూ తిరిగితే రాజకీయ రహస్యం తెలిసిపోయిందని తెలిపారు.

2027లో జమిలి ఎన్నికలు రాబోతున్నాయని కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ వెల్లడించారు. ఢిల్లీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఢిల్లీ వచ్చి కాసేపు అటూ ఇటూ తిరిగితే రాజకీయ రహస్యం తెలిసిపోయిందని తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఉత్తుత్తి మాటలు ఆపి విశాఖ ఉకు ఫ్యాక్టరీకి గనులు కేటాయించాలని డిమాండ్ చేశారు. బ్యాంకుల్లో ఉన్న లక్షల కోట్ల దేశ సంపదనంతా గుజరాతీలకు, మార్వాడీలకు రుణాలుగా ఇస్తున్నాయని మండిపడ్డారు.

# ఏపీలో పేదలకు మరో శుభవార్త..

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేదల ఇళ్ల నిర్మాణం కోసం కీలక నిర్ణయం తీసుకుంది. ఓవైపు ప్రభుత్వానికి ఆర్థిక కష్టాలు వెంటాడుతున్నా సరే.. పేదలకు భరోసా ఇచ్చే దిశగా అడుగులు వేస్తున్నారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా కాలనీల్లో అసంపూర్తిగా నిలిచిపోయిన ఇళ్లను పూర్తి చేసేందుకు ఆదివాసీ గిరిజనులకు రూ.లక్ష ప్రకటించారు. అలాగే ఎస్టీలకు రూ.75 వేలు, ఎస్సీలకు రూ.50 వేలు, చేనేతలకు రూ.50 వేల చొప్పున అదనపు సాయం అందిస్తామన్నారు. చంద్రబాబు నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 4.05 లక్షలమందికి లబ్ధి దక్కనుంది. ఏపీ ప్రభుత్వం వీరికి సాయం అందించేందుకు రూ.2,402 కోట్లు ఖర్చు చేస్తోంది.

గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో చేపట్టి అసంపూర్తిగా ఉన్న ఇళ్లను నిర్మించడంతో పాటుగా.. పీఎంఏవై 2.0 కింద మార్చి నుంచి కూటమి ప్రభుత్వం చేపట్టబోయే ఇళ్ల నిర్మాణాలకు ఈ అదనపు సాయం వర్తిస్తుంది. గత ప్రభుత్వం జగనన్న కాలనీల పేరుతో 18.64 లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టగా.. వీటిలో 12.88 లక్షల ఇళ్లను అలాగే వదిలేసింది. 7.35 లక్షల ఇళ్ల నిర్మాణం వివిధ దశల్లో ఉన్నాయి.. 5.53 లక్షల ఇళ్లకు కనీసం పునాది కూడా వేయలేదు. గత ఐదేళ్లు కేంద్రం ఇస్తున్న రూ.1.50 లక్షలు (ఉపాధి హామీ పథకం కింద మరో రూ.30 వేలు)కు అదనంగా ఎస్సీ, ఎస్టీ, చేనేతలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున చెల్లించాలని చెప్పినా పట్టించుకోలేదనే విమర్శలు ఉన్నాయి.

రాష్ట్రవ్యాప్తంగా 7.35 లక్షల ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయి.. వీటిలో 4.05 లక్షలమంది ఎస్సీ, ఎస్టీ, ఆదివాసీ, చేనేతలు ఉన్నట్లు గుర్తించారు. వీరిలో ఎస్సీలు 2.83 లక్షలమంది ఉంటే.. ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున రూ.1,418 కోట్లు వ్యయం అవుతుంది. ఎస్టీలు 76వేల750మంది ఉంటే.. వీరికి రూ.75 వేల చొప్పున చెల్లించేందుకు రూ.575 కోట్లు అవుతుంది. ఆదివాసీ గిరిజనులు 36వేల620 మంది ఉంటే.. రూ.లక్ష చొప్పున చెల్లింపునకు రూ.366 కోట్లు అవుతుంది. 8,494 మంది చేనేతలు ఉన్నారు.. వీరు తమ ఇంటి నిర్మాణంలో మగ్గం కోసం మరో గది అదనంగా నిర్మాణానికి ఆర్థిక సహకారం అందించాలని కోరారు. దీంతో వారికి అదనంగా రూ.50 వేల చొప్పున సాయం అందిస్తామని ప్రభుత్వం తెలిపింది. దీనికోసం రూ. 42.47 కోట్లు వ్యయం అవుతుంది. రాష్ట్రంలో ఇప్పిటికీ ఇళ్ల నిర్మాణం చేపట్టని 5.53 లక్షల మంది ముందుకు వస్తే వారికి కూడా ఈ అదనపు సాయాన్ని వర్తింపచేసే అవకాశం ఉంది.

# పిల్లల్ని ఇలా పెంచితే.. బెస్ట్ పేరెంట్స్ మీరే





పిల్లల పెంపకం సులభమైన విషయం కాదు. పిల్లల భవిష్యత్తు గురించిన చాలా విషయాలు తల్లిదండ్రుల ఆలోచనలు, ఆచరణ, పెంపకంపైనే ఆధారపడి ఉంటాయి. తల్లిదండ్రులు పిల్లల్ని.. సరైన దారిలో నడిపించడంతో పాటు.. వారిని బాధ్యతాయుతంగా తీర్చిదిద్దాలి. పిల్లల మంచిగా పెంచడానికి ఎలాంటి టిప్స్ ఫాలో అవ్వాలో ఈ స్టోరీలో చూద్దాం.

ఫ్రెండ్లీగా ఉండండి.. చాలామంది తల్లిదండ్రులు వారి పిల్లలతో ఫ్రెండ్లీగా ఉండరు. వాళ్లమీద యజమాయిషీ చేయిస్తూ ఉంటారు. తల్లిదండ్రులు, పిల్లల మధ్య స్నేహపూర్వకమైన వాతావరణం ఉండదు. కొంతమంది పిల్లలు వాళ్ల సమస్య గురించి చెప్పినా కసురుకుంటూ ఉంటారు. దీంతో చిన్నారులు వారి మనసులోని భావాలను తల్లిదండ్రులతో పంచుకోవడానికి ఇష్టపడరు. ఇలాంటి వాతావరణం కుటుంబ సభ్యుల మధ్య ఉండటం అంత మంచిది కాదు. అందుకే ఇంట్లో ఎప్పుడూ స్నేహపూర్వకమైన, సరదాలతో కూడిన వాతావరణం ఉండేలా తల్లిదండ్రులు చూసుకోవాలి. అలాగని పూర్తిగా వారికి స్వేచ్ఛనివ్వమని కాదు. వారికి స్నేహహస్తాన్ని అందిస్తూనే.. తప్పు చేస్తున్నప్పుడల్లా హెచ్చరిస్తుండాలి.

అరవొద్దు.. పిల్లలకు కొన్నిసార్లు చిన్న చిన్న పనులు చేయమని చెప్తుంటాం. వారు ఆ పనులు చేయకపోతే తిట్టడం, కొట్టడం, అరవడం చేస్తే పిల్లలు ఇంకా మొండిగా తయారవుతారు. ఆప్యాయంగా దగ్గరకి పిలుచుకుని చెప్తే పిల్లలు మాట వింటారు.

వేరేవాళ్లతో పోల్చవద్దు.. చాలామంది తల్లిదండ్రులు వారి పిల్లలను వేరే పిల్లలతో పోలుస్తారు. ఇలా చేస్తే.. వాళ్లు నెగటివ్‌గా ఎఫెక్ట్ అవుతుంటారు. మీ పిల్లల్లో ఉన్న ప్రత్యేక లక్షణాలను తెలుసుకోండి. వాటిని మెరుగుపరచడానికి కావలసిన తోడ్పాటు అందించండి. ఇతరులతో పోల్చకండి. మీ పిల్లలు అందరికంటే ప్రత్యేకమైన వారిని గుర్తించండి.

ఒత్తిడి పెట్టవద్దు.. కొందరు తల్లిదండ్రుల వారి పిల్లలపై లక్ష్యాలు, ఆశయాలను బలవంతంగా రుద్దుతుంటారు. ఇలాంటి వాతావరణంలో పెరిగే చిన్నారులు తీవ్రమైన ఒత్తిడికి గురవుతుంటారు. ఫలితంగా వారు చేయాలనుకున్న వాటిని చేయలేకపోతుంటారు. అంతేకాదు.. ఒత్తిడి కారణంగా వాళ్లలో క్రియేటివిటీ పోతుంది. వాళ్ల ఆసక్తిని గుర్తించి, వారిని ఎంకరేజ్ చేయాలి.

# మీ కళ్లు బాగా కనిపిస్తాయి..!

మనిషికి కంటిచూపు చాలా ముఖ్యమని మనకు తెలుసు. కానీ, డిజిటల్ జనరేషన్‌లో దృష్టి సమస్యలు ఎక్కువ అవుతున్నాయి. వయస్సు మీద పడే కొద్దీ.. రావాల్సిన ఇబ్బందులు చిన్నవయస్సు లోనే వచ్చేస్తున్నాయ్.

దేశంలో ప్రతి వందమంది చిన్నారుల్లో ఇద్దరి నుంచి ఐదుగురి వరకు కంటి సమస్యలతో బాధపడుతున్నట్లు, గ్రామీణ ప్రాంతాల్లో కంటే పట్టణాల్లోనే వీరి సంఖ్య ఎక్కువగా ఓ సర్వేలో తేలింది. ఈ ప్రపంచ దృష్టి దినోత్సవం.. ప్రతి ఏడాది అక్టోబర్ రెండో గురువారం నాడు దృష్టి దినోత్సవం నిర్వహిస్తుం టారు. కంటి ఆరోగ్యం, దృష్టి సంరక్షణపపపై అవగాహన పెంచ డానికి ఇది జరుపుతారు. ఈ నేపథ్యంలో.. కంటి ఆరోగ్యానికి హాని చేసే అలవాట్లు, కంటిని సంరక్షించే అలవాట్ల గురించి ఈ స్టోరీలో చూద్దాం.

ఆరోగ్యకరమైన ఆహారం.. కంటి ఆరోగ్యాన్ని రక్షించుకోవడానికి పోషకాలు పుష్కలంగా ఉండే ఆహారం తీసుకోవాలి. ముఖ్యంగా విటమిన్ వంటి యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహారాలు తీసుకోండి. ఇవి వయస్సు-సంబంధిత మచ్చల క్షీణత, కంటిశుక్లం వంటి అనారోగ్యాల ముప్పును తగ్గించడానికి సహాయపడుతుంది.

ప్రశాంతంగా నిద్రపోండి.. కంటి ఆరోగ్యాన్ని రక్షించుకోవడానికి ప్రశాంతమైన నిద్ర చాలా అవసరం. నిద్రను నిర్లక్ష్యం చేస్తే.. కళ్లు పొడిబారడం, కంటి సమస్యలు, దృష్టి సమస్యలు ఎదురవుతాయి.



రెగ్యులర్ కంటి పరీక్షలు చేయించుకోండి.. మీ కళ్లను ఆరునెలలకు, ఏడాదికి ఒకసారైన వైద్య పరీక్షలు చేయించుకోవాలి. దీంతో కంటి సమస్యలు, దృష్టి సమస్యలను ముందుగానే గుర్తించచ్చు.

సరిపడా నీళ్లు తాగండి..కళ్లను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి, సరిపడా నీళ్లు తాగడం చాలా ముఖ్యం. హైడ్రేట్‌గా ఉండే.. కళ్లు పొడిబారవు, కంటి లూబ్రికేషన్‌ను మెయింటేన్ చేయవచ్చు. మీ కళ్లను రక్షించుకోవడానికి రోజుకు.. కనీసం 8 గ్లాసుల నీళ్లు తాగాలి.

సన్‌గ్లాసెస్ పెట్టుకోండి.. బయటకు వెళ్లినప్పుడు మీ కళ్లను యూవీ కిరణాల నుంచి సంరక్షించుకోవడానికి.. సన్ గ్లాసెస్ పెట్టుకోండి. తద్వారా, సూర్యరశ్మి వలన కలిగే కంటిశుక్లం, కంటి సమస్యల ముప్పును తగ్గిస్తుంది.

స్క్రీన్‌కు బ్రేక్ ఇవ్వండి.. ఎక్కువసేపు స్క్రీన్‌లను చూస్తూ ఉండటం వలన డిజిటల్ కంటి ఒత్తిడి, కళ్లు పొడిబారడం, దృష్టి సమస్యలకు కారణమవుతుంది. మీ కళ్లకు విశ్రాంతి ఇవ్వడానికి డిజిటల్ స్క్రీన్‌లకు కొంత బ్రేక్ ఇవ్వండి.

పరిశుభ్రత పాటించండి.. మురికి చేతులతో మీ కళ్లను తాకవద్దు. అపరిశుభ్రంగా ఉన్న చేతులతో కళ్లు తాగితే కంటి ఇన్ఫెక్షన్ల ముప్పు పెరుగుతుంది.




వీటికి దూరంగా ఉండండి.. స్మోకింగ్‌కు దూరంగా ఉండండి.. స్మోకింగ్ కంటిశుక్లం, మచ్చల క్షీణత, కంటి సమస్యల ముప్పు పెంచుతుంది. ధూమపానం.. కళ్లను పొడిబారేలా చేస్తుంది. కంటి ఆరోగ్యానికి హాని చేస్తుంది.

కళ్లను రుద్దొద్దు.. తరచుగా కళ్లను రుద్దడం వల్ల చికాకు, మంట వంటి సమస్యలు ఎదురవుతాయి. దీని కారణంగా.. కార్నియాకు హాని కలిగే ప్రమాదం ఉంది. కళ్లను తరచూ రద్దితే.. కళ్లు పొడిబారడం, కండ్లకలక, కంటి సమస్యలను తీవ్రతరం చేస్తుంది.

కాంటాక్ట్ లెన్స్ పరిశుభ్రత పాటించకపోతే.. కాంటాక్ట్ లెన్స్‌లను సరిగ్గా శుభ్రం చేయకపోవడం, వాటిని జాగ్రత్తగా చూసుకోవడం వల్ల కంటి ఇన్ఫెక్షన్‌లు, కార్నియల్ అల్సర్‌లు, మీ కంటి చూపును దెబ్బ తీసే ప్రమాదం ఉంది.

లక్షణాలను నిర్లక్ష్యం చేస్తే.. అస్పష్టమైన దృష్టి, కంటి నొప్పి, దృష్టిలో ఆకస్మిక మార్పులు వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేస్తే.. అవసరమైన వైద్య సంరక్షణను ఆలస్యం అయ్యే ప్రమాదం ఉంది. ఇది మీ కంటి అనారోగ్యాన్ని మరింత తీవ్రతరం చేస్తుంది.

స్క్రీన్ టైమ్ ఎక్కువ వద్దు.. కంప్యూటర్‌లు, ఫోన్‌లు, టాబ్లెట్‌లు వంటి డిజిటల్ స్క్రీన్‌లు ఎక్కువగా చూస్తే.. కంటి ఒత్తడి, కళ్లు పొడిబారడం, దృష్టి సమస్యలు ఎదరవుతాయి. మీ కంటి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవడానికి.. వాటికి దూరంగా ఉండటం మేలు.

# ఇంట్లో ఫ్యాన్‌ని ఈజీగా ఇలా క్లీన్ చేయండి..





మనం ఇంటి ఎంత క్లీన్ చేసినా ఫ్యాన్‌ని క్లీన్ చేయడం మర్చిపోతుంది. దీని వల్ల ఫ్యాన్‌కి దుమ్ము, ధూళితో నిండి ఉంటుంది. అలాంటప్పుడు ఏం చేయాలంటే..

చాలా మంది ఇళ్లలో నేల బానే ఉంటుంది. ఫ్యాన్ మాత్రమే దుమ్ము పట్టి ఉంటుంది. అయితే,ఫ్యాన్‌ని కచ్చితంగా క్లీన్ చేయాలి. లేకపోతే ఇంట్లోనే మొత్తం దుమ్ము పడుతుంది. అలా కాకుండా ఉండాలంటే కొన్ని టిప్స్ పాటించాలి.

నెలకోసారి క్లీనింగ్.. మనం ప్రతిరోజు ఇంటిని క్లీన్ చేస్తాం. అయితే, వారానికి ఓసారైనా దుప్పట్లని క్లీన్ చేస్తారు. ఫ్యాన్స్‌ని మాత్రం మర్చిపోతారు. అలా కాకుండా కనీసం నెలకోసారైనా ఫ్యాన్‌ని క్లీన్ చేయండి. దీని వల్ల పట్టిన దుమ్ము పోతుంది. చక్కగా కనిపిస్తుంది.

చీపురుతోనే.. అందరూ కూడా రోజు ఇంటిని ఊడుస్తారు. అయితే, వారానికి ఓ సారైనా అదే చీపురుతో దుమ్ముని దులపండి. ప్రతి రూమ్‌ని క్లీన్ చేసినప్పుడు ఇలా ఫ్యాన్‌ని కూడా క్లీన్ చేయండి.


ఇంటి పై కప్పు క్లీన్ చేయడం.. అందరరూ ఇంటిని క్లీన్ చేస్తారు. కానీ, పైకప్పుని క్లీన్ చేయరు. దీని వల్ల ఫ్యాన్‌పై కూడా దుమ్ము పేరుకుపోతుంది. అలా కాకుండా ఉండాలంటే ఎప్పటికప్పుడు పై కప్పుని క్లీన్ చేయండి.

కర్టెన్స్ వాడడం.. అయితే, ముందుగా ఇంట్లోకి దుమ్ము రాకుండా చూడండి. దీని వల్ల ఫ్యాన్స్‌పై త్వరగా దుమ్ము పడుతుంది. ముఖ్యంగా, మెయిన్ డోర్, కిటికీలు, తలుపులు మూసి ఉంచండి. వీలు కాకపోతే కర్టెన్స్ వాడండి. దీని వల్ల ఇంట్లోకి దుమ్ము రాకుండా ఉంటుంది.

నీటితో తుడవడం.. దుమ్ము మొత్తం దులిపాక ఓ సారి తడిగుడ్డతో తుడవడం, నీరు చల్లి తుడవండి. ఆ తర్వాత పూర్తిగా ఆరిపోయేలా చూడండి. కొద్దిగా కూడా నీరు ఉండొద్దు. అదే విధంగా, తుడిచేటప్పుడు ముందుగా పవర్ ఆఫ్ చేస్తే మంచిదని గుర్తుపెట్టుకోండి.

# కొబ్బరి పాలలో కలిపి జుట్టుకి అప్లై చేస్తే పొడుగ్గా పెరుగుతుంది



కొబ్బరి పాలలో ఈ రెండు కలిపి జుట్టుకి అప్లై చేస్తే పొడుగ్గా పెరుగుతుంది. కొబ్బరి పాలలో ఎన్నో హెల్త్, బ్యూటీ బెనిఫిట్స్ దాగి ఉన్నాయి. కూరల్లో కొబ్బరిపాలు వేసి వండుతారు. చర్మ ఆరోగ్యానికి, జుట్టు ఆరోగ్యాన్ని కాపాడడంలో కొబ్బరి పాలని వాడొచ్చు. కొబ్బరిపాల వల్ల వివిధ ప్రయోజనాలను, చర్మ సంరక్షణకు ఎలా వాడాలో చూద్దాం.

కొబ్బరిపాలతో ప్రయోజనాలు.. కొబ్బరి పాలలో ఉండే లారిక్ యాసిడ్ గుండె ఆరోగ్యానికి మంచిది. కొలెస్ట్రాల్‌ని తగ్గించడంలో సాయపడుతుంది. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా సాయపడుతుంది. ఆహారంతో పాటు కూరల్లో కొబ్బరి పాలని చేర్చుకోవడం వల్ల జీర్ణశక్తి మెరుగుపరచడంలో సాయపడతాయి. ఇది ఎసిడిటీ, గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యల్ని తగ్గించంలో సాయపడుతుంది.

చర్మానికి.. చర్మాన్ని క్లీన్ చేయడంలో రెండు టీ స్పూన్ల చిక్కటి కొబ్బరి పాలని తీసుకోండి. దీంట్లో శుభ్రమైన గుడ్డని ముంచి ముఖానికి రాయండి. దీని వల్ల చర్మంంలోని మురికి, జిడ్డు పోతుంది. అదే విధంగా, కొబ్బరిపాలు, తేనె, గుడ్డు మూడింటిని కలిపి ఫేస్ మాస్క్ వేసుకోవచ్చు. దీని వల్ల చర్మం తేమగా, మృదువుగా తయారవుతుంది.

హైడ్రేషన్.. చర్మం తేమని నిలుపుకోవడంలో సాయపడుతుంది. కొబ్బరిపాలు చర్మాన్ని తేమగా, మృదువుగా ఉంచుతాయి. ఇది చర్మ తేమని కోల్పోకుండా చేస్తుంది. చర్మం పొడిబారకుండా, ముడతలు లేకుండా మంచి చర్మాన్ని పొందడానికి సాయపడుతుంది. అలాగే, ఇది చర్మం స్థాయిని బ్యాలెన్స్ సాయపడుతుంది. ఇది చర్మాన్ని బ్యాక్టీరియాతో పాటు ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడుతుంది. చర్మానికి మంచి గ్లో రావడానికి కొబ్బరిపాలు బాగా ఉపయోగపడతాయి. ఇందులో ఉండే విటమిన్ సి, విటమిన్ ఇ చర్మ కాంతిని మెరుగుపరుస్తుంది. ఇది చర్మంపై నల్ల మచ్చలు, మడతలు తగ్గించడానికి సాయపడుతుంది.

కొబ్బరి పాలతో బ్యూటీ బెనిఫిట్స్.. కొబ్బరిపాలను మనం బ్యూటీని పెంచుకోవడంలో కూడా వాడుకోవచ్చు. ఇందులో యాంటీ ఆక్సిడెంట్స్, పోషకాలు, మినరల్స్ పుష్కలంగా ఉన్నాయి. ఇది స్కిన్ బ్యూటీ, ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో చాలా సాయపడుతుంది. కొబ్బరిపాలను క్రమం తప్పకుండా, కనీసం వారానికి ఓసారి వాడే వారికి బ్యూటీ బెనిఫిట్స్ అందుతాయి.

ఎముకల ఆరోగ్యం.. ఎముకల ఆరోగ్యాన్ని మెరుగ్గా చేయడంలో కూడా కొబ్బరి పాలు బాగా ఉపయోగపడతాయి. కొబ్బరి పాలలో ఉండే కాల్షియం ఎముకలు, దంతాల ఆరోగ్యానికి సాయపడుతుంది. ఇది బోలు ఎముకల సమస్యని తగ్గించడంలో సాయపడు తుంది. అదే విధంగా, కొబ్బరిపాలు శరీరంలో మంటను తగ్గించడంలో సాయపడు తుంది. కొబ్బరి పాలలో యాంటీ ఆక్సిడెంట్స్ మంటను తగ్గిస్తాయి. ఆర్థరైటిస్, రుమాటాయిడ్ ఆర్థరైటి స్ వంటి పరిస్థితులకు ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. ఇమ్యూనిటీని బలంగా చేస్తుంది. కొబ్బరిపాలలో ఉండే విటమిన్లు, మినరల్స్ ఇమ్యూనిటీని బలంగా చేస్తా యి. ఇది ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా శరీరాన్ని కాపాడుతుంది.

జుట్టు ఆరోగ్యాన్ని కాపాడేందుకు కొబ్బరిపాలు, గుడ్డు, పెరుగు కలిపి హెయిర్ మాస్క్ తయారు చేయండి. దీనివల్ల జుట్టుకి పోషణ అందుతుంది. తేమగా ఉంటుంది. వారా నికి ఓ సారి అప్లై చేస్తే మంచిది. జుట్టు ఆరోగ్యాన్ని మెరుగు పరచడం లో సాయపడుతుంది.

# ఇలా స్టౌ బర్నర్స్ క్లీన్ చేస్తే మంట పెద్దగా వస్తుంది..

స్టౌ మురికిగా ఉంటే చూడ్డానికి ఇబ్బందిగా ఉంటుంది. వంటలు చేసినప్పుడు నూనె పడి జిడ్డుగా మారుతుంది. అలాంటప్పుడు కొన్ని టిప్స్ పాటించి కొత్తగా మెరిపించొచ్చు. అవేంటో చూద్దాం. కిచెన్‌లో ఉండే ముఖ్య వస్తువుల్లో స్టౌ ఒకటి. స్టౌ ఒక్కదాన్ని నీట్‌గా ఉంచితే కిచెన్ మొత్తం క్లీన్‌గా అనిపిస్తుంది. అందుకే ఎప్పటికప్పుడు క్లీన్ చేస్తుండాలి. కానీ, ఎంత క్లీన్ చేసినా కొన్ని సార్లు స్టౌ జిడ్డుగా ఉంటుంది. అలాంటప్పుడు స్టౌని నీట్‌గా ఎలా క్లీన్ చేయాలో ఇప్పుడు చూద్దాం..కావాల్సిన వస్తువులు..

సబ్బు నీరు, పాత గుడ్డ లేదా స్పాంజ్... ముందుగా స్టౌ పై ఉండే బర్నర్స్, ప్లేట్స్ తీయండి. మూలల్లో ఏవైనా అవశేషాలు ఉంటే క్లీన్ చేయండి. అయితే ఎక్కువగా స్క్రబ్ చేయడానికి గీస్తే మరకలు, గీతలు పడతాయి. కాబట్టి, సోప్ వేసి కాసేపు నానబెట్టండి.

అయితే క్లీన్ చేసేటప్పుడు బర్నర్స్ హోల్స్ మూసిపోకుండా చూడండి. ఒకవేళ మూసి పోతే బ్రష్‌తో క్లీన్ చేయడం మంచిది. ఎందుకంటే బర్నర్స్ క్లీన్ చేయకపోతే మంట సరిగ్గా రాకపోవడమే కాదు, ప్రమాదం కూడా.

బర్నర్స్ క్లీన్ చేయడం.. ఇక బర్నర్స్ క్లీన్ చేయడంలో అమ్మోనియా బాగా పనిచేస్తుంది. అందుకోసం అమ్మోనియా కొని ఓ జిప్‌లాక్ బ్యాగ్‌లో రాత్రిపూట బర్నర్స్ అందులో ఉంచి మరుసటి రోజు క్లీన్ చేస్తే బర్నర్స్ బాగా క్లీన్ అవుతాయి.

ఇక స్పాంజిని సోప్ వాటర్‌లో ముంచి స్టౌ ని రాయండి. స్పాంజితో రుద్దండి. ఇలా చేయడం వల్ల నూనె మరకలు, జిడ్డు మరకలు పోతాయి. ఇలా పూర్తి మరకలు పోయాయనుకోగానే మరో స్పాంజి, తడి గుడ్డతో నీట్‌గా తుడవండి. ఇలా చేస్తే చాలు స్టౌ నీట్‌గా అయిపోతుంది. అయితే, ఎక్కువ రోజులు గ్యాస్‌ని క్లీన్ చేయకుండా ఉండొద్దు. కనీసం వారానికి ఓ సారైనా, పది రోజులకి ఓసారైనా క్లీన్ చేయాలి. లేకపోతే ఎక్కువ రోజులు అలానే ఉంటే మరకలు మొండిగా మారి అస్సలు వదలవు. కాబట్టి, ఎప్పటికప్పుడు గ్యాస్‌ని నీట్‌గా క్లీన్ చేయండి.





# అమ్మాయిల దగ్గర కచ్చితంగా ఉండాల్సిన డ్రెస్సెస్ ఇవే..






ఏ అకేషన్ అయినా.. ట్రెండీగా కనిపించాలంటే కొన్ని టిప్స్ పాటించాలి. ఈ టిప్స్‌తో ఫ్యాషన్‌గా కూడా కనిపిస్తారు. మరి ఆ టిప్స్ ఏంటో తెలుసుకోండి. అమ్మాయిల దగ్గర కచ్చితంగా ఉండాల్సిన డ్రెస్సెస్ ఇవే..


సందర్భాన్ని బట్టి డ్రెసెస్ ఎంచుకోవడం కాస్తా కష్టమైన పనే. ఒక్కో సందర్భాన్ని బట్టి. ఒక్కో డ్రెస్ సెలక్ట్ చేసుకోవాలి. డేట్ నైట్, ట్రిప్స్, ఫంక్షన్స్ ఇలా ఎన్నో సందర్భాలు ఉంటాయి. వాటన్నింటికీ ఒకటే డ్రెస్ వేసుకెళ్ళలేం. సో.. అకేషన్‌ని బట్టి, డ్రెస్సెస్ వేసుకోండి. అందుకోసం కొన్ని ఫ్యాషన్ మెళకువలు పాటించాలి. కొన్ని డ్రెస్సెస్ వార్డ్‌రోమ్‌లో కచ్చితంగా ఉండాలి. అవేంటో ఇప్పుడు చూద్దాం.

క్యాజువల్ వేర్.. క్యాజువల్ షర్ట్, టాప్, ట్యూనిక్‌తో మ్యాచింగ్ ప్యాంట్స్ కూడా వేసుకోవచ్చు. వీటికి లూజ్‌గా ఉండే షర్ట్స్ బెస్ట్ కాంబినేషన్. వీటి వల్ల మీరు ఫ్యాషన్‌గా కనిపించడమే కాకుండా, కంఫర్ట్‌గా కూడా ఫీల్ అవుతారు. టీ షర్ట్స్, షార్ట్స్ వీటిని ఏ టైమ్‌లో అయినా హ్యాపీగా వేసుకోవచ్చు టీ షర్ట్స్, షార్ట్స్ కంఫర్ట్‌తో పాటు స్టైలిష్ లుక్‌ని కూడా అందిస్తాయి. డెనిమ్ షార్ట్స్, కలర్ ఫుల్ టీ షర్ట్స్ ఇప్పుడు ఫుల్ ట్రెండింగ్‌లో ఉన్నాయి.

మ్యాక్సీ డ్రెస్సెస్.. మ్యాక్సీ డ్రెస్సెస్ కూడా చాలా కంఫర్ట్ డ్రెస్సెస్ అని చెప్పొచ్చు. షాపింగ్, ట్రిప్‌కి వెళ్ళినప్పుడు వీటిని హ్యాపీగా వేసుకోవచ్చు. ఈ డ్రెస్సెస్ స్లీవ్ లెస్ అయినా, స్ట్రాప్ లెస్ అయినా, స్లీవ్స్ అయితే చాలా కంఫర్ట్‌గా ఉంటాయి. ఇవి నార్మల్ జ్యువెలరీతో చాలా బాగా సెట్ అయిపోతాయి.

సన్ డ్రెస్సెస్.. ఇవి ఈజీగా, స్టైలిష్‌గా కూడా ఉంటాయి. ఇలా ప్రింటెడ్ స్లీవ్ డ్రెస్సెస్. వేడిగా ఉన్నప్పుడు హ్యాపీగా వేసుకోవచ్చు. ఇందులో ఫుల్ లెంథ్, నీ లెంథ్, మోకాళ్ళ కిందకి ఇలా చాలా రకాల్లో ఉంటాయి. ఇవి ఇప్పుడు ఫుల్ ట్రెండింగ్ డ్రెస్సెస్ అని చెప్పొచ్చు.

జంప్ సూట్..ఇవి సాధారణ బట్టలే. అయితే, మాల్‌కి వెళ్ళడం, సినిమాలు, బయటకి వెళ్ళినప్పుడు వీటిని వేసుకోవచ్చు. డెనిమ్ జంప్ సూట్ బావుంటుంది. వీటికి లైట్ వెయిట్ జ్యూవెలరీ, నార్మల్ ఫుట్ వేర్ చాలా బావుంటుంది. అంతేకాకుండా, వీటిని మీ కలర్‌కి నప్పేవి సెలక్ట్ చేసుకోండి.







## మెగాస్టార్‌పై ట్రోలింగ్..
# మండిపడ్డ ఎస్ కే ఎన్

బ్రహ్మా ఆనందం ఈవెంట్‌లో చిరు మాట్లాడిన మాటల్ని ఖండించాలి.. మహిళా కమిషన్ జోక్యం చేసుకోవాలంటూ ఇష్టారీతిన మాట్లాడుతున్నారు. కొంత మంది అమ్మాయిలు కనిపిస్తే కడుపు చేయాలని అంటే మాత్రం నోరు మూసుకుని ఉన్నారు.. తాతగా.. మనవడు కావాలని కోరుకోవడం తప్పేమీ కాదుగా.. కొడుక్కి కొడుకు పుట్టాలని, తమ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఎవరైనా కోరుకుంటారు కదా? అని అనుకోవడం లేదు.

చిరంజీవి ఇంట్లో అందరూ మనవరాళ్లే.. మనవడు లేడు. పెద్ద కూతురు సుష్మిత, చిన్న కూతురు శ్రీజ, రామ్ చరణ్‌కి కూడా కూతుళ్లే పుట్టారు. ఇలా ఇల్లంతా మనవరాళ్లతోనే నిండిపోయింది.. ఒక్క మనవడు కూడా లేడు అని తాతగా ఆ కోరిక కోరుకోవడం తప్పేమీ కాదు. కానీ చిరంజీవి ఏదో పెద్ద తప్పు చేసినట్టుగా.. కొంత మంది కావాలనే ట్రోలింగ్ చేస్తూ టార్గెట్ చేస్తున్నారు. అయితే పిల్లలు పుట్టడం, ఎవరు పుడతారు అనేది మన చేతుల్లో ఉండదు అన్న సంగతి తెలిసిందే.

మెగాస్టార్ చిరంజీవి తన చెల్లెళ్లకు వందల కోట్ల ఆస్తిని ఇచ్చిన సంగతిని మెగా ఫ్యాన్స్ గుర్తుకు చేస్తున్నారు. ఇంట్లో ఆడవాళ్లకి ఆయన ఇచ్చే గౌరవం, స్థానం అదీ.. ఓ తాతగా మనవడ్ని కోరుకోవడం తప్పేం ఉందని మెగా ఫ్యాన్స్ ట్రోలర్లకు కౌంటర్లు ఇస్తున్నారు. ఈ క్రమంలో ఎస్ కే ఎన్ స్పందించాడు. పెళ్లిళ్లు చేసి అత్తారింటికి సాగనంపిన చెల్లెళ్లకి సైతం తన స్వార్జిత ఆస్తులు పంచిన వ్యక్తిత్వం ఆయనది.. నిండైన ఫామిలీ మ్యాన్.. ఎవరినీ ఏమీ అనని మనిషి కదా.. ఊరికే అవాకులు చెవాకులు పేలటం, అనవసరంగా రాద్ధాంతం చేయటం తద్వారా ఒకరోజు శునకానందం పొందటం కొందరికి అలవాటు అంటూ కౌంటర్లు వేశాడు. ఇలా ఈవెంట్లకు బయటకు వచ్చినప్పుడు చిరంజీవి కాస్త జాగ్రత్తగా ఉండాలని, అన్ని రకాలుగా ఆలోచించి మాట్లాడాలని కూడా కొంత మంది సూచిస్తున్నారు. రాజకీయ అంశాలు, ఇలా పర్సనల్ విషయాలు మాట్లాడేప్పుడు మరింత జాగ్రత్తగా ఉండాలని మెగా ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

# ప్రభాస్ ఫ్రీగా నటించేశాడా?



విష్ణు మంచు కన్నప్ప సినిమా కోసం ప్రభాస్ ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా ఫ్రీగా నటించేశాడట. పైగా కంప్లీట్ యాక్టర్ మోహన్ లాల్ అయితే.. రెమ్యూనరేషన్ ఇచ్చేంత పెద్దవాడివి అయిపోయావా? అని విష్ణుని అడిగాడట. అలా ప్రభాస్, మోహన్ లాల్ వంటి వారు కన్నప్పకి ఫ్రీగానే పని చేశారని విష్ణు మంచు చెప్పుకొచ్చాడు. తాజాగా విష్ణు నేషనల్ మీడియాతో మాట్లాడిన ఈ విషయాలు సోషల్ మీడియాలో, మీడియాలో వైరల్ అవుతున్నాయి. స్నేహం కారణంగానే వారిద్దరూ ఫ్రీగా కన్నప్పలో నటించారని విష్ణు చెప్పుకొచ్చాడు.

విష్ణు ముందు నుంచీ ఈ కన్నప్ప మీద ఎంతో నమ్మకం పెట్టుకున్నాడు. మోహన్ బాబు ఈ ప్రాజెక్టుని ఎంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాడో అందరికీ తెలిసిందే. వంద కోట్లతో ఈ మూవీ తీస్తానని మోహన్ బాబు చెప్పినప్పుడు అంతా నవ్వుకున్నారు. ఈ చిత్రంలో ఎవ్వరూ ఊహించని స్టార్స్ నటిస్తారంటే అంతా జోక్ అనుకున్నారు. కానీ మోహన్ బాబు చెప్పినట్టే.. అక్షయ్ కుమార్, ప్రభాస్, మోహన్ లాల్ వంటి వారంతా ఈ చిత్రంలో నటించేశారు.

మోహన్ బాబుతో ఉన్న ఫ్రెండ్ షిప్ కారణంగా మోహన్ లాల్, ప్రభాస్‌లు ఈ కన్నప్పలోకి వచ్చారు. ఇక ఈ ఇద్దరూ కూడా ఒక్క రూపాయి తీసుకోకుండా ఫ్రీగా నటించేశారట. ఈ విషయాలన్నీ కూడా ఇప్పుడు మంచు విష్ణు చెప్పుకొచ్చాడు. ప్రభాస్ ఈ మూవీ కోసం ఏం తీసుకోలేదని, కథ చెప్పిన వెంటనే.. డేట్, టైం చెప్పమని.. వచ్చి షూటింగ్ చేస్తానని అన్నాడట. ఇక మోహన్ లాల్ వద్దకు వెళ్లినప్పుడు రెమ్యూనరేషన్ గురించి మేనేజర్‌తో మాట్లాడాలా? అని అడిగినప్పుడు.. అంత పెద్ద వాడివి అయ్యావా? అని మోహన్ లాల్ అన్నాడట. కన్నప్ప టీజర్, ఫస్ట్ లుక్ పోస్టర్లతో వచ్చిన నెగెటివిటీ మొత్తం శివా శివా శంకరా అనే ఒక్క పాటతో పోయింది. ఈ శివరాత్రికి శివా శివా శంకరా అనే పాటే మార్మోగిపోయేలా ఉంది. కన్నప్పపై ఇప్పుడు ఉన్న పాజిటివ్ బజ్ ఇలానే కొనసాగితే.. దేవన్ హయ్యస్ట్ కలెక్షన్స్ నమోదయ్యే ఛాన్స్ ఉంది.

# వారంలో వంద కోట్లు కష్టమేనా?



తండేల్ మూవీకి ప్రస్తుతం కలెక్షన్స్ నెమ్మదించినట్టుగా కనిపిస్తోంది. వారం రోజుల్లోనే వంద కోట్లు వస్తాయని అంతా అనుకున్నారు. కానీ తండేల్ స్పీడ్ చూస్తుంటే వారంలో వంద కోట్లు వచ్చేలా లేవు. రెండో వీకెండ్ తరువాతే వంద కోట్ల మార్క్ పడేలా ఉంది. ఎనిమిది లేదా తొమ్మిదో రోజుకి ఆ ఫీట్ చేరుతుందేమో చూడాలి. ఇప్పటికి అంటే ఆరు రోజుల్లో తండేల్ చిత్రానికి 86 కోట్ల గ్రాస్ అయితే వచ్చిందని ప్రకటించారు. నాగ చైతన్య తండేల్ చిత్రానికి ఆరు రోజుల్లో 86 కోట్ల గ్రాస్ వచ్చింది. మామూలుగా అయితే అంతా కూడా వారం రోజుల్లోనే ఈ మూవీ వంద కోట్ల గ్రాస్‌ను రీచ్ అవుతుందని అనుకున్నారు. అసలు తండేల్ మూవీ నలభై కోట్ల షేర్ టార్గెట్‌తో బరిలోకి దిగిందని ట్రేడ్ వర్గాలు చెబుతుంటాయి. ఆ లెక్కన చూసుకుంటే ఈ 86 కోట్లతో అన్ని చోట్లా బ్రేక్ ఈవెన్ అయినట్టే. కానీ బన్నీ వాస్ గానీ, నాగ చైతన్య కానీ ఈ మూవీ టార్గెట్ వంద కోట్లు అన్నట్టుగా చెబుతూనే వచ్చారు. ఈ మూవీ స్పీడ్ చూసి అంతా కూడా వారంలోనే వంద కోట్లు దాటుతుందని అనుకున్నారు.

వీక్ డేస్‌లో మరీ దారుణంగా పడిపోకుండా ఓ మోస్తరుగా తండేల్ నడించింది. నాలుగు, ఐదు రోజుల్లో ఓ మోస్తరుగా కలెక్షన్స్ వచ్చాయి. ఆరు రోజుల్లో ఈ మూవీకి 86 కోట్ల గ్రాస్ వచ్చింది. మొత్తంగా చూసుకుంటే ఇది పర్లేదు అని చెప్పుకోవచ్చు. అసలు టైర్ 2లో ఈ రేంజ్ కలెక్షన్లు ఇంత ఫాస్ట్‌గా ఏ హీరోకి కూడా రాలేదు. నాని హాయ్ నాన్న, సరిపోదా శనివారం వసూళ్లు కూడా ఈ రేంజ్‌లో రాలేదని ఫ్యాన్స్ కామెంట్లు చేసుకుంటూ ఉన్న సంగతి తెలిసిందే.

కానీ తండేల్ మీదున్న హైప్, వచ్చిన టాక్ వల్ల వారంలోనే వంద కోట్ల పోస్టర్ పడుతుందని అంతా అనుకున్నారు. కానీ వసూళ్లలో తండేల్ కాస్త స్లో అయింది. ఏడో రోజు కూడా మరీ రికార్డ్ స్థాయిలో వసూళ్లు రావడం లేదని సమాచారం. ఇక రేపటి నుంచి కొత్త చిత్రాలు బరిలోకి దిగుతున్నాయి. వాటి పోటీకి తండేల్ నిలబడితే.. వంద కోట్ల పోస్టర్ ఈజీగానే పడే ఛాన్స్ ఉంటుంది.

ఏడు రోజుల్లో ఈ మూవీ దాదాపు 95 కోట్ల గ్రాస్ అయితే రాబట్టే ఛాన్స్ ఉంది. ఇక రెండో వీకెండ్ అయ్యే సరికి వంద నుంచి 120 కోట్ల గ్రాస్ పడే ఛాన్స్ తండేల్‌కి ఉంది. ఆ తరువాత కొత్త చిత్రాల ఊపు కనిపిస్తే తండేల్ హవా కాస్త తగ్గుతుంది. లేదంటే మళ్లీ తండేల్ ఊపందుకునే అవకాశమే ఎక్కువ.



# ప్రతిరోజూ సాయంత్రం 6 గంటలకు సోషల్ మీడియాని మూసేస్తే..

అల్లు అర్జున్ సతీమణి స్నేహా రెడ్డి ప్రస్తుతం అల్లు ఫ్యామిలీ కోడలిగా బాధ్యతలు నిర్వహిస్తూ, మరోవైపు తన భర్త పిల్లలతో కలిసి హ్యాపీ ఫ్యామిలీ లైఫ్ ని లీడ్ చేస్తోంది. సోషల్ మీడియాలో యాక్టీవ్ గా ఉండే హీరోల భార్యామణులలో స్నేహా రెడ్డి ఒకరు. ఆమెకు ఇన్స్టాగ్రామ్ లో 9.3 మిలియన్ల ఫాలోవర్స్ ఉన్నారు. ఆమె తన పిల్లల అల్లరి వీడియోలు, బన్నీతో ఫోటోలని షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా ఆమె పోస్ట్ చేసిన ఓ స్టోరీ నెట్టింట వైరల్ గా మారింది.

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ భార్య స్నేహా రెడ్డి గురించి ప్రత్యేక పరిచయాలు అవసరం లేదు. సోషల్ మీడియాలో అల్లు వారి కోడలికి విపరీతమైన ఫాలోయింగ్ ఉంది. అత్యధిక మంది ఫాలో అయ్యే స్టార్ హీరోల సతీమణులలో ఆమె ఒకరు. నెట్టింట ఆమెకు హీరోయిన్లతో సమానమైన క్రేజ్ ఉంది. ఇన్స్టాగ్రామ్ లో యాక్టీవ్ గా ఉండే స్నేహా రెడ్డి ఏ పోస్ట్ పెట్టినా కొన్ని నిమిషాల్లోనే వైరల్ అవుతూ ఉంటుంది. ఇప్పుడు లేటెస్టుగా ఆమె షేర్ చేసిన ఓ స్టోరీ నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తోంది.

"సోషల్ మీడియా ప్రతిరోజూ సాయంత్రం 6 గంటలకు ఒక దుకాణం మాదిరిగా మూసివేయబడితే ఎలా ఉంటుందో ఆలోచించండి. మనమందరం నిజ జీవితంలో ఒకరినొకరు కలుసుకోవచ్చు. మాట్లాడుకోవవచ్చు. మన కుటుంబాలతో కలిసి ఉండొచ్చు, బయటికి వెళ్లొచ్చు, చదువుకోవచ్చు, కళలు, సంగీతం నేర్చుకోవచ్చు" అంటూ అల్లు స్నేహా రెడ్డి తన ఇంస్టాగ్రామ్ స్టోరీలో ఓ పోస్ట్ పెట్టింది. మన జీవితాలపై సోషల్ మీడియా ప్రభావం ఎంతగా ఉందనేది ఆలోచించుకోమనే విధంగా ఉన్న ఈ పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది.

డిజిటల్ యుగంలో 'సోషల్ మీడియా' అనేది మనలో భాగం అయిపోయింది. ఉదయం నిద్ర లేచిన దగ్గర నుంచి రాత్రి పడుకునే వరకూ అందరూ నిత్యం సోషల్ మీడియాతోనే గడుపుతున్నారు. ప్రతి ఒక్కరూ ఇన్స్టాగ్రామ్, ఫేస్ బుక్, ట్విట్టర్ ఎక్స్, స్నాప్ చాట్ వంటి సోషల్ ఫ్లాట్ ఫామ్స్ వాడుతున్నారు. ఒకప్పుడు నేరుగా కలిసి మాట్లాడుకునేవారు, ఇప్పుడు మొబైల్ ఫోన్స్ లో చాటింగ్ ద్వారా పలకరించుకునే పరిస్థితి వచ్చింది. దీని కారణంగా మనుషుల మధ్య దూరం పెరుగుతోంది. మానవ సంబంధాలు దెబ్బ తింటున్నాయి. అందుకే స్నేహా రెడ్డి చెప్పినట్లుగా సాయంత్రం 6 గంటలకు సోషల్ మీడియాని క్లోజ్ చేస్తే, ఎలాంటి ఆలోచనలు లేకుండా హ్యాపీగా ఫ్యామిలీతో కలిసి గడపొచ్చని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ఇటీవల కాలంలో అల్లు అర్జున్ మీద సోషల్ మీడియాలో నెగెటివిటీ పెరిగిపోయింది. ఏపీ ఎన్నికల తర్వాత మెగా అభిమానులు ఆయన్ను టార్గెట్ చేస్తూ, నిత్యం ఏదొక విషయంలో ట్రోల్ చేస్తూనే ఉన్నారు. దీనికి తోడు గతేడాది బన్నీ జీవితంలో ఊహించిన పరిణామాలు చోటు చేసుకున్నాయి. 'పుష్ప 2' బాక్సాఫీస్ వద్ద బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ గా నిలిచినా, ఆ సక్సెస్ ను మనస్ఫూర్తిగా సెలబ్రేట్ చేసుకోలేకపోయారు. సంధ్య థియేటర్లో తొక్కిసలాట జరగడం, ఒక మహిళ చనిపోవడం, బన్నీ మీద కేసు పెట్టి జైలుకు పంపించడం, బెయిల్ మీద బయటకు వచ్చిన తర్వాత ఈ వివాదం రాజకీయ రంగు పులుముకోవడం.. ఇలా ఎన్నో పరిణామాలు జరిగాయి. వీటి కారణంగా అల్లు అర్జున్ డైలీ సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా నడుస్తూనే ఉన్నారు. ఈ విషయాల్లో కొందరు బన్నీకి మద్దతుగా నిలిస్తే, మరికొందరు ఎప్పటిలాగే విమర్శలు చేసారు. అయితే ఇవన్నీ ఆలోచించకుండా అల్లు అర్జున్ సినిమాలపైనే ఫోకస్ చేయాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

# 'తల' ఫస్ట్ టికెట్ కొంటున్న నాగార్జున..



అమ్మ రాజశేఖర్ దర్శకత్వం వహించిన లేటెస్ట్ మూవీ 'తల'. ఆయన తనయుడు అమ్మ రాగిన్ రాజ్ ఈ చిత్రంతో హీరోగా ఇంట్రడ్యూస్ అవుతున్నాడు. వాలెంటైన్స్ డే స్పెషల్ గా ఫిబ్రవరి 14న ఈ సినిమా థియేటర్లలో విడుదల కాబోతోంది. ఇప్పటికే చిత్ర యూనిట్ ప్రమోషనల్ కార్యక్రమాలతో సందడి చేస్తున్నారు. పలువురు స్టార్స్ ఈ మూవీకి తమవంతు సపోర్ట్ చేస్తున్నారు. ఇటీవల తమిళ హీరో విజయ్ సేతుపతి ట్రైలర్ రిలీజ్ చేసి తన బెస్ట్ విషెస్ అందజేశారు. ఇప్పుడు టాలీవుడ్ హీరో అక్కినేని నాగార్జున కూడా ఈ మూవీ ప్రమోషన్స్ లో భాగం అవుతున్నారు. మరికొన్ని గంటల్లో 'తల' సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న తరుణంలో, బుక్ మై షోలో ఆన్ లైన్ బుకింగ్స్ ఓపెన్ చేశారు. అయితే టికెట్ బుకింగ్ ఫ్లాట్ ఫామ్ లో కింగ్ అక్కినేని నాగార్జున ఈరోజు సాయంత్రం 4 గంటలకు ఈ సినిమా మొదటి టికెట్ ను కొంటున్నారని మేకర్స్ తెలిపారు. స్పెషల్ మూమెంట్ కోసం వేచి చూడాలంటూ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టారు.

నాగ్ హీరోగా నటించిన కొన్ని సినిమాలకు అమ్మ రాజశేఖర్ కొరియోగ్రాఫర్ గా వర్క్ చేశారు. అలానే నాగార్జున హోస్ట్ చేస్తున్న 'బిగ్ బాస్' తెలుగు సీజన్-4లో రాజశేఖర్ కంటెస్టెంట్ గా పాల్గొన్నారు. ఈ పరిచయంతోనే కింగ్ నాగ్ ఈ చిత్రానికి తనవంతు సపోర్ట్ చేస్తున్నారని తెలుస్తోంది.

ఇదిలా ఉంటే, హైదరాబాద్ లో 'తల' మూవీ ప్రీ-రిలీజ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మ రాజశేఖర్ ఉన్నట్టుండి స్పృహ తప్పి పడిపోయారు. దీంతో ఆయనకు ఏమైందో అని అక్కడున్న వారంతా ఖంగారు పడిపోయారు. టీం వెంటనే స్పందించి సహాయం చేయడంతో కొంత సేపటి తర్వాత ఆయన స్పృహలోకి వచ్చారు. కాసేపు రెస్ట్ తీసుకుని రిలీఫ్ అయ్యారు. అయితే ఈ సినిమా విషయంలో ఎక్కువగా స్ట్రెస్ తీసుకోవడం వల్లనే కళ్ళు తిరిగి పడిపోయారని అమ్మ రాజశేఖర్ భార్య చెప్పారు. గత కొన్ని రోజులుగా నిద్రాహారాలు మాని రెస్ట్ లేకుండా వర్క్ చేస్తున్నారని, హైబీపీ కూడా ఉండటం తో ఇలా జరిగిందని తెలిపారు. ఇక 'తల' మూవీ ప్రీ-రిలీజ్ ఫంక్షన్ లో అమ్మ రాజశేఖర్ భావోద్వేగానికి గురయ్యారు. స్టేజ్ మీద మాట్లాడుతూ కన్నీళ్లు పెట్టుకున్నారు. ఇది సాధారణ సినిమా కాదని, చాలా ఛాలెంజింగ్ తీసుకొని చేసానని అన్నారు. మూడు నాలుగు నెలలుగా చాలా స్ట్రెస్ లో ఉన్నానని.. అయినా ఇప్పుడు చాలా హ్యాపీగా ఉన్నానన్నారు. లైఫ్ లో ఎన్నో స్ట్రగుల్స్ చూశాను. అమ్మ రాజశేఖర్ కు ఏమైందని అనుకున్న వారందరికీ ఈ సినిమా సమాధానం చెబుతుంది. నన్ను సపోర్ట్ చేసిన తెలుగు ఆడియన్స్ కి థ్యాంక్స్.

# కోబలి సక్సెస్‌పై రవి ప్రకాష్



రవి ప్రకాష్, రాకీ సింగ్ తరుణ్ రోహిత్, శ్రీతేజ్, శ్యామల, యోగి ఖత్రి, శ్రీ పవన్ వంటి వారు ముఖ్య పాత్రల్ని పోషించారు. రేవంత్ లేవాక దర్శకత్వం వహించిన ఈ సిరీస్ ఫిబ్రవరి మొదటి వారంలో హాట్ స్టార్‌లోకి వచ్చింది. క్యాస్టింగ్ లేకపోయినా స్ట్రాంగ్ కంటెంట్ ఉంటే ఓటీటీలో సినిమాలు గానీ, వెబ్ సిరీస్‌లు గానీ ఆడేస్తుంటాయి. జనాలు వాటిని ఎగబడి చూసేస్తుంటారు. ఈ క్రమంలో తాజాగా హాట్ స్టార్‌లో కోబలి అనే సిరీస్ వచ్చింది. 'నింబస్ ఫిలిమ్స్', 'యు1 ప్రొడక్షన్స్', 'టి.ఎస్.ఆర్ మూవీ మేకర్స్'లపై జ్యోతి మెగావత్ రాథోడ్, రాజశేఖర్ రెడ్డి కామిరెడ్డి, తిరుపతి శ్రీనివాసరావు సంయుక్తంగా ఈ 'కోబలి' సిరీస్‌ను నిర్మించారు. ఫ్యాక్షన్ బ్యాక్ డ్రాప్లో రూపొందిన ఈ సిరీస్లో రవి ప్రకాష్, రాకీ సింగ్, వెంకట్, తరుణ్ రోహిత్, శ్రీతేజ్, శ్యామల, యోగి ఖత్రి, శ్రీ పవన్ తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. ఫిబ్రవరి 4 నుంచి హాట్ స్టార్‌లో టాప్‌లో ట్రెండ్ అవుతోంది. దీంతో సిరీస్ సక్సెస్ మీట్‌లో యూనిట్ సందడి చేసింది. ఈ క్రమంలో రవి ప్రకాష్ మాట్లాడుతూ.. తాను ఇండస్ట్రీకి వచ్చి 20 ఏళ్ళు అయ్యిందని అన్నాడు. కొత్తగా ఏదో ఒకటి చేయాలి అనే నమ్మకంతో 'కోబలి' మొదలుపెట్టానని తెలిపాడు. ఒక కాఫీ షాప్లో ఈ కథ విన్నానని, కథ అయితే బాగానే నచ్చింది కానీ ఇది ముందుకు వెళుతుంది అనే నమ్మకం అప్పుడు తనకు లేదని అన్నాడు. నిర్మాత జ్యోతి మాట్లాడుతూ.. మాకు సహకరించిన హాట్ స్టార్ వారికి, ఆదరించిన ప్రేక్షకులకి థాంక్స్ అని చెప్పింది. కోబలి మేం ఊహించిన దానికంటే పెద్ద ఎత్తున సక్సెస్ అయిందని మరో నిర్మాత రాజశేఖర్ రెడ్డి అన్నాడు. ఇంకో నిర్మాత తిరుపతి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. గతంలో 'తికమకతాండ' సినిమా తీశాను. ఇప్పుడు 'కోబలి' తో ప్రేక్షకుల ముందుకు వచ్చానని తెలిపాడు. ఈ కోబలి ఈ రేంజ్‌లో సక్సెస్ అవ్వడంతో త్వరలోనే సెకండ్ పార్ట్‌తో అందరి ముందుకు వస్తామని చెప్పుకొచ్చాడు. మొత్తానికి ఈ సక్సెస్ మీట్ ద్వారా కోబలి సిరీస్‌కు రెండో పార్ట్ ఉంటుం దని చెప్పి అంచనాలు పెంచేశాడు. మరి ఈ సారి ఇంకెలాంటి కథను చెబుతారో చూడాలి.

# చెప్పుడు మాటల వల్లే ఇలా..



"నేను రాజ్ 15 ఏళ్ల పాటు ఎలాంటి గొడవలు లేకుండా చాలా హ్యాపీగా ఉన్నాం. కానీ ఎప్పుడైతే మా జీవితాల్లోకి మస్తాన్ సాయి వచ్చాడో అప్పటి నుంచి ఇబ్బందులు మొదలయ్యాయి. ఒక పార్టీలో నా ప్రైవేట్ వీడియోని రికార్డ్ చేసి నన్ను మస్తాన్ బ్లాక్ మెయిల్ చేశాడు. తర్వాత ఆ వీడియోని రాజ్ తరుణ్‌కి పంపి మా మధ్య గొడవలు వచ్చేలా చేశాడు. ఆ వీడియోని ఎలాగైనా డిలీట్ చేయాలని మస్తాన్ సాయిని ఎంతో ప్రాధేయపడ్డా. కానీ నాలానే ఎంతోమంది అమ్మాయిల వీడియోలని మస్తాన్ సాయి రికార్డ్ చేశాడని తెలుసుకున్నా. అందుకే మస్తాన్ సాయి చేసే పనులు అందరికీ తెలియాలనే పోలీసులకి ఫిర్యాదు చేశా. నాపైన ఇప్పటికీ మూడు సార్లు మస్తాన్ సాయి హత్యాయత్నం చేశాడు. మస్తాన్‌తో ఇబ్బందుల గురించి రాజ్ తరుణ్‌కి మొదటి నుంచి చెప్తూనే ఉన్నాను." అంటూ లావణ్య ఆవేదన వ్యక్తం చేసింది.ఇక మీపైన కూడా డ్రగ్స్ కేసు ఉంది కదా.. మీరు ఎప్పుడైనా డ్రగ్స్ తీసుకున్నారా అనే ప్రశ్నకి లావణ్య సమాధానం ఇచ్చింది. నేను రెండు సార్లు డ్రగ్స్ తీసుకున్నాను.. మస్తాన్ సాయితో పార్టీలో ఉన్నప్పుడు మాత్రమే డ్రగ్స్ తీసుకున్నాను.. అంటూ ఒప్పుకుంది లావణ్య. ఇక రాజ్ తరుణ్‌కి ఏం చెప్పాలనుకుంటున్నారని అడిగితే ఎమోషనల్ అయింది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,